పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 103 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) బుధవారం 15-7-2026 పేజీలు 12 వెల 5/-

# కేంద్రంతో సఖ్యతగా..

## రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు.. అభివృద్ధిలో రాజకీయాలకు తావు లేదు

**వాటిని ఎన్నికల వరకే పరిమితం చేయాలి**
**నా సొంత పనుల కోసం ఢిల్లీకి రావట్లేదు**
**ఢిల్లీలో మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**
**వరంగల్ విమానాశ్రయ పనులు ప్రారంభించండి**
**ఆదిలాబాద్ విమానాశ్రయానికి భూ సేకరణ చేస్తాం**
**హుస్సేన్‌సాగర్-ప్రకాశం బ్యారేజీకి సీ ప్లేన్ నడపండి**
**కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి రేవంత్ విజ్ఞప్తి**
**ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి అనుమతులు ఇవ్వండి**
**ఫ్యూచర్‌సిటీ-బందరు పోర్టు గ్రీన్‌ఫీల్డ్ రోడ్ మంజూరు చేయండి.. కేంద్ర మంత్రి గడ్కరీకి సీఎం వినతి**




**న్యూఢిల్లీ, జూలై 14: మీడియా టుడే**
రాజకీయాలను కేవలం ఎన్నికల సమయానికే పరిమితం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తావివ్వకూడదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వంతో సఖ్యతగా ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. మంగళవారం ఆయన ఢిల్లీలో కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, నితిన్ గడ్కరీలతో భేటీ అయ్యారు. అనంతరం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడితో కలిసి రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సత్సంబంధాలు ఉంటేనే సమస్యలు పరిష్కారమవుతాయని తాము సంపూర్ణంగా విశ్వసిస్తున్నామన్నారు. "రాజకీయాలు అనేవి ఎన్నికలు వచ్చినప్పుడు ఉంటాయి. ఎవరి ప్రయత్నం వాళ్లు చేసుకుంటారు. కానీ, ప్రస్తుతం అభివృద్ధే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర సహకారంతో ముందుకు వెళు_న్నాయి. ఎక్కడైనా ఆలస్యం జరిగినా, సమాచార లోపం ఉన్నా అది చర్చల ద్వారానే పరిష్కారం అవుతుంది. అందుకే పదేపదే కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదిస్తున్నాం" అని రేవంత్‌రెడ్డి చెప్పారు. ముఖ్యమంత్రి పదేపదే ఢిల్లీ పర్యటనలు చేస్తున్నారంటూ కొందరు గిట్టనివాళ్లు విమర్శిస్తున్నారని..
ఈ విషయాన్ని వారి విచక్షణకే వదిలేస్తున్నానని అన్నారు. తానేమీ సొంత పనుల కోసం ఢిల్లీకి రావడం లేదని, ప్రజల కోసమే వస్తున్నానని స్పష్టం చేశారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అనుమతులపై సోమవారమే రాష్ట్రంలోని అన్ని పార్టీల ఎంపీలను పిలిచి పవర్‌పాయింట్ ప్రెజంటేషన్ ఇచ్చామని గుర్తుచేశారు. వివాదాస్పద రాజకీయ అంశాలను పక్కనపెట్టి, అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, అభివృద్ధి పనులను అడ్డుకునే విమర్శలు చేయొద్దని విజ్ఞప్తి చేశారు. 2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్న ప్రధాని మోదీ 'వికసిత్ భారత్' లక్ష్యంలో తెలంగాణ భాగస్వామి అవుతుందని రేవంత్ ప్రకటించారు. దేశ జనాభాలో కేవలం 2.5 శాతం ఉన్న తెలంగాణ, దేశ జీడీపీలో 5 శాతం భాగస్వామిగా ఉందని తెలిపారు. ఈ జీడీపీ వాటాను 10 శాతానికి పెంచడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. 2034 నాటికి 1 ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నామని తెలిపారు. అలాగే, ఆర్థిక వృద్ధికి విమానాశ్రయాలు అత్యంత కీలకమని, అందుకే వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌ల నిర్మాణాన్ని తక్షణ ప్రాధాన్యంగా తీసుకున్నట్లు రేవంత్‌రెడ్డి వెల్లడించారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దీనికి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని ప్రశంసించారు. రామ్మోహన్‌తోపాటు ఆయన తండ్రి ఎర్రన్నాయుడితో తనకు ఎంతో అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. మెట్రో అంశంపై చర్చించేందుకు కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో భేటీపై ఇంకా స్పష్టత రాలేదని, పార్లమెంట్ సమావేశాల సందర్భంగా మళ్లీ ఢిల్లీకి వచ్చి, మరికొంతమంది కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి అవసరమైన సహాయ సహకారాలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## సింగరేణి మరింత బలోపేతం చేస్తాం..

**కేటీకే 8 ఇంక్లైన్ లో ఏర్పాటు చేసిన సింగరేణి భరోసా యాత్ర"**
**కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూలై 14 :**
జిల్లాలోని గణపురం మండలం బస్వరాజ్ పల్లిలో గల కేటీకే 8 ఇంక్లైన్ బొగ్గు గనిలో మంగళవారం నిర్వహించిన సింగరేణి భరోసా యాత్రలో భాగంగా బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు అప్పని శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి ముఖ్యఅ తిథిగా హాజరైనారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణిని మరింత బలోపేతం చేస్తాం అని ఈ సందర్భంగా అన్నారు.కేటీకే-8 ఇంక్లైన్ లో సింగరేణి భరోసా యాత్రలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. జిల్లాలోని కేటీకే-8 ఇంక్లైన్ సింగరేణి గని లో ఏర్పాటు చేసిన సింగరేణి భరోసా యాత్ర ను ఎంతో ముందుకు తీసుకువెళ్తామని ఆయన ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా దేశ అభివృద్ధికి ఇంధనంగా నిలుస్తున్న సింగరేణి కార్మికుల కృషి దేశానికి ఎంతో విలువైనదని కొనియాడారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల విధానాలు, వైఫల్యాల కారణంగా సింగరేణి కార్మికుల్లో అభద్రతాభావం, ఆందోళన పెరిగిందని అన్నారు. సింగరేణిని దేశంలోనే అత్యంత కీలకమైన ప్రభుత్వ రంగ సంస్థగా బలోపేతం చేయాల్సిన గత ప్రభుత్వాలు రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించుకున్నాయని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ (ఐవీఖీ) నిధుల వినియోగంపై తెలంగాణ ప్రభుత్వం పూర్తి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ జెన్‌కో,సింగరేణికి చెల్లించాల్సిన సుమారు రూ.9,000 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ బకాయిల కారణంగా సంస్థపై అనవసర ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు. తెలంగాణలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సింగరేణిని మరింత బలోపేతం చేసి, పారదర్శక పాలనతో కార్మికుల సంక్షేమాన్ని కాపాడుతూ సంస్థను తిరిగి లాభాల బాటలో నడివి స్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అనంతరం బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నరపరాజు రామచంద్రరావు మాట్లాడుతూ, సింగరేణి తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటి సంస్థ అని అన్నారు. కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధి కోసం బీజేపీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి,ధన్‌పాల్ సూర్యనారాయణ, వెంకటరమణారెడ్డి,పైడి రాకేష్‌రెడ్డి, రామారావు పటేల్, బీజేపీ రాష్ట్ర, కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి జిల్లా అధ్యక్షులు నిషిధర్ రెడ్డి రాష్ట్ర జిల్లా మండల నాయకులు, బీఎంఎస్ నాయకులు, సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.



## హోర్ముజ్ టోల్ ఫీజుపై వెనక్కు తగ్గిన ట్రంప్

**వాషింగ్టన్, జులై 14 :మీడియా టుడే**
హోర్ముజ్‌లో టోల్ ఫీజు విధింపుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెనక్కు తగ్గారు. భారీ వాణిజ్యం, పెట్టుబడుల కోసం తాము గల్ఫ్ దేశాలతో కుదుర్చుకోనున్న ఒప్పందాలతో టోల్ ఫీజును భర్తీ చేయనున్నట్టు చెప్పారు. ఈ మేరకు తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో ఒక పోస్టు పెట్టారు. హోర్ముజ్‌లో ఇరాన్ నౌకలపై ఆంక్షలు మాత్రం యథాతథంగా కొనసాగుతాయని అన్నారు. మిగతా దేశాల నౌకల రాకపోకలపై ఎలాంటి ఆంక్షలు ఉండవని స్పష్టం చేశారు. హోర్ముజ్‌కు రక్షణ బాధ్యతలు తీసుకున్న అమెరికా మిలిటరీని ప్రశంసించారు. గల్ఫ్ దేశాల పాలకులతో చర్చల అనంతరం టోల్ ఫీజు ప్లాన్‌ను ఉపసంహరించుకున్నట్టు ట్రంప్ చెప్పారు. అమెరికాతో వాణిజ్యం పెట్టుబడుల విషయంలో గల్ఫ్ దేశాలతో భారీ ఒప్పందాలు కుదుర్చుకోనున్నట్టు చెప్పారు. ఇది అమెరికాకు, గల్ఫ్ దేశాలకూ లాభిస్తాయని అన్నారు. ఈ ఒప్పందాల తరువాత అమెరికాలో భారీ స్థాయిలో ఫ్యాక్టరీలు ఏర్పాటవుతాయని అన్నారు. వేల కొద్దీ జాబ్స్ అమెరికన్లకు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. హోర్ముజ్ విషయంలో కీలక పాత్ర పోషించిన మంత్రులు పీటర్ హెగ్‌సెత్ , త్రివిధ దళాధిపతులకు కూడా ధన్యవాదాలు తెలిపారు.



## వైసీపీ నేత ముద్రగడ పద్మనాభరెడ్డి కన్నుమూత..



**కాకినాడ, జులై 14 :మీడియా టుడే**
వైసీపీ నేత ముద్రగడ పద్మనాభరెడ్డి(73) మృతిచెందారు. అనారోగ్య సమస్యలతో చికిత్సపొందుతూ ఈరోజు (మంగళవారం) సాయంత్రం 6 గంటలకు ఆయన తుది శ్వాస విడిచారు. కిడ్నీ సమస్యలతో గత నెల 16న హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఆయన చేరారు. అప్పటి నుంచి అక్కడ ముద్రగడకి చికిత్స జరుగుతోంది. అయితే, ఇవాళ సాయంత్రం పరిస్థితి విషమిం చడంతో ముద్రగడ పద్మనాభరెడ్డి ప్రాణాలు కోల్పోయారు. కాగా, ముద్రగడ స్వస్థలం తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడి. 1953 జనవరి 22న ఆయన జన్మించారు. 1978లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. తన జీవిత కాలంలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రిగా, ఒకసారి ఎంపీగానూ ఆయన పని చేశారు. ముఖ్యంగా కాపు ఉద్యమ నేతగా ఆయనకు మంచి గుర్తింపు లభించింది. ముద్రగడ మృతితో పలువురు వైసీపీ నేతలు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

# చెప్పాం.. చేస్తున్నాం

## ఐదేళ్లూ విద్యుత్ చార్జీలు పెంచేది లేదు

**మార్చి 31కి పోలవరం తొలి దశ పూర్తి**
**ఆగస్టు 14న ఎడమ కాలువ ద్వారా నీరు**
**36 ప్రాజెక్టులు ప్రాధాన్య క్రమంలో పూర్తి**
**నెలవారీ ఆర్థిక నివేదికలతో మరింత అభివృద్ధి**
**క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే వాస్తవాలు తెలిసేది**
**పీఆర్‌జీఎస్‌తో 100శాతం సమస్యల పరిష్కారం**
**ముఖ్యమంత్రి చంద్రబాబు దిశా నిర్దేశం**
**మంత్రులు, కార్యదర్శులు, హెచ్‌ఓడీలతో భేటీ**



**అమరావతి, జూలై 14 మీడియా టుడే**
"ప్రజల సమస్యలు, వాస్తవాలు తెలియాలంటే ఉన్నతస్థాయి అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లాలి. వినూత్న ఆలోచనలతో సుపరిపాలనను ప్రజలకు అందించాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మంత్రులు, కార్యదర్శులు, విభాగాల అధిపతులతో (హెచ్‌వోడీ) మంగళవారం సచివాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నెలవారీ ఆర్థిక నివేదికలపై సమీక్షించారు. "ఒక మంచి అధికారి సమస్యను పరిష్కరిస్తే... అద్భుతంగా పనిచేసే అధికారి అసలు సమస్యలనేవే తలెత్తకుండా చేస్తారు"... అనే కోణంలో పనితీరు కనబరచాలని సీఎం సూచించారు. "ప్రభుత్వం మూడో ఏడాదిలోకి అడుగు పెట్టినప్పటికీ విద్యుత్ చార్జీలు పెంచలేదు. ఐదేళ్లపాటు విద్యుత్ చార్జీలు పెంచేదిలేదని చెప్పిన మాటను నిలబెట్టుకున్నాం. ట్రూడౌన్‌ను కూడా అమలు చేస్తున్నాం. పట్టిసీమ నీటితో గోదావరి నుంచి కృష్ణా డెల్టా ఆయకట్టుకు నీరు అందించగలుగుతున్నాం" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో జలసంరక్షణ కార్యక్రమాలు చక్కగా జరుగుతున్నాయన్నారు. వచ్చే ఏడాది మార్చి నాటికి పోలవరం ప్రాజెక్టు మొదటి దశ పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని తెలిపారు. "ఆగస్టు 14న అనకాపల్లికి పోలవరం ఎడమ కాలువ ద్వారా గోదావరి జలాలను విడుదల చేస్తాం. సెప్టెంబరు 1న వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను కూడా జాతికి అంకితం చేస్తాం. రాష్ట్రంలోని 36 ప్రాజెక్టులను ప్రాధాన్య క్రమంలో పూర్తిచేస్తాం" అని ప్రకటించారు. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములై సహకరిస్తున్న అధికారులు, ఉద్యోగులందరికీ అభినందనలు తెలిపారు. అదే సమయంలో... కీలకస్థానాల్లో పనిచేస్తున్న కొందరు అధికారులు అభివృద్ధి నిరోధకులుగా ఉన్నారని, ఇది సరికాదని హెచ్చరించారు.

## తెలంగాణలో సర్ గడువును పొడిగించండి

**ఈసీకి మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్, జులై 14:**



తెలంగాణలో ప్రత్యేక సమగ్ర సవరణ గడువును పొడిగించాలంటూ ఈసీకి మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం మంత్రి పొన్నం నేతృత్వంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానా ధికారి సుదర్శన్ రెడ్డిని కాంగ్రెస్ ప్రతినిధుల బృందం కలిసింది. ఈ సందర్భంగా తెలంగాణలో సర్ గడువు పొడిగించాలని కాంగ్రెస్ నేతలు అభ్యర్థించారు. ఓటరు నమోదు ప్రక్రియకు మరింత సమయం ఇవ్వాల న్నారు. అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో ఓటరు సవరణ ప్రక్రియ నత్తనడకన సాగుతోందన్నారు. హైదరాబాద్‌లో కేవలం 21% ఓటరు సవరణే పూర్తయిందని చెప్పారు. ఇంకా 10 రోజుల గడువు మాత్రమే ఉందన్నారు. అది సరిపోదని.. సర్ గడువును పొడిగించాలని కోరారు. 4,500 పోలింగ్ స్టేషన్లలో ప్రక్రియ నత్తనడకన సాగుతోందని మంత్రి వెల్లడించారు. బూత్ స్థాయి అధికారులు ఇళ్లకు రావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలు సరిగా ఇవ్వడం లేదని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. అర్హత కలిగిన ఒక్క ఓటు కూడా తొలగిపోకూడదని చెప్పుకొచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు పార్టీ క్యాడర్ చురుకుగా పనిచేయాలని సూచించారు. ఓటు లేకపోతే ప్రభుత్వ పథకాలు రావనే ప్రచారం కూడా జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వాసుపత్రుల అభివృద్ధికి కొత్త పాలసీ

**మంత్రి దామోదర రాజ నర్సింహా**

**హైదరాబాద్, జులై14: మీడియా టుడే**



రాష్ట్రంలో గిరిజన ప్రాంతాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి కొత్త పాలసీ తీసుకొస్తున్నట్లు తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. మంగళవారం హైదర్షబాద్ సెక్రటేరి యట్‌లో కొత్తగూడెం జిల్లా ఉన్నతాధికారులతో ఆయన వర్చువల్‌గా సమీక్ష నిర్వహించారు. ఐటీడీఏ పరిధిలోని అన్ని ఏరియా ఆసుపత్రుల్లో దశలవారీగా సిటీ స్కాన్ సేవలు అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. అవసరమైన చోట కొత్త సబ్ సెంటర్లతోపాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీ) ఏర్పాటు చేస్తామని చెప్పారు. పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఏరియా ఆసుపత్రుల అప్‌గ్రేడ్‌కు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. భద్రాచలం, అశ్వారావుపేట, ఇల్లందులో సిటీ స్కాన్ సేవలకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కొత్తగూడెం సహా అటవీ ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జనరేటర్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రతి మండలానికి అంబులెన్స్.. సీహెచ్‌సీ లు, ఏరియా ఆసుపత్రులకూ అంబులెన్స్‌లు కేటాయిస్తామని చెప్పారు. జిల్లాలో కొత్తగా మరో నాలుగు డయాలసిస్ సెంటర్ల మంజూరు చేస్తామని తెలిపారు.

## ఉడాన్ పథకం మరో పదేళ్లు పొడిగిస్తున్నాం: రామ్మోహన్




**ఢిల్లీ, జులై 14మీడియా టుడే**
ఉడాన్ పథకాన్ని మరో పదేళ్లు పొడిగిస్తున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. రూ.30 వేల కోట్లతో 100 కొత్త ఎయిర్‌పోర్టులు, 200 హెలిపోర్టులే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. భారత్‌ను ప్రపంచ ఏవియేషన్ హబ్‌గా తీర్చిదిద్దడమే కేంద్ర లక్ష్యమని ఉద్ఘాటించారు. 2028 జూన్ 2వ తేదీ నాటికి వరంగల్ ఎయిర్‌పోర్ట్‌ను పూర్తి చేయడమే తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. మంగళవారం ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుని కలిశారు. ఈ సందర్భంగా మీడియాతో రామ్మోహన్ మాట్లాడారు. బెస్ట్ ఎయిర్‌పోర్ట్‌గా మామునూరును తీర్చిదిద్దుతామని రామ్మోహన్ పేర్కొన్నారు. తన హయాంలోనే మామునూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ పనులను వేగవంతం చేయాలని తాము నిర్ణయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. బౌండరీ వాల్, రన్‌వే టెండర్లు సిద్ధం చేశామని వెల్లడించారు. 3 నుంచి 4 వారాల్లో టెర్మినల్ భవనం టెండర్లు పిలుస్తామని వివరించారు. కాకతీయ కళావైభవాన్ని ప్రతిబింబించే విధంగా టెర్మినల్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. దేశంలోనే అత్యుత్తమ ఎయిర్‌పోర్ట్‌గా వరంగల్‌ను తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 253 ఎకరాల భూమిని రికార్డు సమయంలో అప్పగించిందని రామ్మోహన్ తెలిపారు. వరంగల్ ప్రాజెక్టులో ఎలాంటి జాప్యం లేదని స్పష్టం చేశారు. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ - సివిలియన్ ఎయిర్‌పోర్ట్‌కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కసరత్తు చేస్తున్నాయని వెల్లడించారు. ఆదిలాబాద్ ప్రాజెక్ట్‌కు సుమారు 1,500 ఎకరాల భూసేకరణ చేయాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వేగంగా భూమి ఇవ్వడంతో ఆ ప్రాజెక్ట్ పనుల్లో వేగం పెరిగిందనిపేర్కొన్నారు.

# హైదరాబాద్ లో “బ్రిక్స్” ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ కార్యక్రమం

**తెలంగాణ ముఖ్య కార్యదర్శి సంజయ్ జాజు, 2026 ఆగస్టు 4-5 తేదీలలో**

**హైదరాబాద్‌లో జరగనున్న 2వ బ్రిక్స్ అవినీతి నిరోధక వర్కింగ్ గ్రూప్ సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షచేశారు**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 14:** హైదరాబాద్‌లో ఆగస్టు 4 మరియు 5 తేదీల్లో జరగనున్న రెండవ బ్రిక్స్ అవినీతి నిరోధక కార్యవర్గ సమావేశం (BRICS Anti-Corruption Working Group Meeting) ఏర్పాట్లపై తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఈ రోజు సమీక్షచేశారు. సచివాలయంలో జరిగిన ఈ సమీక్షా సమావేశం, ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని పెంపొందించడంపై దృష్టి సారించింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు మరియు భారత ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ రెండవ బ్రిక్స్ అవినీతి నిరోధక కార్యవర్గ సమావేశంలో 11 బ్రిక్స్ సభ్య దేశాల నుండి సుమారు 40 మంది అంతర్జాతీయ ప్రతినిధులు పాల్గొంటారు. వీటితో పాటు, భారత ప్రభుత్వానికి చెందిన దాదాపు 40 మంది ఉన్నతాధికారులు కూడా చర్చల్లో పాల్గొంటారు. సమావేశం సందర్భంగా, భారత ప్రభుత్వంలోని సిబ్బంది మరియు శిక్షణ శాఖ (ఇశ్రీు) జాయింట్ సెక్రటరీ శ్రీ సుశీల్ కుమార్ పటేల్ ఈ కార్యక్రమంపై సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు మరియు రాష్ట్ర ప్రభుత్వం నుండి అవసరమైన సహకారం గురించి వివరించారు. సమావేశం సజావుగా సాగేందుకు భద్రతా ఏర్పాట్లు, పారిశుధ్యం, ఆరోగ్యం మరియు అత్యవసర వైద్య సేవలు, రవాణా, ప్రోటోకాల్, వసతి, వేదిక నిర్వహణ మరియు ఇతర నిర్వహణపరమైన అవసరాల విషయంలో ఆయన సహకారాన్ని కోరారు. ఏర్పాట్లను సమీక్షిస్తూ, ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత శాఖలన్నీ పరస్పర సమన్వయంతో పనిచేసి, ముందుగానే సమగ్ర ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పటిష్టమైన భద్రత, సమర్థవంతమైన రవాణా మరియు ట్రాఫిక్ నిర్వహణ, అత్యున్నత ప్రమాణాలతో కూడిన పారిశుధ్యం మరియు పరిశుభ్రత, తగిన వైద్య సదుపాయాలు, అంతరాయం లేని పౌర సేవలు మరియు సంబంధిత ఏజెన్సీల మధ్య సమన్వయం ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్రధాన అంతర్జాతీయ సమావేశాలు మరియు సదస్సులను విజయవంతంగా నిర్వహించడంలో హైదరాబాద్ ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందిందని, బ్రిక్స్ సమావేశం సమయంలో ఆ ప్రతిష్టను నిలబెట్టేలా కృషి చేయాలని ప్రధాన కార్యదర్శి నొక్కి చెప్పారు. భారత ప్రభుత్వంతో సన్నిహిత సమన్వయం పాటిస్తూ, నిర్ణీత గడువులోగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చిన సంజయ్ జాజు, ఈ కార్యక్రమ నిర్వహణలో భారత ప్రభుత్వానికి తెలంగాణ పూర్తి సహకారం అందిస్తుందని, ప్రతినిధుల సౌకర్యం, భద్రత మరియు అనుకూలత కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ సమావేశానికి వైఏటీడీసీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, పంచాయతీ రాజ్ ఉ గ్రామీణాభివృద్ధి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, జీఏడీ (పోల్) ప్రధాన కార్యదర్శి అహ్మద్ నదీమ్, ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి క్రిస్టినా జెడ్ చోంగ్తు, ప్రణాళికా కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, వ్యవసాయ కార్యదర్శి సురేంద్ర మోహన్, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, ఏడీజీపీ (లాఅండ్) మహేష్ భగవత్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్, డైరెక్టర్ ప్రోటోకాల్ శివ లింగయ్య, ఐఅండ్‌పీఆర్ ప్రత్యేక కమిషనర్ ముకుంద రెడ్డి మరియు ఇతర అధికారులు హాజరయ్యారు.

# ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించడమే లక్ష్యం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**టైలర్స్ కాలనీలో రూ.55 లక్షలతో మంచినీటి పైప్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన**

**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జులై 14 :** అమీన్ పూర్ సర్కిల్ పరిధిలోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన, రక్షిత మంచినీటి సరఫరా అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. అమీన్ పూర్ డివిజన్‌లోని టైలర్స్ కాలనీలో జలమండలి ఆధ్వర్యంలో రూ.55 లక్షల వ్యయంతో చేపట్టనున్న మంచినీటి పైప్‌లైన్ నిర్మాణ పనులకు మంగళవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమయ్యేలా మౌలిక సదుపాయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్ పూర్ ప్రాంతంలో పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా తాగునీటి సరఫరాను మరింత బలోపేతం చేయడానికి నూతన పైపులైన్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పనులు పూర్తయిన అనంతరం టైలర్స్ కాలనీ ప్రజలు తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉండదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే లక్ష్యంగా రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్ వంటి అన్ని మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ ప్రతి కాలనీని ఆదర్శవంతమైన నివాస ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, జలమండలి జీఎం



శ్రీనివాస్ రెడ్డి, డీజీఎం శివ, ఏఈ శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, జగదీష్, గోపాల్, రాములు, చంద్రశేఖర్, రాజు, బాలరాజు, స్థానిక నాయకులు, కాలనీ ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్పంచ్ గ్రామ నిధులను దుర్వినియోగపరుస్తున్నాడు

**ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు**

**వెంకట్రావుపేట గ్రామపంచాయతీ వ్యవహారాలపై విచారణ కోరిన గ్రామస్థుడు**



**జగిత్యాల /మల్లాపూర్ -మీడియా టుడే జూలై 14** జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం వెంకట్రావుపేట గ్రామపంచాయతీ వ్యవహారాలపై తీవ్ర ఆరోపణలు చేస్తూ గ్రామానికి చెందిన దాసరి ఆనంద్ సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామ సర్పంచ్ కనుముల వెంకటేష్ గ్రామ నిధుల వినియోగంలో పారదర్శకత పాటించడం లేదని, ప్రశ్నించిన వారిపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. ఫిర్యాదు ప్రకారం, గ్రామంలో అక్రమంగా విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ (వీసీడీ) పేరుతో నిధులు వసూలు చేశారని, అనంతరం ఆ కమిటీ చట్టబద్ధం కాదని పేర్కొంటూ తన వద్ద ఉన్న రూ.1.75 లక్షలు తీసుకున్నారని ఆరోపించారు. డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరగా బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు. ఇటీవల వైన్స్ టెండర్ పేరిట మరోసారి రూ.3.60 లక్షలు ఇవ్వాలని ఒత్తిడి తెచ్చారని, తాను ప్రశ్నించడంతో తనపై కక్ష పెంచుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం అదే టెండర్‌ను ఇతరులకు అప్పగించి ప్రభుత్వ పాఠశాల సమీపంలో బెల్ట్‌షాప్ నిర్వహణకు అవకాశం కల్పించారని ఆరోపించారు. విద్యాసంస్థల సమీపంలో మద్యం విక్రయాలు జరగడం నిబంధనలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో జరుగుతున్న అవకతవకలను ప్రశ్నించినందుకే తన గుడిసెను అటవీశాఖ అధికారులతో తొలగింపజేశారని, అనంతరం తనపై తప్పుడు కేసులు నమోదు చేయించడంతో పాటు బెదిరింపులకు గురిచేస్తున్నారని దాసరి ఆనంద్ ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గ్రామపంచాయతీలో రూ.13.80 లక్షల ప్రజాధనం ఖర్చులపై స్పష్టమైన లెక్కలు లేవని, నిధుల వినియోగంపై సమగ్ర ఆడిట్ నిర్వహించి వాస్తవాలను బయటపెట్టాలని కోరారు. వెంకట్రావుపేట గ్రామపంచా యతీపై వచ్చిన ఆరోపణలను నిష్పాక్షికంగా విచారించి, వాస్తవాలు వెలుగులోకి తీసుకువచ్చి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజావాణి ద్వారా జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

# ట్యాలీ ఆధారిత అకౌంటింగ్ నైపుణ్యాలను విద్యార్థులు నేర్చుకోవాలి

**ఉపకులపతి ఆచార్య ఉమేశ్ కుమార్**

**-శాతవాహనలో మూడు రోజుల నైపుణ్యాభివృద్ధి కార్యశాల ప్రారంభం.**

**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూలై 14 :** శాతవాహన విశ్వవిద్యాలయం వాణిజ్యశాస్త్ర విభాగఆధ్వర్యంలో, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల కోసం చేపట్టిన “అకాడమిక్ ఎంపవర్‌మెంట్ ప్రోగ్రామ్ -- 100 రోజుల కార్యాచరణ” లో భాగంగా “కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్ యూజింగ్ ట్యాలీ ఈఆర్పి 9 -- ఏ స్కిల్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్” అనే మూడు రోజుల శిక్షణా కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ఈ కార్యశాల జూలై 14 నుంచి 16 వరకు నిర్వహించబడుతోంది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ట్యాలీ జుత్రా 9లో కంపెనీ క్రియేషన్, లెడ్జర్ నిర్వహణ, వౌచర్ ఎంట్రీ, జీఎస్టీ అకౌంటింగ్, ఇన్వెంటరీ, పేరోల్, బ్యాంకింగ్, ఆర్థిక నివేదికలు మరియు డేటా భద్రతపై శిక్షణ ఇవ్వనున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు. ఉమేష్ కుమార్ మాట్లాడుతూ, ఆధునిక వ్యాపార రంగంలో అకౌంటింగ్ విధానాలు వేగంగా మారుతున్నాయని, విద్యార్థులు సంప్రదాయ పరిజ్ఞానంతో పాటు ట్యాలీ వంటి నూతన అకౌంటింగ్ సాంకేతికతలను తప్పనిసరిగా నేర్చుకోవాలని సూచిస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని నిరంతరం అభివృద్ధి చేసుకున్నప్పుడే విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను సమర్థవంతంగా అందిపుచ్చుకోగలరని అన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్ మాట్లాడుతూ, ట్యాలీ సాఫ్ట్‌వేర్‌ను త్వరలోనే విశ్వవిద్యాలయ అకౌంట్స్ విభాగంలో అమలు చేయడానికి చర్యలు తీసుకుంటామని వాణిజ్య శాస్త్ర అంశాలతో రూపొందించిన ఈ కోర్సు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని, వారి ఉపాధి నైపుణ్యాలను పెంపొందిస్తుందని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపాల్, ఐక్యూఏసీ డైరెక్టర్, అకాడమిక్ ఎంపవర్‌మెంట్ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎన్.వి. శ్రీరంగ ప్రసాద్ మాట్లాడుతూ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు, ప్రాయోజిక నైపుణ్యాలు, ఉద్యోగ సామర్థ్యాలను పెంపొందించడమే అకాడమిక్ ఎంపవర్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రధాన ఉద్దేశమని వివరించారు. ఇటువంటి కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమ కన్వీనర్, వాణిజ్యశాస్త్ర



విభాగాధిపతి, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ డి. హరికాంత్ మాట్లాడుతూ, వాణిజ్యశాస్త్ర విద్యార్థులకు అవసరమైన సాంకేతిక, ఉపాధి ఆధారిత నైపుణ్యాలను అందించేందుకు త్వరలో మరిన్ని శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల వాణిజ్యశాస్త్ర విద్యార్థులను ఒకే వేదికపైకి తీసుకువచ్చే విధంగా కామర్స్ స్టూడెంట్స్ మీట్ నిర్వహించేందుకు కూడా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కో-కన్వీనర్లు డా. కె. తిరుపతి, డా. బి. నరేష్, డా.బి. పరశురాములు, అధ్యాపకులు డా. ఎం. మనోజ్ కుమార్, డా. టి. కృష్ణకుమార్, శ్రీమతి సావిత్రి, అనిల్, వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఊటూర్ మన ఇసుక వాహనం అధ్యక్షునిగా మొర్రి శ్రీనివాస్

**మానకొండూరు, మీడియా టుడే న్యూస్.** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం ఊటూర్ గ్రామములో మన ఇసుక వాహనం ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షునిగా మొర్రి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మూల రమేష్, కోశాధికారిగా



ముస్కె శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా ఎల బోతారం నంబయ్య, పల్లల రామ్ రెడ్డి, ఎలబోతారం శ్రీనివాస్, దయ్యాల నాగరాజ్, కందుల మధు, పుట్ట తిరుపతి, జల్లెల్ల అనిల్,లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మన ఇసుక వాహనం యూనియన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

శ4:36 జూఎ, 14/7/2026ి ం91 90102 6128

# మత సామరస్యానికి ప్రతీక మొహర్రం పండుగ: ఎమ్మెల్సీ కోటిరెడ్డి




**నాగార్జునసాగర్ నియోజకవర్గం నల్లగొండ జిల్లా మీడియా టుడే రిపోర్టర్** అనుముల మండలం,పేరూరు గ్రామంలో, పేరూరు ముస్లిం మొహర్రం కమిటీ ఆహ్వానం మేరకు మొహర్రం పండగ(పీర్ల) ఉత్సవాల ఊరేగింపులో ముఖ్యఅతిథిగా హాజరైననల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి గారు.మొహర్రం పండుగ సందర్భంగాగ్రామంలో పీర్ల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ గారిని ముస్లిం సోదరులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.పీర్ల ఊరేగింపులో ముస్లిం పెద్దలు,యువకులతో కలిసి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ నాయకులు కెవి రామారావు,ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు సలీం,షరీఫ్,గని, మక్బూల్,పాషా ,అజ్గర్,మదార్, హామ, అబ్దుల్ మహమూద్, రియాజ్ ,హైమద్, ముస్తఫా, మునీర్,రషీద్ ,ఇస్మాయిల్, అజ్జు,జానీ, చాంద్పాషా,వజీర్,గౌస్,ఖలీల్,జిల్లా నాయకులు బాణావత్ బాబూరావు నాయక్, హాలియా పట్టణ బి.ఆర్.యస్ మాజీ అధ్యక్షుడు.వద్దే సతీష్ రెడ్డి,వీర్లగడ్డ తండా తాజా సర్పంచ్ సంధ్య రాము నాయక్,మండల నాయకులు మనాది పురుషోత్తం యాదవ ,గ్రామస్తులు చవ్వాకుల రాజు,ముస్లిం పెద్దలు, యువకులు, నాయకులు, మహిళలలు తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి మున్సిపాలిటీలో రెండు పారిశుధ్య వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జులై 14:** యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య సేవలను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో మున్సిపాలిటీ ఆవరణలో రెండు నూతన పారిశుధ్య వాహనాలను భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ,ప్రజలకు నాణ్యమైన పారిశుధ్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత అనితెలిపారు. పరిశుభ్రమైన పట్టణ నిర్మాణంలో ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని పేర్కొంటూ,ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ రెండు పారిశుధ్య వాహనాల ద్వారా ఇంటింటికీ చెత్త సేకరణ,వ్యర్థాల నిర్వహణ మరింత సమర్థవంతంగా జరిగి, పట్టణ ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలుఅందనున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేష్,వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు, మున్సిపల్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్రికా ప్రకటన హెచ్చరిక - హైడ్రా



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 14:** హుస్సేన్ సాగర్ సమీపంలోని ప్రదీప్ కన్స్ట్రక్షన్స్ గురించి ఒక నకిలీ ఆంగ్ల పత్రికా ప్రకటన ప్రచారం చేయబడుతోంది. హైడ్రా (నిణాఞాకా) అటువంటి పత్రికా ప్రకటనను ఏదీ విడుదల చేయలేదు లేదా జారీ చేయలేదు. ప్రచారం చేయబడుతున్న ఈ పత్రం ప్రామాణికమైనది కాదు. పౌరులు మరియు మీడియా ఈ నకిలీ పత్రాన్ని నమ్మవద్దని లేదా ప్రచారం చేయవద్దని కోరడమైనది. ధృవీకరించబడిన సమాచారం కోసం దయచేసి హైడ్రా (HYDRAA) యొక్క అధికారిక సమాచార మార్గాలపై మాత్రమే ఆధారపడండి.

# జనరల్ సెక్రెటరీ ఎన్యుమరేషన్ ఫామ్స్ నింపి ఇవ్వడం జరిగింది



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 14 న్యూస్,** ఈరోజు మహేశ్వరం నియోజకవర్గంలోని +ఎవిజ 16 వ సర్కిల్ బడంగ్పేట్ ప్రశాంతి హిల్స్ 58 వ డివిజన్లో దీూా ఆఫీసర్లు భాస్కర్ సరోజా గార్లతో కలిసి దీూా 2 బిజెపి పార్టీ ఇంద్రావత్ రవి నాయక్ జుఞ కార్పొరేటర్ మీర్పేట్ జనరల్ సెక్రెటరీ ఎన్యుమరేషన్ ఫామ్స్ నింపి ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి 58వ డివిజన్ ఇన్చార్జి ప్రభాకర్ గారు పాల్గొన్నారు

# దళితులపై కుల వివక్షనుఅరికట్టడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయి



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జులై 14:** దేశంలో ఇప్పటికీ దళితులపై కుల వివక్ష,సామాజిక అణచివేత, దాడులు కొనసాగుతుండడం అత్యంత ఆందోళనకరమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు అన్నారు. దళితులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తిగా అమలు చేయడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ఆయన విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో దళితులు భూహక్కులు, ఉపాధి, గృహాలు, తాగునీరు, రహదారులు వంటి మౌలిక వసతుల విషయంలో ఇప్పటికీ వివక్షను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని, ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, బాధితులకు వెంటనే న్యాయం చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. దళితుల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టి, వారికి ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని గంగాదేవి సైదులు ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కార్యదర్శులు యాట బాలరాజు చింతల సుదర్శన్ జిల్లా కమిటీ సభ్యులు బోయ యాదయ్య మానే సాలయ్య మండల నాయకులు యాట ముత్యాలు పొట్ట వెంకటయ్య నేరేడు మహేష్ జంగం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముదిగంటి రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**జగిత్యాల మీడియా టుడే- జూలై 14**

బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు శ్రీ ముదిగంటి రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన భారత్ సురక్ష సమితి నాయకులు..భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణం లోని స్థానిక పురాతన శివాలయం లో బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులూ ముదిగంటి రవీందర్ రెడ్డి గారి జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. రవీందర్ రెడ్డి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని కోరుకున్నారు. ఆ తరువాత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ బాజూ రాజు, కౌన్సిలర్ అరవ లక్ష్మి,చిట్ల గంగాధర్ , జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, చందా సుగునాకర్ రావు , దొండపటి జనార్ధన్ రెడ్డి , నారెందుల శ్రీనివాస్ , వేముల దేవారజం,బండి సత్యనారాయణ ,బశెట్టి ప్రభాకర్ ,సంగం గంగాధర్, గదాసు భూమయ్య, ఎడమల వెంకట్ రెడ్డి,వీరన్న , బోందుకురి శ్రీనివాస్, గడ్డల సుఘునకర్,బ్రమ్మంపెల్లి రాజేందర్ , పరంకశుం రవీందర్, మామిడాల రాములు,కొత్తకొండ బాలన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రెస్ క్లబ్ ( ప్రింట్, ఎలక్ట్రానిక్) ఆధ్వర్యంలో ఘనంగా బోడ ప్రవీణ్ జన్మదిన వేడుకలు

**ఉప్పల్, జూలై 14 (మీడియా టుడే ప్రతినిధి)**




ఉప్పల్ ప్రెస్ క్లబ్ (ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా) ఆధ్వర్యంలో క్లబ్ ఉపాధ్యక్షుడు బోడ ప్రవీణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్, ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు బోడ ప్రవీణ్‌ను పూల గుచ్ఛం, శాలువా, జ్ఞాపికతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం కోసం బోడ ప్రవీణ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో, ఆనందంగా మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ ( ప్రింట్ ఎలక్ట్రానిక్) సభ్యులు ఇడపాక సురేష్, కదుకూరి ప్రశాంత్, బి వి రాజ్, షేక్ పాషా,నెమ్మది వెంకన్న, పలువురు జర్నలిస్టులు పాల్గొని బోడ ప్రవీణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## రీ -సర్వే, నక్ష పనులు బాధ్యతయుతంగా నిర్వహించాలి

**లైసెన్స్ సర్వేయర్లకు దిశ నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**




సోమవారం జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత ఆధ్వర్యంలో లైసెన్స్ సర్వేయర్లకు నక్ష, రీ – సర్వే పనులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఎపికైన లైసెన్స్ సర్వేయర్లు 197 మంది చేయవలసిన పనులను సంబంధిత అధికారుల ఆదేశాల మేరకు నక్ష, రీ – సర్వే కార్యక్రమాలలో పాల్గొని విధులు మరియు గౌరవ వేతనాల గురించి వివరించారు.రీ – సర్వే మరియు నక్ష సర్వే లలో పాల్గొనని లైసెన్స్ సర్వేయర్లు జూలై 20 లోపు విధులలో హాజరు కానట్లయితే రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్, సి సి ఎల్ ఏ ల ఆదేశాల మేరకు లైసెన్సులు తొలగిస్తామని అన్నారు. అందరూ సరైన సమయంలో ప్రభుత్వం నిర్వహించే ముందు ముందు నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొనాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సర్వే ఏడి కిషన్ ప్రసాద్, లైసెన్సుడు సర్వేయర్లు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన




**సూర్యాపేట జిల్లా, స్టాఫ్ రిపోర్టర్:**

ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత ఆటో డ్రైవర్లపై ఉందని, ప్రతి ఒక్కరూ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ ఐ యాదవెందర్ రెడ్డి సూచించారు పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లను ఉద్దేశించి ఎస్ ఐ మాట్లాడుతూ.. ఆటో నడిపే ప్రతి డ్రైవర్ తప్పనిసరిగా ప్రభుత్వ గుర్తింపు పొందిన, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహన పత్రాలను కలిగి ఉండాలన్నారు. మద్యం మత్తులో ఆటోలు నడపడం వల్ల అమాయక ప్రయాణికుల ప్రాణాలు ప్రమాదంలో పడతాయని, డ్రంక్ అండ్ డ్రైవ్‌కు దూరంగా ఉండాలని హెచ్చరించారు. జంక్షన్ల వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, సిగ్నల్ జంపింగ్ చేయవద్దని స్పష్టం చేశారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించు కో కూడదని, రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ ఆటోలు ఆపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించ వద్దని కోరారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలతో పాటు వాహనాలు సీజ్ చేస్తామని ఎస్ఐ తెలిపినారు. ఈ కార్య క్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది మరియు స్థానిక ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఆరోగ్య సంరక్షణకు అధునాతన ఆవిష్కరణలు

**గీతం చర్చాగోష్ఠిలో పేర్కొన్న స్వదేశీ, విదేశీ పరిశ్రమ నిపుణులు**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జులై 14 :**

ప్రపంచ ఆరోగ్య సవాళ్లను పరిష్కరించడానికి అధునాతన మెటీరియల్స్, నూతన చికిత్సా పరిష్కారాల ఆవిష్కరణను రసాయన, జీవశాస్త్ర ఆవిష్కరణలు నడిపిస్తున్నాయని పరిశ్రమ నిపుణులు పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'పదార్థాల నుంచి ఔషధాల వరకు: రసాయన, జీవ శాస్త్రాల పాత్ర' అనే అంశంపై మంగళవారం ఒకరోజు చర్చాగోష్ఠిని ఏర్పాటు చేశారు. ఆరోగ్య సంరక్షణ, బయోమెడికల్ సైన్సెస్ ను అభివృద్ధి చేయడంలో రసాయన, జీవ శాస్త్రాలు పోషిస్తున్న కీలక పాత్రపై చర్చించడానికి ప్రఖ్యాత శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, పరిశోధకులు, విద్యార్థులను ఒకచోట చేర్చిన ఈ కార్యక్రమంలో పారిస్ లోని రెన్నెస్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రముఖ శాస్త్రవేత్త ప్రొఫెసర్ రెన్ గ్రే, ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) ముఖ్య శాస్త్రవేత్త డాక్టర్ చాడ రాజిరెడ్డి విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ప్రపంచ ఆరోగ్య సవాళ్లను పరిష్కరించడంలో రసాయన, జీవ శాస్త్రాల ప్రధాన భూమికను వారు వివరించారు. ప్రొఫెసర్ రెన్ గ్రే నూతన కైనేస్ ఇన్హిబిటర్ల ఆవిష్కరణ, ఔషధ రసాయన శాస్త్రంలో సుస్థిరతపై మాట్లాడారు. మానవ జైనోమ్ లో 538 ప్రోటీన్ కైనేసులున్నాయని, ఇమాటినిబ్, సోరాఫెనిబ్, సునిటినిబ్ సహా దాదాపు వంద ఎఫ్డీఏ ఆమోదిత ప్రోటీన్ కైనేస్ ఇన్హిబిటర్లు (పీకేఐలు) అందుబాటులో ఉన్నాయని, వాటిలో సుమారు 85 శాతం క్యాన్సర్ చికిత్సకు ఉపయోగిస్తున్నారని చెప్పారు. ప్రస్తుతం 400కు పైగా కైనేస్ ఇన్హిబిటర్లు క్లినికల్ అభివృద్ధి దశలో ఉన్నాయని, ఇది 9.8 శాతం వార్షిక వృద్ధి రేటుతో, సుమారు 64 బిలియన్ల పౌండ్ల విలువైన వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్ కు ప్రాతినిధ్యం వహిస్తోందన్నారు. గీతం విశిష్ట ఆచార్యుడు, డీఎస్టీ పూర్వ కార్యదర్శి డాక్టర్ శ్రీవారి చంద్రశేఖర్ మాట్లాడుతూ, శాస్త్రీయ ఆవిష్కరణలు వేగవంతం చేయడానికి, పరిశోధనలను అర్థవంతమైన సామాజిక ప్రయోజనాలుగా మార్చడానికి రసాయన, జీవ శాస్త్రాలతో పాటు పదార్థ విజ్ఞాన శాస్త్రాల మధ్య అంతర్ విభాగ సహకారాన్ని పెంపొందించాల్సి ఉందన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా మాట్లాడుతూ, అత్యాధునిక పరిశోధలను ప్రోత్సహించడానికి, అర్థవంతమైన శాస్త్రీయ పరస్పర చర్యలకు వేదికలను సృష్టించడంలో గీతం నిబద్ధతను చాటిచెప్పారు. సంక్లిష్టమైన శాస్త్రీయ, ఆరోగ్య సంరక్షణ సమస్యలను పరిష్కరించడానికి బహుళ విభాగాల విధానాలను అవలంబించాలని ఆయన విద్యార్థులు, పరిశోధకులను ప్రోత్సహించారు. ఈ సెమినార్ లో అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పదార్థ విజ్ఞాన శాస్త్రం, ఔషధ రసాయన శాస్త్రం, జీవ పరిశోధనలలో అభివృద్ధి చెందుతున్న పోకడలపై నిపుణుల ఉపన్యాసాలు, ఆసక్తికరమైన చర్చల నుంచి వారు ప్రయోజనం పొందారు. ఈ కార్యక్రమాన్ని రసాయన శాస్త్ర విభాగానికి చెందిన డాక్టర్ గౌసియా బేగం, డాక్టర్ ఎ.రత్నమాల సమన్వయం చేశారు.

# సీఎం పర్యటన నేపథ్యంలో కొత్తకోటలో తాత్కాలిక ట్రాఫిక్ దారి మళ్లింపు జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి రమేష్ రెడ్డి జూలై 14**

ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు ట్రాఫిక్ దారి మళ్లింపు అమలు వనపర్తి, ఆత్మకూరు, మహబూబ్‌నగర్ వైపు వెళ్లే వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గాల ఏర్పాటు ప్రజల భద్రత, ట్రాఫిక్ సౌలభ్యం దృష్ట్యా పోలీసులకు ప్రజలు సహకరించాలి కొత్తకోట, జూలై-14: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి కొత్తకోట పర్యటన సందర్భంగా ప్రజల భద్రత, ట్రాఫిక్‌ను సజావుగా నిర్వహించడం, అత్యవసర సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడడం కోసం తేదీ: 15-07-2026 (బుధవారం) ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు కొత్తకోట పట్టణంలో తాత్కాలిక ట్రాఫిక్ దారి మళ్లింపు అమలు చేస్తున్నట్లు వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్., ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు తమ ప్రయాణాలను ముందుగానే ప్రణాళిక చేసుకుని పోలీసు శాఖ సూచించిన ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని ఎస్పీ గారు సూచించారు.ప్రత్యామ్నాయ మార్గాలువనపర్తి నుండి ఆత్మకూరు వైపు వెళ్లే వాహనదారులు పెద్దగూడెం -- రాయన్‌పేట -- జాతీయ రహదారి (ఎన్‌హెచ్-44) మీదుగా ఆత్మకూరుకు వెళ్లవలెను. ఆత్మకూరు నుండి వనపర్తి వైపు వచ్చే వాహనదారులు జాతీయ రహదారి (ఎన్‌హెచ్-44) మీదుగా రాయన్‌పేట -- పెద్దగూడెం మార్గంలో ప్రయాణించి వనపర్తికి చేరుకోవలెను. వనపర్తి నుండి మహబూబ్‌నగర్ / హైదరాబాద్ వైపు వెళ్లే వాహనదారులు పెద్దమందడి మీదుగా జాతీయ రహదారి (ఎన్‌హెచ్-44) చేరుకుని తమ గమ్యస్థానాలకు వెళ్లవలెను. మహబూబ్‌నగర్ నుండి వనపర్తి వైపు వచ్చే వాహనదారులు జాతీయ రహదారి (ఎన్‌హెచ్-44) నుండి పెద్దమందడి మార్గం ద్వారా వనపర్తికి చేరుకోవలెను.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ



ట్రాఫిక్ నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాము. తాత్కాలి కంగా అమలు చేస్తున్న ట్రాఫిక్ దారి మళ్లింపును ప్రజలు అర్థం చేసుకొని సహకరించాలి. వాహనదారులు ట్రాఫిక్ పోలీసుల సూచనలు, మార్గ సూచిక బోర్డులను తప్పనిసరిగా పాటించి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలి. ప్రజల సహకారంతోనే ట్రాఫిక్‌ను సజావుగా నిర్వహించడం సాధ్యమవుతుంది. ప్రతి ఒక్కరూ ఓర్పుతో వ్యవహరించి పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు.ప్రజలు అనవసరంగా కొత్తకోట పట్టణంలోకి ప్రవేశించకుండా వీలైనంత వరకు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగిం చాలని, ట్రాఫిక్ నియంత్రణలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు

# అసంపూర్తిగా ఉన్న బునాదిగాని కాల్వను వెంటనే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలి

**పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ జరగాలి - బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్**



**మీడియా టుడే, జూలై14/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మంగళవారం రోజు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసంపూర్తిగా ఉన్న బునాదిగాని కాల్వను వెంటనే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిచాలిని, రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ జరగాలని రైతుల పక్షాన పోరాడుతామని తీర్మానించినారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తుమ్మల మురళీధర్ రెడ్డి,జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి,జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య గుప్తా, జిల్లా కార్యవర్గ సభ్యులు బొబ్బల ఇంద్రారెడ్డి,రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య, పుల్లాయగూడెం సర్పంచ్ నర్రాముల రామలింగయ్య యాదవ్,భూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య,లోడ్ బద్రి,కె. వెంకటేష్,టి. జితేందర్ రెడ్డి,ఎస్ సత్యనారాయణ చారి,బోయిన్ మచ్చగిరి,మెట్టు కృష్ణారెడ్డి,బిజెపి నాయకులు నాగం సత్తిరెడ్డి, ఉప్పలయ్య, పొడుగు వెంకటేశం, బూడిది నరసింహ,మేడి సాగర్, భాష బోయిన లింగయ్య,కోరే లక్ష్మణ్,గజ్జెల్లి మధు,బొజ్జ పవన్, తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి సమగ్ర అభివృద్ధే లక్ష్యం ఎమ్మెల్యే కుంభం

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై 14:**

యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధికారులతో, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, హెచ్‌ఎండిఏ ద్వారా భువనగిరి నియోజకవర్గానికి రూ.56 కోట్ల నిధులు తీసుకువచ్చామని, అందులో భాగంగా పోచంపల్లి అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.నేతన్నల నిలయమైన పోచంపల్లిని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణంతో పాటు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, కమ్యూనిటీ హాల్స్, శ్మశానవాటికల అభివృద్ధి, విద్యుత్ మౌలిక సదుపాయాల కల్పన, అమృత్ పథకం కింద రిజర్వాయర్ నిర్మాణం వంటి పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అలాగే పోచంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.7.90 కోట్ల నిధులు కేటాయించామని, చేపట్టిన అన్ని అభివృద్ధి పనులను నాణ్యతతో,నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పోచంపల్లి పెద్ద చెరువు వద్ద కొనసాగుతున్న అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని, నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేష్, వైస్ చైర్మన్



కొయ్యడ రజిని శ్రీనివాస్, కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, హెచ్‌ఎండిఏ పబ్లిక్ హెల్త్,ఎలక్ట్రిసిటీ, హౌసింగ్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలి

**- దేవరకద్ర శాసన సభ్యులు జి మధుసూదన్ రెడ్డి**

**వనపర్తి జిల్లా మీడియా ప్రతినిధి రమేష్ రెడ్డి జూలై 14**



ప్రోటోకాల్ ప్రకారం ఆయా శాఖల అధికారులు తమ బాధ్యతలు నిర్వర్తించేందుకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్యమంత్రి పర్యటనకు ప్రణాళిక ప్రకారం పోలీస్ బందోబస్తు – జిల్లా ఎస్పీ డి సునీత రెడ్డి కొత్తకోట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు సమష్టిగా పని చేసి విజయవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి సూచించారు. మంగళవారం కొత్తకోటలో సి.యం సెక్యూరిటీ ఎ.ఎస్.ఎల్ కార్యక్రమానికి సి.యం స్పెషల్ సెక్యూరిటీ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ డి సునీత రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. కొత్తకోట సంత వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుండి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల వరకు ఎ.ఎస్.ఎల్ కాన్వాయి నిర్వహించిన అనంతరం పాఠశాలలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రికి విద్యాశాఖ పై ఉన్న ప్రత్యేక దృష్టి కారణంగా కేవలం ఒక పాఠశాల ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి విచ్చేస్తున్నారని, ఈ ప్రభుత్వ కార్యక్రమానికి అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని అధికారులను కోరారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ హెలిప్యాడ్ ఏర్పాటు, బారికేడింగ్ బాధ్యతలను ఆర్ అండ్ బి అధికారులకు బాధ్యతలు అప్పగించి దిశానిర్దేశం చేశారు. వేదిక, విద్యార్థులను తీసుకురావడం, పద్ధతిగా కూర్చోబెట్టడం జిల్లా విద్యా అధికారికి బాధ్యతలు అప్పగించారు. పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, లైవ్ కవరేజీ వంటివి చూసుకోవాలని సమాచార శాఖ అధికారిని ఆదేశించారు. పారిశుద్ధ్యం విషయంలో రాజీ లేకుండా చూసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి మాట్లాడుతూ పోలీస్ బందోబస్తు, ట్రాఫిక్ కంట్రోల్, వేదిక వద్ద ముఖా ముఖి కార్యక్రమం సజావుగా జరిగే విధంగా పోలీస్ అధికారులకు బాధ్యతలు అప్పగించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కార్యక్రమం ఆసాంతం ప్రశాంతంగా నిర్వహించే విధంగా చూడాలని పోలీస్ అధికారులకు, బాధ్యతలు అప్పగించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, సి.యం. సెక్యూరిటీ ఇంచార్జి శ్రీధర్, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

# పరమ పావనం పాండురంగ ఆశ్రమ ప్రస్థానం 95వ ఆశాడి

**ఉత్సవాలకు ముస్తాబు - సామాజిక చైతన్యం.ఆధ్యాత్మిక విప్లవం**

**ప్రతియేట సమయాన పర్జన్య దేవుడు కరుణించి వానలు కురుయుగాక..**

**పాడిపంటలతో కూడి భూదేవత నిరతాన్నపూర్ణయై వరలుగాక.**








**మర్కూక్ జులై 14(మీడియా టు డే )**

గొప్ప సామాజిక చైతన్యం కలిగిన ఆధ్యాత్మిక క్షేత్రం శ్రీపాండురంగాశ్రమం ఆనాడే చాటిన లోకకల్యాణ శాంతిసౌభాగ్యమంత్రమిది. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో కాలంలో విశ్వనాథ గురుదేవులు ప్రవచించిన ఈ పంక్తుల ఆవశ్యకత ప్రతి ఒక్కరికీ తెలిసి వస్తోంది. శతాబ్దం క్రితం సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలో భావానంద భారతి స్వామి వారు నెలకొల్పిన శ్రీ పాండురంగ ఆశ్రమం భక్తజనుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపుతూ సనాతన ధర్మ పరిరక్షణకు అహరహం కృషి చేస్తూ నేడు 95 వ ఆశాడి ఉత్సవాల వైపు వడివడిగా అడుగులు వేస్తోంది.స్వామివారి నిర్దేశించిన నాదం సాదం సూక్తులు అక్కడి భగవద్గీత.నిరంతర భగవన్నామ సంకీర్తన నిర్విరామంగా అన్నదానం అక్కడి నిత్య కైంకర్యాలు.విష సర్పానికైనా హాని చేయకూడదన్నది స్వామివారి సిద్ధాంతం.ఇప్పటికీ రోజు రెండు మూడు సర్పాలు వచ్చినా వాటిని పట్టుకొని అడవిలో వదలడమే తప్ప ఎప్పుడూ చంపింది లేదు.ఇలా జీవ కారుణ్యానికి.. భక్త జీవుల ఉద్ధరణకు పెట్టింది పేరుగా నిలిచింది ఆశ్రమం.వచ్చిన భక్తులకు వారి ఆకలి తీరేలా కడుపునిండా భోజనం పెట్టడం.. మానసిక ఆందోళనలు చెరిగిపోయేలా మనసు నిండా భజనలతో భక్తిని నింపడం అక్కడి ప్రత్యేకత. జూలై 19 నుంచి ఉత్సవాలు. జులై 19 ఆదివారం కొండపాక మండలం అంకిరెడ్డి పల్లి గ్రామంలోని గాయత్రి ఆశ్రమం నుంచి భగవన్నామ శోభాయాత్రతో ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. జూలై 26 ఆదివారం వరకు వైభవంగా 95 వ ఆషాడీ ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఒకరోజు సీతారాముల కళ్యాణం మరొక రోజు భవాని రామలింగేశ్వర స్వామి అభిషేక కార్యక్రమాలు కుంకుమార్చనలు నిర్వహించనున్నారు.

**రాత్రోత్సవాలు ప్రత్యేకం**

జూలై 24 25 26వ తేదీల్లో జరిగే త్రి రాత్రి ఉత్సవాలు ఎంతో విశేషమైనవి. 24వ తేదీ శుక్రవారం అఖండ నామ సంకీర్తన ప్రారంభమై మూడు రోజులపాటు నిరంతరాయంగా కొనసాగుతుంది. శుక్రవారం స్వామి వారి అభిషేకం అర్చన విశేష కార్యక్రమాలు ఉంటాయి.శనివారం తొలి ఏకాదశి సందర్భంగా భక్తులు ఉపవాసం ఉండి స్వామి సేవలో పాల్గొంటారు. ఆరోజు నిరంతర సంగీత సాహిత్య ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగుతాయి. ఆదివారం ద్వాదశి మహా అన్నదాన కార్యక్రమం ఉంటుంది. భక్తులకు నిరంతర అన్న ప్రసాద వసతి కల్పిస్తారు.

**భక్తుల రాక భగవంతుడికెరుక**

ఆషాఢ శుద్ధ ఏకాదశి నాడు శ్రీపాండుంˇంగాౖ శమం భక్తులతో కిక్కిరిసి పోతుంది. శతాబ్దం కిందట శ్రీభావానంద భారతి స్వామి వారు నెలకొల్పిన రుక్మిణీపాండురంగ ఆలయ ంలో వైభవంగా జరిగే ఆషాఢి ఉత్సవాలకు ఊళ్లు దాటి, జిల్లాలు దాటి భక్తులు తరలివస్తారు. వచ్చినవారంతా తొలి ఏకాదశి రోజు ఉపవాసం ఉంటారు. భజనలు చేస్తూ, కీర్తనలు పాడుతూ రాత్రంతా జాగారం చేస్తారు. మర్నాడు ద్వాదశి రోజున తెల్లవారుజామునే స్నానాదికాలు ముగించుకొని అందరూ అన్నప్రసాదం కోసం వేచిఉంటారు. భక్తుల సంఖ్య వేలల్లో ఉంటుంది. అంతా క్రమశిక్షణగా కూర్చొని అన్న ప్రసాదం కోసం వేచిచూస్తారు. ముత్యాల్లాంటి అన్నం రుచికరమైన వేడివేడి సాంబారు. ఇదే ఆశాఢి ఉత్సవ ప్రత్యేక అన్నప్రసాదం. తిరుపతి లడ్డు అన్నవరం ప్రసాదంలా ఆశాడి సాంబారు కూడా ప్రత్యేక గుర్తింపును కలిగి ఉంది.ఎందరు వచ్చినా అందరికీ అన్నం అందుతుంది. ఎందుకు అందదూ.. అన్నప్రసాదం ఎంత వండాలో అక్కడ సాక్షాత్ పాండురంగడే నిర్ణయించడం విశేషం. ఏటా ఉత్సవాలు ప్రారంభం కాగానే స్వామి ముందు ధర్మచీటీలు వేస్తారు. అందులో ఎన్ని క్వింటాళ్లు వండాలని వస్తే సరిగ్గా అన్ని క్వింటాళ్లే వండుతారు. ఒక మెతుకు అటూ ఇటూ కాకుండా ఆ అన్నమే అందరికీ కడుపునిండా సరిపోతుంది. అన్నాన్ని పెద్ద రాశిగా పోసి పూజచేస్తారు. చాటలతో వడ్డించడం.. పేద పెద్ద తేడా లేకుండా సహపంక్తి భోజనం ఇక్కడి ప్రత్యేకత. ద్వాదశి రోజున అన్నదానం లో పాల్గొనాలని ఒక్క ముద్దైనా ప్రసాదాన్ని స్వీకరించాలని వేలాదిమంది భక్తుల సెంటిమెంట్.

**నామ ఉద్యమం**

లోకకల్యాణార్థం ఆశ్రమం సంకల్పించిన హరేరామనామ ప్రచారం దూసుకెళ్తోంది.శతాబ్దం క్రితం స్వామి వారు నెలకొల్పిన భక్తి ఉద్యమం ఆ తర్వాత విశ్వనాథ గురుదేవులు స్థాపించిన భగవత్ సేవా సమాజం నేడు మళ్లీ ఊరూవాడా ఉద్యమంలా ముందుకెళ్తోంది.వడివడిగా 100వ శాఖవైపు అడుగులు వేస్తోంది. ఇప్పటికే శతకోటి హరే రామ నామ జపయజ్ఞం పూర్తికాగా స్వార్థ త్రిశత కోటి మహా యజ్ఞం వైపు భక్తి ఉద్యమం అడుగులు వేస్తోంది. గురుదేవుల శతజయంతి సంవత్సరం భావానంద భారతి స్వామి వారి పూర్వాశ్రమ పుత్. పుత్రులు ఆశ్రమ సర్వాధ్యక్షులు మహాత్మ విశ్వనాథ గురుదేవుల శతజయంతి ఉత్సవాలు ఆషాడ మాసం వెళ్ళగానే శ్రావణమాసం నుంచి ప్రారంభం కానున్నాయి. తన అద్భుతమైన రచనలతో మార్గ నిర్దేశంతో భక్తులకు దారి చూపిన గొప్ప ఆధ్యాత్మికవేత్త విశ్వనాథ గురుదేవులు.సంవత్సరం అంతా ప్రతినెలా ఒక కార్యక్రమం నిర్వహించి శతజయంతి సమాపనోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆశ్రమ నిర్వాహకులు నిర్ణయించారు. గురుదేవుల శతజయంతి సంవత్సరం ముందు వస్తున్న ఈ ఆశాడి ఎంతో ప్రత్యేకమైనది.

# రాబోయేది తెలంగాణలో బిజెపి సర్కారే

## రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి

**మానకొండూరు మీడియా టుడే న్యూస్ జూలై 14.**

మానకొండూరు మండల కేంద్రంలోని పద్మావతి కళ్యాణ మండపంలో మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మండల కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించబడింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరచారి హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడం, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలు, రాబోయే పార్టీ కార్యక్రమాలు, శక్తి కేంద్రాలు, బూత్ కమిటీల బలోపేతం, ప్రజా సమస్యలపై పోరాట కార్యాచరణ తదితర అంశాలపై ఆయన సమగ్రంగా వివరించారు.ఈ సందర్భంగా మండలంలోని పార్టీ కార్యక్రమాలు, సంస్థాగత బలోపేతం, రాబోయే కార్యాచరణ, ప్రజా సమస్యలు మరియు ఇతర ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా చర్చించారు. పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బిజెపి జిల్లా దళిత మోర్చా అధ్యక్షులు రాపాక ప్రవీణ్,ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి అడిచర్ల రాజు ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు అప్పని తిరుపతి, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి మియపురం లక్ష్మణచారి, ప్రధాన కార్యదర్శులు శీలం కుమార్, బాషబోయిన ప్రదీప్ యాదవ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు అవుదారి విజయ



మండల మోర్చాల అధ్యక్షులు, మండల పదాధికారులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జులు, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిజ జేష్ట మాసశీ మంగళవారంతో కూడిన

# అమావాస్య తిథి సందర్భంగా గో దాణా వితరణ

**- శ్రీ స్తంభాద్రి సేవా సమితి ఖమ్మం**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

శ్రీ పరాభవ నామ సం. నిజ జేష్ట మాసం మంగళవారంతో కూడిన మంగళకరమైన బహుళ అమావాస్య తిథి సందర్భంగా శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో స్థానిక నగర పెద్దలు, దాల్ మిల్ యజమానులు, ఛాంబర్ వ్యాపారులు, రుక్మిణి సిల్క్స్ యాజమాన్యం, గోభక్తులు, మిత్రులు, సేవా సమితి సభ్యుల సహకారముతో రూ.70,000/–ల విలువ కలిగిన తవుడు, గోదాణా కు సంబంధించిన చున్నీ, బెల్లం, పచ్చిగడ్డి ను గొల్లగూడెం ఓం శ్రీకృష్ణ గోశాల వారికి రూ.57,000/–, టేకులపల్లి గోశాలకు రూ.10,000/–, 3వ పట్టణములోని వివిధ గోశాలల వారికి రూ. 3,000/–ల విలువ గలిగిన పచ్చిగడ్డిని దాతల పక్షనా వితరణ చేయడమైనది. ఈ అమావాస్య నాడు గో దాణా కు ధన - వస్తు రూపేణా సహకరించిన యావన్మంది దాతలకు, వారి కుటుంబ సభ్యులకు నడిచే ప్రత్యక్ష దైవం అయిన శ్రీగోమాతల అనుగ్రహం, ఆశిస్సులు కలుగవలెనని ఆయా గోశాలల యజమాన్యముల గోపూజలు చేసి కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలియచేసినారు.ఇట్టి గో సేవా కార్యక్రమం లో కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహారావు, సభ్యులు శ్రీ సూరినేటి మల్లేశం, దేవరశెట్టి రామారావు, పులిపాటి సంపత్, వంగవీటి నవీన్, కందిబండ రమేష్, సుంకర యల్లారావు, కటకం శ్రీను, బుర్రి చంద్రయ్య, మిట్టపల్లి ప్రభాకర్ రావు, కారంశెట్టి నాగేశ్వరావు, చల్లా రమేష్, పాయల నాగేశ్వర రావు, పర్వత నరేందర్, గీతా రాజు, మోతుకూరి భద్రయ్య, రవి, దొంగరి శివ కృష్ణ లతో పాటు దాతలు, యజమానులు తదితరులు గోసేవలో పాల్గోన్నారు.

# బీఆర్ఎస్ నేత వాసిరెడ్డి వెంకటేశ్వర్లుకు మాజీ ఎంపీ నామ పరామర్శ

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

ఏన్కూర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు వాసిరెడ్డి వెంకటేశ్వర్లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ



ఎంపీ నామ నాగేశ్వరరావు ఫోన్‌లో ఆయనను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి మరియు చికిత్స గురించి వివరాలు అడిగి తెలుసు కున్నారు. అలానే వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించడంతో పాటు, వెంకటేశ్వర్లు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని పార్టీ కార్యకలాపాల్లో మళ్లీ చురుకుగా పాల్గొనాలని నామ ఆకాంక్షించారు.

# ఓటు హక్కును కాపాడుకోవాలని శివాజీ యువజన మండలి విజ్ఞప్తి



**మీడియా టుడే, జూలై14/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మరియు గ్రామం మంగళవారం రోజు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద (సర్)ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో బీఎల్ఓలతో కలిసి ఇప్పటికీ ఎన్యూమరేషన్ ఫారమ్ నింపని ఓటర్ల వివరాలను సేకరించి, వారికి వ్యక్తిగతంగా సమాచారం అందించి, వెంటనే ఫారమ్ నింపి సమర్పించి తమ ఓటు హక్కును కాపాడుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది.ఇంకా ఎవరైనా ఎన్యూమరేషన్ ఫారమ్ నింపకుండా ఉంటే, ఆలస్యం చేయకుండా వెంటనే సంబంధిత బీఎల్‌ఓను సంప్రదించి ఫారమ్ నింపి సమర్పించాలని శివాజీ యువజన మండలి విజ్ఞప్తి చేసింది.ఈ కార్యక్రమంలో శివాజీ యువజన మండలి అధ్యక్షులు, గ్రామ ఉపసర్పంచ్ మజ్జిగ నరేశ్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్,యువజన మండలి సభ్యులు ఎండీ అజీమ్,సూరారం రాము,పాశం శేఖర్,ఎండీ షానూర్,తవిటి రాజు,పంజాల మధు,మల్ల క్రాంతి,గంగారాపు రాజు,నాతి వినయ్,కోరే హరీష్, ఉగ్గె ప్రమోద్,తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ వద్దిరాజును సత్కరించిన ఆలేరు మాజీ జడ్పీటీసీ బొట్ల పరమేశ్వర్

**మీడియా టుడే, జూలై14/ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలానికి చెందిన మాజీ జడ్పీటీసీ బొట్ల పరమేశ్వర్ మంగళవారం రోజు రాజ్యసభలో బీఆర్ఎస్ పక్ష నేతగా, పార్లమెంటరీ పార్టీ లీడర్ గా నియమితులైన వద్దిరాజు రవిచంద్రను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమిచ్చి కండువాతో సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# సర్ కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారంపై అవగాహన

## కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ బీజన బాలమణీ భాస్కర్, మండల గిర్ధవర్ భద్రయ్య

**మీడియా టుడే, జూలై14/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో 1వ వార్డు 190 బూత్ నందు సర్ కార్యక్రమంలొ భాగంగా రాష్ట్ర ప్రభుత్వవిప్, ఆలేరు శాసనసభ్యులు మరియు యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి అధ్యక్షులు బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు బూత్ లోని ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారంపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగ ఆలేరు మున్సిపాలిటీ చైర్పర్సన్ బీజని బాలమణి భాస్కర్ మరియు మండల గిర్ధవర్ భద్రయ్య,వార్డు కౌన్సిలర్ పాకాల మౌనిక హరీష్,9వ వార్డు కౌన్సిలర్ పస్తం ఆంజనేయులు మరియు కాంగ్రెస్ పార్టీ బిఎల్ఎ దొనకొండ లాస్య కృష్ణా మరియు బూత్ స్థాయి అధికారి మొరిగడి రమేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శరబ్ కృష్ణా, బద్రోదీన్,బాబా,కొంగ రాకేష్, మద్దెల భాను,బోట్ల రాజేష్, బొడ్డు తరుణ్,మణి,పాల్గొన్నారు.

# ఆల్బెండజోల్ మాత్రలతో నులి పురుగుల నివారణ

## -- కౌన్సిలర్ బి. ఎస్. సుధీర్



**మీడియా టుడే షాద్నగర్ జూలై 14**

షాద్‌నగర్ మున్సిపాలిటీ 8వ వార్డు ఆర్టీసీ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీజాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం షాద్‌నగర్ మున్సిపాలిటీ 8వ వార్డు ఆర్టీసీ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బి. ఎస్. సుధీర్ మరియు వైద్యాధికారి డాక్టర్ షేక్ ముస్తాకిమ్ అహ్మద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ షేక్ ముస్తాకిమ్ అహ్మద్ మాట్లాడుతూ, నులి పురుగుల ప్రభావం వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత, ఆందోళన, కడుపునొప్పి, వికారం, విరేచనాలు మరియు బరువు తగ్గడం వంటి సమస్యలు ఏర్పడతాయని తెలిపారు. నులి పురుగులు పిల్లల శారీరక మరియు మానసిక అభివృద్ధిని దెబ్బతీస్తాయని, వారి విషయ సంగ్రహణ శక్తి తగ్గి అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని పేర్కొన్నారు.అందువల్ల 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల ప్రతి బాలబాలిక తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వైద్య శాఖ సిబ్బంది రమాదేవి, కవిత, అరుంధతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. రజిత, మాధవాచారి, లక్ష్మీ దేవమ్మ, వనజ తదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవల్ ఏజెంట్ల (బీూాం)తో సమీక్ష సమావేశం నిర్వహించిన బీఆర్ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జి.వి. రామకృష్ణారావు.



**మానకొండూర్ మీడియా టుడే న్యూస్ జులై 14.**

ప్రస్తుతం కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ూ×=) కార్యక్రమం సందర్భంగా మానకొండూరు, తిమ్మాపూర్, గన్నేరువరం మండలాల బీఆర్ఎస్ బూత్ లెవల్ ఏజెంట్ల (బీూాం)తో సమీక్ష సమావేశం నిర్వహించిన బీఆర్ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జి.వి. రామకృష్ణారావు మరియు పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ పేరాల రవీందర్ రావు ఈ సమావేశాల్లో ూ×= కార్యక్రమం పురోగతిని సమీక్షించి, అర్హులైన ప్రతి ఓటరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా, ఎలాంటి పొరపాట్లు జరగకుండా దీూాం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓటరు నమోదు, సవరణల ప్రక్రియపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, రావుల రమేష్, గంప వెంకన్న, సీనియర్ నాయకులు రామంచ గోపాల్ రెడ్డి, శతరాజు యాదగిరి, కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, మాద్గుల రవీందర్ రెడ్డి లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రజా పాలనలో కనుమరుగవుతున్న ప్రజాస్వామ్యం




**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ 10,814 కోట్ల రూపాయలను విడుదల చేయాలని చలో సచివాలయానికి పిలుపునిచ్చిన పిడిఎసు యు ,ఏ ఐ ఎస్ ఎఫ్ ,ఎస్ ఎఫ్ ఐ వామపక్ష విద్యార్థి సంఘం నాయకులను అక్రమంగా అరెస్టు చేయడానికి ఖండించండి.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అక్రమంగా అరెస్టు చేసిన పిడిఎసు యు ,ఏ ఐ ఎస్ ఎఫ్ ,ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘ నాయకులను తక్షణమే విడుదల చేయాలి.తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలని ఈరోజు తెలంగాణ రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడించిన పిడిఎసు యు , ఏ ఐ ఎస్ ఎఫ్ , ఎస్ ఎఫ్ ఐ వామపక్ష విద్యార్థి సంఘ నాయకులను అక్రమంగా అరెస్టు చేయటాన్ని ఖండిస్తూ. పిడిఎసు యు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్నం చేసి అక్రమ అరెస్టులను ఖండించారు.. ఈ సందర్భంగా పిడిఎసు యు ఖమ్మం జిల్లాఅధ్యక్షుడుతిప్పారపు.లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన పేరుతోటి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మాటలు చెప్పి కాలాన్ని గడిపేస్తుందని విద్యారంగా సమస్యలను పట్టించుకోకుండా విద్యారంగాన్ని నీరుగారిస్తుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్లను విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుంది అని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యను పట్టించుకోని పరిస్థితికి కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన మారింది. ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్ర చట్టాన్ని అమలు చేయకుండా ప్రైవేటు విద్యను దగ్గర ఉండి ప్రోత్సహిస్తూ అనుమతులు లేకుండా పాఠశాలలను నడుపుకున్నా కూడా చూసి చూడనట్టు అధికారులు ప్రజా పాలనలో వివరిస్తున్నారు. సమస్యలతో సతమతమవుతున్న ప్రభుత్వ విద్యాసంస్థలను అస్సలు పట్టించుకోకుండా మాటలు చెప్పి కాలాన్ని గడిపేస్తుంది అని అన్నారు.. రాష్ట్రంలో విద్యారంగాన్ని ముందంచులో ఉంచుతానని హామీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలకే పరిమితం చేసి విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని వారు ఆవేదనని వ్యక్తం చేశారు. ఈరోజు ప్రజా పాలన పేరు తోటి తెలంగాణ రాష్ట్రంలో అప్రజా స్వామీకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివరిస్తూ ఈరోజు వామపక్ష విద్యార్థి సంఘాలు చలో సచివాలయం పిలుపునిస్తే ఎక్కడకక్కడ విద్యార్థి సంఘం నాయకులను నిర్బంధనం చేసి అక్రమంగా అరెస్టు చేస్తున్న పరిస్థితి తెలంగాణలో ఏర్పడుతుంది.. సమస్యలు పరిష్కరించండి అని అంటే విద్యార్థి సంఘం నాయకులను అక్రమంగా అరెస్టు చేయటాన్ని ఖండిస్తూ. ఖమ్మం నగరం నడిబొడ్డున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన పిడిఎసు యు ఖమ్మం జిల్లా కమిటీ. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి విద్యారంగ సమస్యని పరిష్కరించాలని ప్రైవేట్ విద్యావ్యవస్థను కాపాడాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు సాదిక్, సందీప్, స్టాలిన్, సుశాంత్, సిద్దు, వెంకటేష్, మనోజ్, రాకేష్, మణిదీప్ తో పాటు ఇతరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా ధ్యేయం

**ఉపముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క.**

**జిల్లాలో రూ.376.25 కోట్ల విలువైన విద్యుత్ ఉప కేంద్రాల ప్రారంభోత్సవాలు.**

**ఎర్రవల్లి వద్ద రూ.155 కోట్ల నిధులతో ఉప కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన.**




**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు జూలై 14**
నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా ధ్యేయంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉప కేంద్రాలను నిర్మిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వడ్డేపల్లి మండలం శాంతినగర్ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు చాపర్ లో వచ్చిన ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఇతర అతిధులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఎస్పీ శ్రీనివాసరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పుష్పగుచ్చాలు, మొక్కలతో స్వాగతం పలికి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. జులేకల్ గ్రామానికి రోడ్డు మార్గంలో చేరుకొని అలంపూర్ నియోజక వర్గంలోని జులేకల్, పచ్చర్ల, పుల్లూరు, మేడికొండ ప్రాంతాల్లో నిర్మించిన 33/11 కెవి ఉపకేంద్రాలను ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, మత్స్య, పశు సంవర్ధక, క్రీడల శాఖల మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు. అలాగే ఎర్రవల్లి మండల కేంద్రం వద్ద రూ.155 కోట్ల నిధులతో 220/132/33 కెవి ఉపకేంద్రం నిర్మాణానికి కూడా ఇక్కడే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు ట్రాన్స్ఫార్మర్లను పంపిణీ చేశారు. అనంతరం సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రసంగించారు. జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా మంగళవారం రూ.376.25 కోట్ల విలువైన విద్యుత్ ఉప కేంద్రాల ప్రారంభోత్సవాలు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ మల్లు రవి, ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, గొర్రెలు, మేకలు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ సరిత, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, ట్రాన్స్కో సీఎండి కృష్ణ భాస్కర్, టీజీ ఎస్పీడీసీఎల్ సిఎండి జితేష్ వి పాటిల్, సంస్థ డైరెక్టర్లు శివాజీ, నరసింహులు, రూరల్ జోన్ సీఈ బాలస్వామి, అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ ఇన్చార్జి ఎస్ఈ నాగరాజు, డిఈ రవి ప్రసాద్, ఇతర ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు, జిల్లా నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# పైల్వాన్ పురం టేకుల సోమవారం జిల్లా పరిషత్ పాఠశాలల ప్రహరి గోడలను నిర్మించాలి

**సిపిఎం మండల శాఖ డిమాండ్**





**మీడియా టుడే వలిగొండ జూలై : 14**
వలిగొండ మండల పరిధిలో నిపైల్వాన్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రహరీ గోడను వెంటనే నిర్మించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. మంగళవారం రోజు మండల పరిధిలో పైల్వాన్ పురం,టేకుల సోమారం, రెడ్ల రేపాక, గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి స్వామి మాట్లాడుతూ పైల్వాన్ పురం గ్రామంలో 2003 సంవత్సరంలో నిర్మాణం చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నేటికీ ప్రహరీ గోడను నిర్మించలేదని వెంటనే నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా టేకులసోమారం గ్రామంలో ఉన్నత పాఠశాల ప్రైమరీ పాఠశాలకు ప్రహరీ గోడ అసంపూర్తిగా ఉందని వెంటనే ప్రహరీ గోడ నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న నేటికీ యూనిఫామ్స్ ఇవ్వలేదని వెంటనే విద్యార్థులందరికీ యూనిఫామ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో రాత్రి సమయాల్లో ఆసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని ప్రభుత్వం సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి స్కూళ్ల పరిరక్షణ కోసం తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పైల్వాన్ పురం ప్రైమరీ పాఠశాలలో శిథిల వ్యవస్థకు చేరిన కోట బురుజును మరమ్మత్తులు చేయడమా లేక పూర్తిగా తొలగించడం వెంటనే చేయాలని విద్యార్థులకు ఎలాంటి నష్టం జరగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు చీరక శ్రీశైలం రెడ్డి, పహిల్వాన్ పురం టేకుల సోమారం గ్రామాలకు శాఖ కార్యదర్శులు బొడ్డుపల్లి బిక్షపతి, చేగూరి నగేష్, రేపాక ముత్యాలు, బందారపు ధనంజయ, వట్టిపల్లి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ఫారమ్స్ ప్రజలకు నింపిస్తున్న బిఆర్ఎస్, టిఆర్పీ రాజకీయ పార్టీల బిఎల్ఎలు

**కర్రె చంద్రశేఖర్,శిఖ రమేష్ గౌడ్**



**మీడియా టుడే, జూలై14/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ కార్యక్రమంలో భాగంగా బిఎల్ఓ లకు ఫారం నింపి ఇవ్వడం జరిగింది.గ్రామ ప్రజలను ఉద్దేశించి కర్రె చంద్రశేఖర్, శిఖ రమేష్ గౌడ్ మాట్లాడతూ ఎన్యుమరేషన్ ఫామ్ ఇవ్వకపోతే ఏమైతది ఏమి కాదు అని మా ఓట్లు ఎటు పోవు ఎవరు తీసివేస్తారు అని మేము ఇక్కడనే పుట్టినాము ఇక్కడనే పెరిగినాము అని ఇవ్వడం మరవద్దు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వారు తీసుకొచ్చిన ఈ ఎస్ఐర్ మ్యాపింగ్ విధానాన్ని దయచేసి ఎవరు కూడా నిర్లక్ష్యం చేయవద్దు చాలా మందికి అవగాహన లేక నిర్లక్ష్యం చేస్తూన్నారు. దీన్ని పటిష్టంగా తీసుకోవాలని కోరుచున్నాము. అదేవిధంగా ప్రతి ఒక్కరూ మీరు పుట్టిన స్థలంలో లేరు ఎన్నో ఏళ్లుగా కిరాయికి ఉండి సొంత ఇండ్లు ఉండి కూడా హైదరాబాద్ కు బొంబాయికి వలస వెళ్ళరు. దయచేసి దీనిపై శ్రద్ధ పెట్టండి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించండి ఎస్ఐర్ ని లైట్ గా తీసుకోకండి మీ ఓటర్ ఐడిని ఈసిఐ.కామ్ ద్వారా మీ స్లిప్పు ఎక్కడ ఉందో మీ ఓటర్ ఐడి ఎక్కడ ఉందో తెలుసుకొని అక్కడి నుండి ఎస్ఐర్ ఫారం తెచ్చుకోండి దాన్ని నింపి తిరిగి బిఎల్ఓ లకి ఇస్తే మీ ఓటు భద్రంగా ఉంటుంది.ఈ ఎస్ఐర్ ఫారం ఆన్లైన్ లో కూడా నింపవచ్చు లేకపోతే భారతదేశ చట్ట ప్రకారం స్వదేశీయులగా కాకుండా విదేశీయులు లాగా బతకాల్సి వస్తుంది కాబట్టి భారత పౌరుడిగా మనం ఉండాలంటే ఇక్కడ నిలవాలంటే మీరు ఎస్ఐర్ మ్యాపింగ్ తప్పకుండా చేసుకోండి. మీకు ఇచ్చే ఓటర్ ఫామ్ లో ప్రతిదీ భర్తీ చేయండి తప్పులు చేయకండి తప్పుగా రాయకండి మీ ఓటును కోల్పోకండి . ఈ కార్యక్రమంలో బి ఎల్ వో లు జీడిమడ్ల మంజుల, ఒగ్గు సిద్ధమ్మ , పల్లెపాటి అరుణ, గ్రామ ఓటర్లు మోటే శేఖర్, చెక్క వెంకటేశం, కళ్లెం రాము, బరిగే బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన తహసీల్దార్ శ్రీనివాస్

**పోలింగ్ కేంద్రాల్లో ప్రక్రియను పరిశీలించిన తహసీల్దార్ శ్రీనివాస్**



**చిన్నంబావి. మీడియా టుడే న్యూస్ జూలై 14**
ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అర్హులైన ప్రతి ఓటరు వివరాలను ఖచ్చితంగా డిజిటలైజ్ చేయాలని చిన్నంబావి తహసీల్దార్ కే. శ్రీనివాస్ సూచించారు. మంగళవారం మండలంలోని వెలగొండ, భీమ్లు తండా, మియాపూర్, బెక్కెం గ్రామాల పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఓటరు వివరాల నమోదులో నిర్లక్ష్యానికి ఆస్కారం లేకుండా, ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించి యుద్ధప్రాతిపదికన డిజిటలైజేషన్ పూర్తి చేయాలని బీఎల్వోలు, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో మండల గిర్దావర్,కురుమూర్తి సూపర్ వైజర్లు, జీపీఓలు, బీఎల్వోలు పాల్గొన్నారు.

# మరోసారి సమావేశం నిర్వహించాలని మెజారిటీ వార్డు సభ్యుల వినతి



**సంగారెడ్డి జిల్లా మీడియా టుడే బ్యూరో , మీడియా టుడే, జూలై 14.**
గుమ్మడిదల మున్సిపాలిటీలో ఈ నెల 10న నిర్వహించిన సర్వసభ సమావేశాన్ని మరోసారి నిర్వహించాలని మెజారిటీ వార్డు సభ్యులు మున్సిపల్ కమిషనర్ దశరథకు వినతిపత్రం సమర్పించారు. పూర్తి మెజారిటీ సభ్యులు హాజరుకాకుండానే కేవలం మూడో వంతు సభ్యులతో పలు తీర్మానాలు ఆమోదించడం నిబంధనలకు విరుద్ధమని వారు పేర్కొన్నారు.సర్వసభలో ఆమోదించిన తీర్మానాల పూర్తి వివరాలను అన్ని వార్డు సభ్యులకు తెలియజేయాలని, నిబంధనల మేరకు అందరికీ సమాచారం ఇచ్చి మెజారిటీ సభ్యుల సమక్షంలో మరోసారి సమావేశాన్ని నిర్వహించాలని కోరారు. ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై అన్ని సభ్యులకు అభిప్రాయాలు వెల్లడించే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.వినతిపత్రం సమర్పించిన వారిలో కౌన్సిలర్లు నరేందర్రెడ్డి, రాజశేఖర్, మురళి, చక్రపాణి, రాజిరెడ్డి, సంజీవరెడ్డి, జైపాల్రెడ్డి, కిషన్, విజయలక్ష్మి, సోనీ, వరలక్ష్మి, నిర్మల తదితరులు ఉన్నారు.

# కేసీఆర్పై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు దుర్మార్గం

**బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మొర్రి రాజుయాదవ్ ఆగ్రహం**



**జేడీ మల్లంపల్లి జులై 14, (మీడియా టుడే )**
ప్రాణాలను సైతం పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా, ఉచిత కరెంటు, రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలతో వ్యవసాయాన్ని పండుగలా మార్చిన మహోన్నత నాయకుడు కేసీఆర్ అని, అలాంటి నాయకుడిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అత్యంత దుర్మార్గమైనవని బీఆర్ఎస్ మల్లంపల్లి మండల యూత్ అధ్యక్షుడు మొర్రి రాజుయాదవ్ తీవ్రంగా ఖండించారు. చంద్రబాబు కోసం తెలంగాణ రైతులను బలిపెట్టకుండా పంటలకు నీళ్లివ్వాలని తాము డిమాండ్ చేస్తే, సమాధానం చెప్పలేక కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులను కోసి పంటలపై రక్తం చల్లుతామనడం రేవంత్ రెడ్డి అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. రైతుల ప్రయోజనాల కోసం కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుల రక్తమే కాదు, బీఆర్ఎస్ కార్యకర్తలు, రైతులంతా రక్తం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీళ్లిస్తే తమ ఆరోపణలు అబద్ధాలని తేలిపోతాయనే భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నీళ్లు ఇవ్వడం లేదని, రిటైర్డ్ ఇంజనీర్ల సలహాలను సైతం పెడచెవిన పెడుతోందని ఆయన ఆరోపించారు. రాజకీయాల కోసం రైతులను బలిచేయవద్దని హితవు పలికిన రాజుయాదవ్, రానున్న రోజుల్లో రైతులే ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు ఎండి పాషా, ఎస్సీ సెల్ నాయకుడు కట్ల గణపతి, యువజన విభాగం నాయకుడు కుక్కల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# వరి సాగుతో ఆదర్శంగా నిలుస్తున్న జకారం సర్పంచ్ దంపతులు



**ములుగు రూరల్, జులై 14(మీడియా టుడే న్యూస్ )**
జకారం మాజీ సర్పంచ్ దాసరి రమేష్, ప్రస్తుత సర్పంచ్ సమత దంపతులు గ్రామానికి ఆదర్శంగా నిలిచారు. సర్పంచ్గా గ్రామ అభివృద్ధికి ప్రభుత్వ నిధులు సరిపోకపోయినా, ఎదురవుతున్న ఆర్థిక సవాళ్లను ధైర్యంగా స్వీకరిస్తూ ముందుకు సాగుతున్నారు. ఒకవైపు ప్రజాసేవ చేస్తూనే, మరోవైపు కుటుంబ పోషణ కోసం, గ్రామ ప్రగతి కోసం తమకున్న సొంత భూమిలో వరి సాగు చేయడంతో పాటు, బయట పొలం పనులకు కూలి పనులకు కూడా వెళ్తూ అందరికీ స్ఫూర్తినిస్తున్నారు. పదవుల్లో ఉన్నా ఎంతో ఒదిగి ఉంటూ, శ్రమను నమ్ముకుని అటు వ్యవసాయాన్ని, ఇటు గ్రామ పరిపాలనను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్న ఈ దంపతుల కష్టాన్ని జకారం ప్రజలు కొనియాడుతున్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలనకార్యక్రమం

**మున్సిపల్ చైర్మన్ - కొనతం. వెంకట్ రెడ్డి**




**నేరేడుచర్ల మండల మీడియా టుడే, రిపోర్టర్:**
జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మున్సిపల్ చైర్మన్ ప్రారంభోత్సవం చేశారు. ఇట్టి కార్యక్రమమునకు మున్సిపల్ కమిషనర్ నాగరాజు కౌన్సిలర్ ఇంజమూరి. శ్రీకాంత్, వై.లక్ష్మి, తాళ్ల సురేష్ రెడ్డి, తిరపతి రావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు. వైద్యాధికారి డా.. పున్న నాగిని విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి మరియు నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్ర ల ఉపయోగశీ గురించి అవగాహన కల్పించి ఆల్బెండజోల్ టాబ్లెట్ వేయడం జరిగినది. అదే విధంగా 1- 2స శీ.ల పిల్లలు 1/2 టాబ్లెట్ వేసుకోవాలని,2- 3స శీ. ల పిల్లలు1 టాబ్లెట్ వేసుకోవాలని3- 19స శీ. ల పిల్లలు1 టాబ్లెట్ నమిలి మింగాలిని తెలియజేస్తూ, ఈరోజు స్కూలుకి రాని పిల్లలకు 20- 07- 2026 న మ్యాప్ అప్పు డే రోజున వేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ బట్టు మధు, సి హెచ్ ఓ సల్వాది శ్రీనివాస్ సూపర్ వైజర్ కె. ధనమ్మ, హెల్త్ అసిస్టెంట్స్ జి. ఎం నరసయ్య, జి. సునీత, ఎం పి హెచ్ ఏ వి. గురువమ్మ, కే. రాజ్యం తదితరులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నమాత్ పల్లికి బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మీడియా టుడే యాదాద్రి భువనగిరి జూలై 14**
యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి పట్టణంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని నమాత్ పల్లికి బస్సు సౌకర్యం కల్పించాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లంల జంగయ్య యాదవ్ గ్రామశాఖ అధ్యక్షుడు మట్ట బాలకృష్ణ గౌడ్ టేకుల సోమవారం స్కూలు హెడ్మాస్టర్ మరియు పేరెంట్స్ కలవడం జరిగింది.ఎమ్మెల్యే కుంభం సానుకూలంగా స్పందిస్తూ వెంటనే డిఎంతో మాట్లాడడం జరిగింది.సోమవారం రోజు వరకు బస్సు పంపిస్తానని డిఎం చెప్పడం జరిగింది, కావున గ్రామానికి బస్సుఏర్పాటుచేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి హెడ్మాస్టర్,పేరెంట్స్, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## మారడుగు గ్రామంలో ముమ్మరంగా కొనసాగుతున్న ఓటర్ ఎన్యుమరేషన్ ప్రక్రియ



**మీడియా టుడే నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జూలై 14):**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు మంగళవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదర మండలం మారడుగు గ్రామంలో ఓటర్ ఎన్యుమరేషన్ (ఎస్.ఐ.ఆర్.) చురుగ్గా కొనసాగుతుంది మారడుగు గ్రామ సర్పంచ్ హన్మ నాయక్ ఆధ్వర్యంలో. గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శేఖర్. ఉప సర్పంచ్ అలీమ్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్ గౌడ్, మండల మైనార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గఫ్ఫార్ మరియు. పంచాయతీ సెక్రటరీ జబ్బర్ లాల్, బి ఎల్ ఓ భారతి పాల్గొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎస్.ఐ.ఆర్. దరఖాస్తులను స్వయంగా నింపించి, అవసరమైన వివరాలను అందిస్తూ వారికి సహాయ సహకారాలు అందిస్తున్నారు.

## బదిలీపై వెళ్లిన ఎస్పీసిసి బాలరాజుని శాలువాతో సత్కరించిన జిల్లా ఎస్పీ



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 14):**
గత తొమ్మిది సంవత్సరాలుగా 2017 నుండి నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ టు సిసి గా ఉన్న బాలరాజు బదిలీపై మహబూబ్నగర్ కి వెళ్ళినందుకుగాను మంగళవారం జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ సిసి బాలరాజుని శాలువాతోటి సత్కరించి వారు చేసిన సేవలను కొనియాడారు.ఇకముందు కూడా మంచి విధులు నిర్వహించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు.అలాగే అప్రిసియేషన్ సర్టిఫికెట్ ఇచ్చి ప్రశంసించారు. ఇకనుండి తదుపరి సీసీ గా జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న రాహుల్ ని ఎస్పీసిసిగా నియమించినట్టు జిల్లా ఎస్పీ తెలిపారు,

## ప్రభుత్వ వైద్య సేవల నాణ్యతకు నిదర్శనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



**నేరేడుచర్ల మండల మీడియా టుడే, రిపోర్టర్:**
ప్రభుత్వ వైద్య సేవలపై మరోసారి విశ్వాసం పెరిగింది. కోమటికుంట గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీమతి ఎం. నాగలక్ష్మి, భర్త శ్రీ రవి, నేరేడుచర్ల ప్రభుత్వ ఆసుపత్రిని ప్రసవం కోసం ఎంపిక చేసుకుని, 3.0 కిలోల బరువున్న ఆరోగ్యవంతమైన పండంటి మగబిడ్డకు సాధారణ ప్రసవం ద్వారా జన్మనిచ్చారు.ప్రభుత్వ ఆసుపత్రిపై విశ్వాసంతో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు సైతం ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవడం ప్రజలకు ఆదర్శంగా నిలుస్తోందని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. తల్లి, శిశువు ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలిపారు.్యలు డా. పున్న నాగిని, స్టాఫ్ నర్సులు ఉదయ శ్రీ, మీనా అంజలి, ాచీవీ విజయసుశీల , ఆశా కార్యకర్త స్వప్న లు మరియు ఇతర ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో నిర్వహించారు. ప్రసవానంతరం తల్లికి, శిశువుకు అవసరమైన వైద్య సంరక్షణను అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్య సిబ్బంది మాట్లాడుతూ, "ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన ప్రసూతి సేవలు, అనుభవజ్ఞులైన వైద్య బృందం, ఆధునిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. ప్రతి గర్భిణి స్త్రీ ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవం చేయించుకుని ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలి" అని సూచించారు. వైద్య సిబ్బందిపై ఉన్న నమ్మకంతో ఆసుపత్రిలో సాధారణ ప్రసవం అయిన కోమటికుంట గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీమతి నాగలక్ష్మి గత నెల జూన్ 24 న సీజన్ వ్యాధుల పట్ల అవగాహన కొరకు ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచి, కార్యదర్శి ల సమావేశంలో వైద్యాధికారి డాక్టర్ పున్నా నాగిని మాటలకు ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెరిగి ఆసుపత్రిలో సాధారణ ప్రసవానికి వచ్చిన గ్రామపంచాయతీ కార్యదర్శి.. ఆ రోజు నుండి నిత్యం నేరేడుచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకుంటూ ఈరోజు పురిటి నొప్పులతో మధ్యాహ్నం12.00 గంటలకు ఆసుపత్రికి వచ్చారు వెంటనే స్పందించిన డాక్టర్ వారి బృందం ఉదయశ్రీ, విజయ, సుశీల, అంజమ్మ, ఆశా కార్యకర్త స్వప్న అందరూ కలిసి ఆమెకు కావలసిన అన్ని రకాల వైద్య పరీక్షలు అందించి 1.35 నిమిషల సమయంలో సురక్షిత, సాధారణ ప్రవాసం చేసి మూడు కిలోల పండంటి మగ బిడ్డకు పురుడు పోశారు. తల్లి బిడ్డ ఆరోగ్యం ఉన్నారని వైద్య అధికారి తెలియజేశారు.

## అన్నదాన సేవలో మరో మైలురాయి.. 51 నెలలు పూర్తి




**జగదేవ్‌పూర్, జూలై 14 (మీడియా టుడే):**
జగదేవ్‌పూర్ మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, అమావాస్య అన్నదాన సేవ సమితి నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం సభ్యులు మాట్లాడుతూ, ప్రతి అమావాస్య రోజున నిర్వహిస్తున్న ఈ సేవా కార్యక్రమం విజయవంతంగా 51 నెలలు పూర్తి చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. సమాజ సేవే లక్ష్యంగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిరాటంకంగా కొనసాగిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, అమావాస్య అన్నదాన సేవ సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు కేసీ ఆర్

### రైతుల ప్రయోజనాల కోసం అవసరమైతే బీఆర్ఎస్ శ్రేణులు రక్తం ఇవ్వడానికి కూడా సిద్ధమే

### ముఖ్యమంత్రి రాజకీయాలకు రైతులను బలిచేయొద్దు: బీఆర్ఎస్ మల్లంపల్లి మండల యువజన అధ్యక్షుడు మొర్రి రాజు యాదవ్



**ములుగు జిల్లా,మల్లంపల్లి : జులై 14 ( మీడియా టుడే )**
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి కోట్లాది ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మహానేత కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం అత్యంత దురదృష్టకరమని, దీనిని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని మల్లంపల్లి మండల యువజన అధ్యక్షుడు మొర్రి రాజు యాదవ్ అన్నారు.రైతుల పంటలకు సాగునీరు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తే, దానికి సమాధానం చెప్పకుండా కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన విమర్శించారు. రైతుల కోసం అవసరమైతే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులే కాదు, బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రతి కార్యకర్త, ప్రతి రైతు కూడా తమ రక్తాన్ని ఇవ్వడానికి సిద్ధంగా ఉంటారని స్పష్టం చేశారు.తెలంగాణ ఉద్యమం ఎన్నో త్యాగాల ఫలితంగా సాధ్యమైందని, వేలాది మంది ఉద్యమకారుల త్యాగాలకు ప్రతీకగా నిలిచిన కేసీఆర్‌ను అవమానించేలా మాట్లాడటం తెలంగాణ సమాజం ఎప్పటికీ అంగీకరించదన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కేసీఆర్ నిరంతరం పోరాడారని, స్వరాష్ట్ర సాధన కోసం ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నారని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రైతుని రాజుగా చేయాలనే సంకల్పంతో కేసీఆర్ ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు బీమా, మిషన్ కాకతీయ, కాళేశ్వరం వంటి పథకాల ద్వారా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసిందన్నారు. ఒకప్పుడు నష్టాల పాలైన వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతులో ఆత్మవిశ్వాసం నింపిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు.ప్రస్తుతం రైతులకు పెట్టుబడి సాయం చేస్తున్నామని చెప్పుకుంటున్న ప్రభుత్వం, రైతు పెట్టుబడి సాయం అనే భావనను తెలంగాణలో అమలు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని గుర్తుంచుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమం విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చూపిన చిత్తశుద్ధి ప్రస్తుత ప్రభుత్వంలో కనిపించడం లేదని విమర్శించారు.కాళేశ్వరం ప్రాజెక్టుపై రిటైర్డ్ ఇంజినీర్లు ఇస్తున్న సాంకేతిక సూచనలు, సలహాలను కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రైతులకు సాగునీరు అందించి పంటలను కాపాడాల్సిన సమయంలో రాజకీయ కక్షసాధింపులకు ప్రాధాన్యం ఇవ్వడం బాధాకరమన్నారు. ఎక్కడ నీళ్లు విడుదల చేస్తే కాళేశ్వరం ప్రాజెక్టుపై చేసిన ఆరోపణలు అబద్ధమని ప్రజలకు అర్థమవుతుందనే ఉద్దేశంతోనే ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు .రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను బలిచేయకుండా వెంటనే సాగునీరు విడుదల చేసి పంటలను కాపాడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. రైతుల సమస్యలను విస్మరిస్తూ రాజకీయాలు చేస్తే రానున్న రోజుల్లో రైతులే ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యుడు ఎండీ పాషా, ఎస్సీ సెల్ నాయకుడు కట్ల గణపతి, యువజన విభాగం నాయకుడు కుక్కల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

### అలంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం జులేకల్ గ్రామంలో

# ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు జూలై 14**
గత ప్రభుత్వం 8,21,000 కోట్ల అప్పులు పెట్టి రాష్ట్రాన్ని అప్పగించింది. కేవలం రెండున్నర ఏళ్లలోనే రూ. 2,08,000 కోట్ల అప్పులకు వడ్డీ, అసలు కట్టాం.ధనిక రాష్ట్రంగా అప్పగిస్తే.. గత పాలకులు రాష్ట్రాన్ని దోపిడీ చేశారు తప్ప ప్రజలకు ఏమీ చేయలేదు.ఆర్థిక ఇబ్బందులున్నా షాదీముబారక్, కల్యాణ లక్ష్మి పథకాలను బంద్ చేయకుండా కొన సాగిస్తున్నాం.ప్రతి నెలా ఉద్యోగులకు క్రమంతప్పకుండా జీతాలు ఇస్తున్న ప్రభుత్వం.రైతులకు పంపు సెట్ల ఉచిత కరెంట్ సొమ్మును ప్రతి నెలా ప్రభుత్వమే చెల్లిస్తోంది. గృహ వినియోగ దారులకు ప్రతి నెలా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం కోసం ఆర్టీసీకి రూ. 12,000 కోట్లు చెల్లించిన ప్రభుత్వం.ఉచిత సన్నబియ్యం పంపిణీరాష్ట్రంలోని కోటి 6 లక్షల కుటుంబాలకు ఉచితంగా 6 కేజీల చొప్పున సన్నబియ్యం పంపిణీ.దేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం అమలు చేస్తున్నామన్నారుపేద ప్రజల వైద్యం కోసం ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు పాలు, రాగిజావ ఇచ్చే కొత్త పథకం ప్రారంభిస్తున్నామన్నారు దాదాపు 27 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చేలా నూతన అల్పాహార పథకం రూపకల్పన చేస్తున్నామన్నారు ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో రాష్ట్రంలో వంద (100) ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు.ఒక్కో స్కూలుకు రూ. 200 కోట్లతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ విద్యార్థుల కోసం సరికొత్త విద్యా వ్యవస్థ. హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలు 200 శాతం పెంపు.రాష్ట్రంలో అదనంగా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు. ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున మొత్తం రూ. 22,500 కోట్లతో ఇళ్ల నిర్మాణం.ఇందిరమ్మ భీమా పథకం రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల 'ఇందిరమ్మ భీమా' పథకం ప్రకటన.. కులమతాలు, ధనిక పేద తేడాల్లేకుండా రాష్ట్రంలో పుట్టిన ప్రతి కుటుంబానికి వర్తించేలా ఇందిరమ్మ భీమా.నవంబర్ లో ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా 'ఇందిరమ్మ భీమా' పథకం ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు రాష్ట్రంలో ఉన్న నిధుల్ని, వనరుల్ని అన్నిటిని కూడా దోపిడి చేసి 10 సంవత్సరాలు నిట్ట నిలువునా దోపిడి చేసి మనందరినీ తాకట్టు పెట్టి పోయినటువంటి వాళ్ళు మళ్ళీ తిరిగి ఈ మధ్య బజార్ కి వచ్చి మాట్లాడుతున్నారు, మళ్ళీ వస్తున్నాం మళ్ళీ వస్తున్నాం' అని. దేనికయ్యా మీరు వచ్చేది? దేని కోసం వస్తారు? పేదలకు ఇచ్చేటువంటి 200 యూనిట్ల కరెంటు కట్, అన్ని కుటుంబాలకి ఇచ్చేటువంటి సన్న బియ్యాన్ని, ఇందిరమ్మ భీమా పథకం, కట్ చేయడానికి వస్తారా? 100 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ బంద్ చేయడానికి వస్తారా? అని ప్రతిపక్ష పార్టీని ప్రశ్నించారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి మహిళలందరికీ ఉచితంగా ఆర్టీసీ బస్సులో తిరిగేటువంటి ప్రయాణాన్ని కట్ చేయడానికి వస్తారా ?పాలమూరు రంగారెడ్డికి సంబంధించినటువంటి ప్రాజెక్టుని మొదలుపెట్టి కంప్లీట్ చేయబోయే దానికి అడ్డం



పడటానికా మహిళలందరికీ సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు బ్యాంక్ లింకేజ్ తో వడ్డీ లేని రుణాలు ఇచ్చేటువంటి కార్యక్రమాన్ని తిరిగి ప్రవేశపెడితే... ఇవాళ కేవలం రెండున్నర సంవత్సరాలలో 76 వేల కోట్ల రూపాయలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలు బ్యాంకుల కింద ఇప్పించాం, వాటిని బంద్ చేయడానికి వస్తారా? ఏం బంద్ చేయడానికి వస్తారు?మల్లమ్మ కుంటకు సంబంధించి ఆ రిజర్వాయర్ నింపుకోవడానికి కావలసినటువంటి 573 ఎకరాలకు సంబంధించి నటువంటి ల్యాండ్ ఎక్విజిషన్ నిధులు సాధ్యమైనంత త్వరితగతిన జిల్లా కలెక్టర్ తో మాట్లాడి, అందరి కన్సెంట్ తో త్వరితగతిన పూర్తి చేసే ఏర్పాటు చేయండి అని చెప్పి రాష్ట్ర ముఖ్యమంత్రి నాకు కూడా, ఆర్థిక శాఖా మంత్రిగా ఉన్న నాకు కూడా చెప్పడం జరిగింది అన్నారు ల్యాండ్ ఎక్విజిషన్ పూర్తి చేయడమే కాదు, దాదాపు 87,500 ఎకరాలకి పారేటువంటి నీళ్లు పారించడానికి ఈ కలెక్టర్ కి ఈరోజే ఆదేశాలు ఇస్తాం అని అన్నారు

# ముత్తంగిలో అక్రమ నల్లమట్టి దందా

**అనుమతులు ఒకచోట.. తవ్వకాలు మరోచోట- ప్రభుత్వ భూముల్లో యథేచ్ఛగా మట్టి తవ్వకాలు**

**రోజూ వందలాది టిప్పర్లతో తరలింపు- కోట్ల రూపాయల అక్రమ వ్యాపారంపై ఆరోపణలు**

**అధికారుల మౌనం వెనుక రాజకీయ అండదండలా**



**సంగారెడ్డి జిల్లా,మీడియా టుడే బ్యూరో, జూలై 14.**
సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరువు మండలం ముత్తంగి పరిసర ప్రాంతాల్లో నల్లమట్టి అక్రమ తవ్వకాల దందా యథేచ్ఛగా సాగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతులు పొందిన ప్రాంతాలకు భిన్నంగా ప్రభుత్వ భూములు, ఇరిగేషన్ శాఖ పరిధిలోని భూములు, చెరువుల ఫుల్‌ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్) ప్రాంతాలు, వ్యవసాయ భూములను లక్ష్యంగా చేసుకుని భారీ యంత్రాలతో మట్టి తవ్వుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. రోజుకు వందలాది టిప్పర్ల తో మట్టిని హైదరాబాద్‌తో పాటు పఠాన్ చెరువు పరిసర ప్రాంతాలకు తరలిస్తూ కోట్ల రూపాయల వ్యాపారం సాగిస్తున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.భారీ ఎక్స్‌కవేటర్లు, జేసీబీలు, డంపర్లతో రాత్రింబవళ్లు తవ్వకాలు కొనసాగుతున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. దీంతో పంట పొలాలు దెబ్బతినడమే కాకుండా భూగర్భ జలాలు, పర్యావరణంపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,అనుమతులు వేరే.. తవ్వకాలు వేరేమైనింగ్ శాఖ నుంచి పరిమిత స్థాయిలో అనుమతులు పొందిన కొందరు నిర్వాహకులు, ఆ అనుమతులను అడ్డంగా పెట్టుకుని ఇతర ప్రాంతాల్లో కూడా యథేచ్ఛగా తవ్వకాలు జరుపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అనుమతుల్లో పేర్కొన్న పరిమాణాన్ని మించి వేల క్యూబిక్ మీటర్ల మట్టిని తరలిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. జీపీఎస్, ఈ-రవాణా వ్యవస్థలను కూడా దుర్వినియోగం చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి,కోట్ల రూపాయల వ్యాపారంఒక్కో టిప్పర్‌కు 15వేల రూపాయల చొప్పున మట్టి విక్రయిస్తూ ప్రతిరోజూ కోట్ల రూపాయల లావాదేవీలు జరుగుతున్నాయని సమాచారం. ఈ దందాలో కొందరు రాజకీయ నాయకులు, మధ్యవర్తులు, కాంట్రాక్టర్ల ప్రమేయం ఉందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అక్రమంగా సంపాదించిన డబ్బు చేతులు మారుతోందని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

**మామూళ్ల మత్తులో నిర్లక్ష్యమా..?**
ఇంత పెద్ద ఎత్తున తవ్వకాలు జరుగుతున్నా మైనింగ్, రెవెన్యూ, ఇరిగేషన్, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. కొందరు అధికారులు మామూళ్లకు అవాటుపడి అక్రమాలను పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.అక్రమ తవ్వకాల వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోతాయని, వర్షాకాలంలో చెరువులు దెబ్బతింటాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై టిప్పర్ల రాకపోకలతో ప్రమాదాలు పెరుగుతున్నాయని, గ్రామాల్లో దుమ్ము కాలుష్యం అధికమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు,సమగ్ర విచారణకు డిమాండ్,ముత్తంగి ప్రాంతంలో జరుగుతున్న తవ్వకాలపై జిల్లా కలెక్టర్, మైనింగ్ శాఖ ఉన్నతాధికారులు, విజిలెన్స్ అధికారులు సంయుక్తంగా విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని వసూలు చేయాలని కోరుతున్నారు.

# కార్తులు గడిచిపోతున్నాయి జాడలేని వర్షం

### రైతన్నల గుండెల్లో దిగులు.. ఎండలకు విలవిల్లాడుతున్న పంటలు

**జగదేవ్‌పూర్, జూలై 13 (మీడియా టుడే):**
కార్తులు గడిచిపోతున్నా వర్షం జాడ కనిపించకపోవడంతో రైతన్నల గుండెల్లో దిగులు నెలకొంది. మండల వ్యాప్తంగా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉంది. ఖరీఫ్ ప్రారంభంలో కురిసిన చిరుజల్లులతో పత్తి, మొక్కజొన్న, కందుల పంటలను సాగు చేసిన రైతులు, ఆ తర్వాత వరుణుడు ముఖం చాటేయడంతో పంటలను కాపాడుకోవడం కష్టంగా మారింది.ప్రస్తుతం పంటలు ప్రారంభ ఎదుగుదల దశలో ఉండగా భూమిలో తేమ పూర్తిగా తగ్గిపోయింది. ఎండల తీవ్రతతో పత్తి మొక్కలు వాడిపోతుండగా, మొక్కజొన్న, కందుల పంటల ఎదుగుదల కూడా మందగించింది. కొన్ని చోట్ల మొక్కలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది. బోరుబావుల్లో నీటి మట్టం గణనీయంగా పడిపోవడంతో ఉన్న నీరు నారు మడ్ల సాగుకే పరిమితమవుతోంది. దీంతో ప్రత్యామ్నాయ సాగునీటి అవకాశాలు లేక రైతులు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు.భూమి దున్నకం, విత్తనాలు , కూలీల ఖర్చులతో కలిపి ఎకరాకు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతులు వర్షాభావంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఇప్పటికే చేసిన పెట్టుబడి వృథా అవుతుందనే ఆందోళన వారిని వెంటాడుతోంది.ప్రస్తుతం మండలంలోని పలు గ్రామాల్లో




ఇదే పరిస్థితి నెలకొనడంతో రైతాంగంలో తీవ్ర ఆందోళన నెలకొంది.

మీడియా టుడే

బుధవారం, జూలై 15, 2026

# విద్యుత్ శాఖ ఎస్ఈ గా బాధ్యతలు స్వీకరించిన అమరబోయిన శ్రీనివాస్

**- విద్యుత్ బిసి నాయకుల మర్యాదపూర్వక కలయిక**



మిర్యాలగూడ, జులై 14 (మీడియా టుడే):

నల్గొండ విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ గా అమరబోయిన శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. విద్యుత్ బిసి రాష్ట్ర నాయకులు మారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిసి సంఘ రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు ఎస్ఈ ని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఈ అమరబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగులు, సిబ్బంది రైతులకు, వినియోగదారులకు అందుబాటులో ఉండాలని సూచించారు. విద్యుత్ సమస్యలపై వెంటనే స్పందించి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని, విద్యుత్ అంతరాయాలను తగ్గించాలని అన్నారు. ప్రజలకు, పశువులకు, విద్యుత్ శాఖ కార్మికులకు ప్రమాదాలు జరగకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ బిసి సంఘ అధ్యక్షుడు, గంజి వెంకన్న, కార్యదర్శి ఊటుకూరి గిరి, లైజాన్ ఆఫీసర్ మధు, ఏఏఓ కె బిక్షపతి, జేఏవో వి రవికుమార్, ఏడిఈ శంకరయ్య, జేఏఓ హరి ప్రసాద్, జి శ్రీనివాస్, ఏఈ ఎస్ హరికృష్ణ, ఏఈ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై కంది విత్తనాల పంపిణీ

జగదేవ్‌పూర్, జూలై 14 (మీడియా టుడే):





వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మిషన్ ఫర్ ఆత్మనిర్భర్ భారత్ ఆన్ పల్సెస్ (పీూచీూ) పథకం కింద జగదేవ్‌పూర్ రైతు వేదికలో రైతులకు ూ=+-176 కంది విత్తనాలను సబ్సిడీపై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి యు. వసంతరావు మాట్లాడుతూ, ఈ రకం మధ్యస్థ, చల్క నేలలకు అనుకూలమై, వర్షాభావ పరిస్థితులను తట్టుకుని 140--150 రోజుల్లో కోతకు వస్తుందని తెలిపారు. మండలానికి 300 కిలోల (75 సంచులు) విత్తనాలు కేటాయించగా, రూ.520 విలువైన నాలుగు కిలోల సంచిని రైతులకు రూ.400కే అందిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి సర్పంచ్ దీన రాజలింగం

జగదేవ్‌పూర్, జూలై 14 (మీడియా టుడే):



జగదేవ్‌పూర్ మండలం ఇటిక్యాల గ్రామంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ూ×=) కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దీన రాజలింగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి అర్హుడు ఎస్ఐఆర్‌లో పాల్గొని ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని, వివరాలను సరిచేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రేఖ, బీఎల్‌వోలు కవిత, మాధవి, ఐలయ్యతో పాటు సత్యం, కుమార్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# జోన్--IV పోలీస్ డ్యూటీ మీట్‌లో కొత్తగూడెం పోలీసుల సత్తా

**12 పతకాలతో సత్తా చాటిన జిల్లా పోలీసు బృందం**

**3 స్వర్ణ, 7 రజత, 2 కాంస్య పతకాలతో ప్రతిభకు పట్టం**

కొత్తగూడెం, జూలై 14 వినోద్ మీడియా టుడే






జోన్--×ం పోలీస్ డ్యూటీ మీట్--2026లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది అసాధారణ ప్రతిభ కనబర్చి మొత్తం 12 పతకాలు కైవసం చేసుకుని జిల్లా పోలీసు శాఖకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు. వివిధ విభాగాల్లో ప్రతిభను నిరూపిస్తూ 3 స్వర్ణ పథకాలు , 7 రజత, 2 కాంస్య పతకాలు సాధించడం విశేషం. కొత్తగూడెం--× టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎం. కరుణాకర్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్, ఫింగర్ ప్రింట్స్ విభాగాల్లో స్వర్ణ పతకాలు, ఫోరెన్సిక్ సైన్స్ విభాగంలో రజత పతకం, ఆఫీస్ ఆటోమేషన్ విభాగంలో కాంస్య పతకం సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎస్‌కే నాగుల్‌మీరా నార్కోటిక్ డాగ్ విభాగంలో స్వర్ణ పతకాన్ని అందుకున్నారు. అశ్వారావుపేట సీఐ పి. నాగరాజు రెడ్డి, ఇల్లందు ఎస్ఐ కె. ఉమా, ఐటీ కోర్ పీసీ కె. నరేష్, చెర్ల పీసీ ఎస్. అయ్యప్ప, ఏఆర్ పీసీ కె. మహేష్, బూర్గంపాడు డబ్ల్యూపీసీ బి. పావని తమ తమ విభాగాల్లో రజత, కాంస్య పతకాలు సాధించి జిల్లా పోలీసు శాఖ ప్రతిభను మరోసారి చాటిచెప్పారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పతక విజేతలను ప్రత్యేకంగా అభినందించారు. పోలీస్ డ్యూటీ మీట్‌లు పోలీసు సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించే వేదికలని పేర్కొంటూ, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లోనూ మరిన్ని విజయాలు సాధించి జిల్లా పోలీసు శాఖకు మరింత గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు. జోన్--×ం స్థాయిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఈ విజయాన్ని సహచర అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు అభినందిస్తున్నారు.

# ఐటిడీఏ డిప్యూటీ డైరెక్టర్‌గా డి. జనార్ధన్ బాధ్యతల స్వీకరణ

ఏటూరునాగారం, జూలై 14:





తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖలో జరిగిన తాజా పరిపాలనా మార్పుల నేపథ్యంలో ఏటూరునాగారం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడీఏ)లో డిప్యూటీ డైరెక్టర్ (ట్రైబల్ వెల్ఫేర్)గా డి. జనార్ధన్ మంగళ వారం బాధ్యతలు స్వీకరించారు. మంచిర్యాల జిల్లా ట్రైబల్ డెవలప్‌మెంట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న డి. జనార్ధన్ గతంలో డిప్యూటేషన్ ప్రాతిపదికన ఏటూరునాగారం ఐటిడీఏలో డీడీ (ట్రైబల్ వెల్ఫేర్)గా పనిచేశారు. అనంతరం జారీ అయిన పరిపాలనా ఉత్తర్వుల మేరకు ఆయన నియామకంలో మార్పులు చోటుచేసుకున్నాయి. తాజాగా తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్, హైదరాబాద్ జారీ చేసిన ఆదేశాల మేరకు డి. జనార్ధన్ మళ్లీ ఏటూరునాగారం ఐటిడీఏలో డిప్యూటీ డైరెక్టర్ (ట్రైబల్ వెల్ఫేర్)గా విధుల్లో చేరి, తన జాయినింగ్ రిపోర్టును ఐటిడీఏ ప్రాజెక్టు అధికారికి సమర్పించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖలో పరిపాలనా బలోపేతం, అభివృద్ధి కార్యక్రమాల అమలును మరింత వేగవంతం చేయడంలో ఈ నియామకం దోహదపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎస్ఐఆర్ లో స్వీకరించిన ఫారాలను నిర్ణీత గడువులోగా డిజిటైజేషన్ చేయాలి

**ఓటర్లు ఎన్యుమరేషన్ ఫామ్ లను సకాలంలో బీఎల్‌ఓ లకు అందజేయాలి**

**- ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.**



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు ఓటర్లకు పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాలను సకాలంలో తిరిగి స్వీకరించి, నిర్ణీత గడువులోగా వాటి డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల కేంద్రంలో శివాలయం వీధిలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బూత్ స్థాయిలో ఫారాల పంపిణీ, స్వీకరణ, డేటా ఎంట్రీ, డిజిటలైజేషన్ పనుల పురోగతిని తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూఫారాలు పంపిణీ చేయడమే కాకుండా వాటిని పూర్తిగా పూరింపజేసి తిరిగి స్వీకరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఒక్కో ఫారం డేటా ఎంట్రీకి ఎక్కువ సమయం పడుతున్న ప్రాంతాల్లో అవసరమైన అదనపు సిబ్బందిని వినియోగించి పెండింగ్ తగ్గించాలని అన్నారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ అర్హులైన ప్రతి ఓటరిని గుర్తించి, ఒక కుటుంబంలో ఒకరి మ్యాపింగ్ పూర్తయితే మిగిలిన అర్హులైన సభ్యులందరికీ కూడా మ్యాపింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను నిబంధనల ప్రకారం నమోదు చేసి తగిన ఫాలోఅప్ చర్యలు చేపట్టాలని తెలిపారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు తదితర వర్గాల ఓటర్లకు బీఎల్‌ఓలు అవసరమైన సహకారం అందించి ఫారాలు సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలంటే స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఎల్ఏలు, వాలంటీర్ల సహకారాన్ని వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. ఎన్యుమరేషన్ పత్రాలలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత కీలకమైన ప్రక్రియ అని పేర్కొన్నారు, బీఎల్‌ఓలు తమ పోలింగ్ కేంద్రాల పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి వంద శాతం ఫారాల పంపిణీ, సేకరణ పూర్తి చేయాలని, ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, సూపర్వైజర్లు ప్రతిరోజూ బీఎల్‌ఓల పనితీరును సమీక్షిస్తూ అవసరమైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఈ నెల 24వ తేదీలోగా డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉన్నందున, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో కూసుమంచి తహసీల్దార్ సైదులు, సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు), సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# "పర్యాటక గుమ్మం" ఖమ్మం-కొత్త శోభతో 'హరిత భవన్'

**-రూ.40 కోట్లతో నిర్మాణం - మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవ**

**-సచివాలయంలో మంత్రి సమీక్ష - మంత్రి జూపల్లికి లేఖ రాసిన తుమ్మల.**

**-నిధులు వెంటనే మంజూరుకు విజ్ఞప్తి**



మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

ఖమ్మం జిల్లాను రాష్ట్ర పర్యాటక పటంలో మరింత ప్రముఖంగా నిలిపేందుకు తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో అడుగులు వేస్తోంది. "ఖమ్మం జిల్లా పర్యాటక గుమ్మంగా శరవేగంగా రూపుదిద్దుకుంటుంది. ఇక్కడి పర్యాటక, ఆతిథ్య మౌలిక సదుపాయాల కొరతను ప్రతిపాదిత హరిత భవన్ పూర్తిగా తీరుస్తుందని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత-జౌళిశాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. లకారంపార్క్ సమీపంలో నిర్మించనున్న 'హరిత భవన్' ప్రాజెక్టుపై గురువారం సచివాలయంలో ఆయన అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది.

**"హరిత హోటల్ కాదు.. హరిత భవన్"-**

సమావేశంలో పర్యాటక శాఖ అధికారులు లకారంపార్క్ పరిసర ప్రాంతాల్లో సుమారు 5 ఎకరాల విశాలమైన స్థలంలో నిర్మించనున్న ఆధునిక హోటల్ ప్రణాళికను మంత్రి తుమ్మలకు సమగ్రంగా వివరించారు. ప్రతిపాదిత నిర్మాణానికి తొలుత 'హరిత హోటల్' అని పేరు పెట్టగా.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా "దీనిని 'హరిత భవన్'గా మార్చండి" అని మంత్రి తుమ్మల సూచించారు.

**"వెంటనే ప్రతిపాదనలు తీసుకురండి"**

ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సుమారు రూ.40 కోట్ల మేర వ్యయం అవుతుందని అధికారులు మంత్రికి వివరించగా.. "సంబంధిత ప్రతిపాదనలను వెంటనే సమర్పించండి. అవి అందిన వెంటనే పరిపాలనా అనుమతిని త్వరితగతిన మంజూరు చేస్తాం. ప్రజలకు ఉపయోగపడే ఈ ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకూడదు" అని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ సరీత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ నరేష్, కన్సల్టెంట్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి జూపల్లికి తుమ్మల లేఖ**

సత్వర నిధులు మంజూరు చేయాలని మంత్రి తుమ్మల జూపల్లిని కోరారు. జిల్లా అభివృద్ధి పట్ల తనకున్న చిత్తశుద్ధిని చాటుకుంటూ.. జూలై 14న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.. హోన్‌బుల్ మంత్రి జూపల్లి కృష్ణారావుకు లేఖ రాశారు. అందులో.. "తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ నియమించిన కన్సల్టెంట్ ఈ ప్రాజెక్టుకు తాత్కాలిక అంచనా వ్యయాన్ని రూ.40 కోట్లుగా సమర్పించారు. ఇప్పటికే జిల్లా యంత్రాంగం హరిత భవన్ ఏర్పాటు కోసం 5 ఎకరాల భూమిని గుర్తించి కేటాయించిందని పేర్కొన్నారు.

**"ఖమ్మం జిల్లా ముఖచిత్రమే మారుతుంది" - జూపల్లికి విజ్ఞప్తి**

"జిల్లాకు వచ్చే పర్యాటకులు, భక్తులు, వాణిజ్య సందర్శకులు, అధికారులకు ఈ భవన్ నాణ్యమైన వసతి కల్పించడంతో పాటు.. సదస్సులు, సమావేశాలు తదితర కార్యక్రమాలకు అత్యుత్తమ వేదికగా ఉపయోగపడుతుంది" అని లేఖలో మంత్రి తుమ్మల వివరించారు. జిల్లా అభివృద్ధే ధ్యేయంగా "ఈ ప్రాజెక్టుకు ప్రాధాన్యతపై మంజూరు (శాంక్షన్) ఇవ్వాలని, టెండర్ల ప్రక్రియను చేపట్టి వీలైనంత త్వరగా నిర్మాణ పనులు ప్రారంభించాలని" మంత్రి జూపల్లి కృష్ణారావును ఆయన కోరారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఖమ్మం జిల్లా నిజమైన అర్థంలో రాష్ట్ర పర్యాటక గుమ్మంగా వెలుగొందుతుందని అధికార వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి.

# పోక్సో కేసుల్లో దర్యాప్తు వేగవంతంగా పూర్తిచేయాలి

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



మీడియా టుడే ఖమ్మం ఆర్సి

ఖమ్మం : పోక్సో కేసుల్లో దర్యాప్తు వేగవంతంగా పూర్తిచేసి అభియోగపత్రాన్ని నిర్ణీత గడువులోగా న్యాయస్థానంలో సమర్పించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్ అధికారుల నేరసమీక్ష సమావేశం పోలీస్ కాన్ఫిరెన్స్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...నేర విచారణలో నిందితులకు శిక్షల శాతం పెరగడం అత్యంత ముఖ్యమని, దీనికోసం పకడ్బందీ దర్యాప్తు, శాస్త్రీయ ఆధారాల సేకరణ, పోలీసు-ప్రాసిక్యూషన్ సమన్వయం అవసరమన్నారు. కొత్త చట్టాల ప్రకారం నిర్ణీత గడువులోగా ట్రయల్ పూర్తి చేయాలని, సాక్షులు భయపడకుండా భరోసా కల్పిస్తూ..న్యాయస్థానానికి హాజరయ్యేలా చూడాలన్నారు. ఎన్డీపీఎస్ కేసులో న్యాయస్థానంలో నేరాన్ని రుజువు చేయడానికి ఆయా కేసుల్లో స్వాధీనం చేసుకున్న గంజాయి / మాదకద్రవ్యాల స్వభావం, పరిమాణాన్ని శాస్త్రీయంగా నిర్ధారించే ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీ నివేదిక ప్రధాన ఆధారమని అన్నారు. అదేవిదంగా జిల్లాలో గంజాయి రవాణా, విక్రయాలను అరికట్టడానికి స్పెషల్ దృష్టి పెట్టాలని, ఈగల్ బృందాలు, టాస్క్ ఫోర్స్, స్థానిక పోలీసుల సమన్వయంతో మూలలను కనిపెట్టాలని అన్నారు. వారిపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేస్తూ నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. చోరీల నివారణకు, దొంగిలించబడిన సొత్తును బాధితులకు తిరిగి అప్పగించడానికి పోలీసులు సాంకేతికతను ఉపయోగిస్తూ రికవరీపై ప్రత్యేక దృష్టి పెట్టాలాని, నిందితుల గుర్తింపు, రికవరీ వేగవంతం చెయాలన్నారు. విచారణలో భాగంగా ప్రతి కేసు ను సాంకేతిక ఆధారాలు, ఫోరెన్సిక్ సాక్ష్యాలు, డిజిటల్ సాక్ష్యాలను సమర్థవంతంగా వినియోగించి దర్యాప్తు చేపట్టాలని సూచించారు. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేస్తూ...నేరాలు జరిగిన తరువాత స్పందించడం కంటే..ముందస్తు నివారణ చర్యలు తీసుకోవడమే సమర్థవంతమైన పోలీసింగ్ అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. శాంతిభద్రతలు,నేరాల ధోరణి, పోలీస్ స్టేషన్ల పనితీరు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ నేరాల నివారణ, మాదక ద్రవ్యాల నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్, పోలీసింగ్‌లో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి అవసరమైన సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే హాట్‌స్పాట్‌లు లేదా బ్లాక్ స్పాట్‌లలో ప్రాణనష్టాన్ని నివారించడానికి రోడ్డు భద్రతా చర్యలు ,ఇంజనీరింగ్ మార్పులు, కఠినమైన ట్రాఫిక్ నియంత్రణలు చాలా ముఖ్యన్నారు. ప్రమాదకర మలుపులు, కూడళ్ల వద్ద స్పష్టమైన సైన్‌బోర్డులు,బ్లింకర్స్, స్పీడ్ బ్రేకర్లు,రంబిల్ స్ట్రిప్స్, గరిష్ఠ వేగపరిమితి సూచికలు పెట్టడం, రాత్రి సమయంలో స్పష్టత కోసం సోలార్ లైట్లు, వీధి దీపాలు మెరుగుపరచడం. గుంతలను పూడ్చడం, జారుడు రోడ్లకు తగిన గుర్తులు వేయడం వంటి చర్యలు సంబంధిత అధికారుల సమన్వయంతో ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ రామానుజం,ఏసీపీలు వసుందర యాదవ్, రమణమూర్తి, తిరుపతి రెడ్డి, సారంగపాణి, ఫణిందర్, నర్సింహారావు,సర్వర్, సత్యనారాయణ, సాంబరాజు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి/గణపురం మీడియా టుడే జూలై 14

గణపురం మండల కేంద్రంలో రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, నిబంధనలు ఉల్లంఘించి అధిక ధరలకు విక్రయిస్తే దుకాణాలను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు. మంగళవారం గణపురం మండలంలోని పీఏసీఎస్ ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.?ఈ సందర్భంగా కేంద్రంలోని స్టాక్ బోర్డును పరిశీలించిన కలెక్టర్, అనంతరం రైతులతో ముఖాముఖి మాట్లాడారు. యూరియా సరఫరాలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, యూరియా యాప్ ద్వారా బుక్ చేసుకోవడంపై అవగాహన ఉందా అని అడిగి తెలుసుకున్నారు. యూరియా కు ప్రత్యామ్నయంగా నానో యూరియాను వినియోగించాలని రైతులకు సూచించారు. గత ఏడాది జూలై 14వ తేదీ నాటికి ఎంత యూరియా కేటాయించారు, వినియోగం ఎంత జరిగిందో నివేదికలు సమర్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి బాబూరావు, పశు



సంవర్ధక శాఖ డిడి డా కుమారస్వామి, తహసీల్దార్ రాజేశ్వరరావు, ఎంపిడిఓ భాస్కర్ మండల వ్యవసాయ అధికారి దేశినేని ఐలయ్య సీఈఓ పుట్ట సురేష్ ఏ ఈ ఓ పవన్ తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో వర్షాలు కురవాలని తిమ్మానగర్ గ్రామస్తుల ప్రత్యేక పూజలు



మీడియా టుడే । కామారెడ్డి జిల్లా । పిట్లం జులై 14 మండలం తిమ్మానగర్ గ్రామ ప్రజలు సకాలంలో వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు11 గ్రామాలలో 11 హనుమాన్ ఆలయాలను భజనలు చేస్తూ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైతులకు అనుకూలంగా మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని భక్తిశ్రద్ధలతో దేవుడిని ప్రార్థించారు. భజనలు చేస్తూ ఆలయాల చుట్టూ ఊరేగింపుగా సాగిన ఈ కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది.ఈ కార్యక్రమంలో మహిళలు, పురుషులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ప్రతి ఏడాది మంచి వర్షాల కోసం ఇలాంటి ప్రత్యేక పూజలు నిర్వహించడం తిమ్మానగర్ గ్రామ ప్రజల భక్తి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తోందని గ్రామ పెద్దలు తెలిపారు.

# ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలి: ఆర్డీవో కృష్ణవేణి

ఏటూరునాగారం, జూలై 14: ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ములుగు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో కృష్ణవేణి మంగళవారం ఏటూరు నాగారం మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా తహసీల్దార్, ఎంపీడీవో, ఏపీఎం, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పరస్పర సమన్వయంతో పనిచేసి ఎన్యుమరేషన్ ఫారాల సేకరణతో పాటు వాటి డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను సేకరించాలని, నిర్ణీత గడువులోపు డిజిటలైజేషన్ పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో తహసీల్దార్ జగదీశ్వర్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎలక్షన్ డీటీ నితీష్, డీటీ రాహుల్ వర్మ, బీఎల్‌వోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# ఫార్మ్‌లు నింపని వారి కోసం ప్రత్యేకంగా BLO ఏజెంట్లు అందుబాటులో



ఈరోజు పిట్లం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ా×= ఫార్మ్‌లు నింపని వారి కోసం ప్రత్యేకంగా దీూా ఏజెంట్లు అందుబాటులో ఉంటారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీ కుమ్మరి చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ, ా×= ఫార్మ్‌లు ఇంకా నింపని ప్రతి ఒక్కరూ గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చి దీూా ఏజెంట్ల సహాయంతో ఫార్మ్‌లు నింపించుకోవాలని సూచించారు.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఎస్ఐఆర్‌ను వేగవంతం చేయాలి

**బిఎల్ఓ లు బాధ్యతగా వ్యవహరించాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**



మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: జూలై 14 ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియలో భాగంగా పూరించిన ఫారాలను తీసుకోవడం, డిజిటలైజ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని, ఫారాలు పూరించడంలో ఓటర్లకు అవగాహన కల్పించడం బిఎల్ఓ ల బాధ్యతని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు.మంగళ వారం ఉప్పల్ లోని 375, 376 పోలింగ్ స్టేషన్లో ఏర్పాటుచేసిన ఎన్యూమేరషన్స్ సెంటర్లలో నిర్వహిస్తున్న సర్ ప్రక్రియను అదనపు కలెక్టర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫారాల ప్రక్రియను వేగవంతం చేయాలని, స్వీకరించిన ఫారాలను వెంటవెంటనే డిజిటలైజ్ చేయాలని ఆదేశించారు. ఫారాలు పూరించడంలో ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యత బి ఎల్ వో లదేనని స్పష్టం చేశారు. ఓటర్ల సందేహాలను నివృత్తి చేయాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలను పూరించడంలో బి ఎల్ వో లు ఓటర్లకు సహకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మార్వో పూల్ సింగ్ ఏఈఆర్వోలు, బి ఎల్ వో లు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి తెలంగాణ రైతు కూలీ సంఘం




ఏటూరునాగారం, జూలై 14 రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ రైతు కూలీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఏటూరునాగారం తహసీల్దార్ జగదీశ్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ రైతులు సాగునీటి కొరత, విద్యుత్ సరఫరా లోపాలు, ఎరువులు, విత్తనాల కొరత వంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడం, రైతులపై ఉన్న రుణభారాన్ని తగ్గించడం, అవసరమైన ప్రభుత్వ సహాయాన్ని వెంటనే అందించాలని కోరారు.పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో తెలంగాణ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా, మండల నాయకులు లతక్క, పద్మక్క, కొమురయ్య, రమేష్, స్వామి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# “ప్రయాణికులే దైవం” మాటల్లోనేనా?

**“కష్టమర్లే మా దేవుళ్లు” నినాదానికి విరుద్ధంగా ఆర్టీసీ సిబ్బంది ప్రవర్తన?**

**బస్సు ఆపకుండా వెళ్లిపోవడం.. ప్రశ్నిస్తే దురుసు సమాధానం ఇచ్చారంటూ ప్రయాణికుల ఆరోపణ**




కొత్తగూడెం జూలై 14 వినోద్ మీడియా టుడే ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేసే ఆర్టీసీ సంస్థ “కష్టమర్లే మా దేవుళ్లు” అనే నినాదంతో ముందుకు సాగుతోంది. అయితే మణుగూరు డిపోకు చెందిన ఓ బస్సు డ్రైవర్, కండక్టర్ వ్యవహార శైలి ఆ నినాదానికే విరుద్ధంగా ఉందని ప్రయాణికులు చెబుతున్నారు ప్రయాణికుల కథనం ప్రకారం, మణుగూరు ఖమ్మం మార్గంలోని జూలూరుపాడు స్టేజి వద్ద ఇతర బస్సులు ఆగి ప్రయాణికులను ఎక్కించుకుంటున్నప్పటికీ, ట్గా 28 0046 నంబర్ గల బస్సు మాత్రం ఖాళీ సీట్లు ఉన్నా స్టేజి వద్ద ఆగకుండా వెళ్లిపోయిందని తెలిపారు. ఈ విషయంపై ఓ ప్రయాణికుడు డ్రైవర్‌ను ప్రశ్నించగా, బస్సు డ్రైవరు మర్యాదపూర్వకంగా సమాధానం చెప్పాల్సింది పోయి దురుసుగా మాట్లాడినట్లు ఆరోపించారు. కండక్టర్ కూడా పరిస్థితిని చక్కదిద్దకుండా ప్రయాణికుడిపై గట్టిగా మాట్లాడినట్లు పేర్కొన్నారు. నేను ఇష్టమైతేనే బస్సు ఆపుతాను దిగే ప్రయాణికులు ఉంటేనే స్టేజి వద్ద ఆగుతాను నీకు ఏమైనా ఇబ్బంది ఉంటే ఎక్కడైనా ఫిర్యాదు చేయాలనిపిస్తే చేసుకో నా ఆధార్ కార్డు అడ్రస్ కూడా ఇస్తాను అంటూ డ్రైవర్ మాటని ప్రయాణికులు తెలిపాడు ప్రజా రవాణా వ్యవస్థలో ప్రయాణికుల పట్ల మర్యాద, బాధ్యత, సేవాభావం అత్యంత కీలకమని స్థానికులు అంటున్నారు. కొందరు సిబ్బంది ప్రవర్తన వల్ల మొత్తం ఆర్టీసీ సంస్థ ప్రతిష్ఠ దెబ్బతినే ప్రమాదం ఉందని అభిప్రాయపడుతున్నారు.ఈ ఘటనపై ఆర్టీసీ ఉన్నతాధికారులు విచారణ జరిపి, వాస్తవాలను వెలికితీసి, విధి నిర్వహణలో లోపం ఉన్నట్లయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

# భాష విద్యార్థికి సులభంగా అర్థం కావాలి

**నిత్య జీవితంలో ఆ పదాలు వినియోగించేలా సామర్థ్యాలు మెరుగు పడాలి**

**పిల్లలు ఆసక్తితో బడికి వచ్చేలా బోధించాలి - జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే,జూలై 14 తరగతి గదిలోని ప్రతి విద్యార్థికి సులభంగా అర్థం అయ్యేలా ఉపాధ్యాయులు భాషను బోధించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ఇన్ సర్వీస్ టీచర్ ట్రైనింగ్ లో భాగంగా ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని వెంకంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ శిక్షణ ఇస్తుండగా, మంగళవారం ఉపాధ్యాయులతో కలిసి కూర్చుని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ విన్నారు. ప్రతి సారి బోధించే ఉపాధ్యాయులు విద్యార్థుల స్థానంలో కూర్చుని పాఠాలు వినడం, వారి అనుభవాలను, శిక్షణ ప్రక్రియపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అలాగే ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గీతా నగర్ సిరిసిల్ల, ఇంగ్లీష్ ఉపాధ్యాయులకు శిక్షణ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేములవాడ, ప్రాథమిక స్థాయి ఎంఆర్ పీలకు తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్ అంశాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లారెడ్డిపేటలో శిక్షణ కొనసాగుతున్నది. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉపాధ్యాయులకు అందించే ఇన్ సర్వీస్ టీచర్ ట్రైనింగ్ ఎంతో మేలు చేకూరుస్తుందని తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశం రోజు వారి బోధనలో ఉపయోగించాలని సూచించారు. విద్యార్థి కేంద్రీకృత, వివిధ రంగులు ఉపయోగిస్తూ.. కృత్యదార బోధన చేయాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తెలుగు, ఇంగ్లీష్, హిందీ పదాలు సులభంగా నేర్చుకునేలా బోధించాలని ఆదేశించారు. రోజు వారి జీవితంలో భాగంగా వినియోగించే పదాలు, అంకెలు, పండ్లు, ఇతర విషయాలు సులభంగా నేర్చుకునేలా బోధించాలని తెలిపారు. బోధనలో టీఎల్ఎంలు వినియోగించి.. విద్యార్థులు ఆసక్తితో బడికి వచ్చేలా వివరించాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఇంగ్లీష్, మ్యాథ్స్ ఇతర అంశాల్లో కనీస అభ్యాసన సామర్థ్యాలు మెరుగు అయ్యేలా తీర్చిదిద్దాలని పిలుపు నిచ్చారు. ఉపాధ్యాయులందరూ శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని తరగతి గదిలో అమలు చేయాలని, మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, తహసీల్దార్ మహేష్, విద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



**18 సంలు పూర్తయిన ప్రతి ఒక్కరికి ఓటుకు హక్కు కల్పించడమే**

# ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు జిల్లా కలెక్టర్

**ఈ నెల 20 వరకు ఓటర్ల సమగ్ర సవరణ ప్రక్రియ పూర్తి చేయాలని**

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

గణపురం నేటిధాత్రి గణపురం మండల కేంద్రంలో మంగళవారం నిర్వహిస్తున్న ఓటర్ల నమోదు ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా 306 పోలింగ్ కేంద్రంలో పరిధిలో బీఎల్ఓ గీత నిర్వహిస్తున్న నమోదు కార్యక్రమాన్ని పరిశీలిస్తూ, రోజువారీ నమోదు వివరాలు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన నమోదు ప్రక్రియను రానున్న ఐదు రోజుల్లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సర్ ప్రక్రియను ఎన్నికల సంఘం యాప్ ద్వారా సులభంగా ఓటరు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఓటరు ఎన్యూమరేషన్ నమోదు ఫారాలను పూర్తి చేయడంలో ఎలాంటి సందేహాలు ఉన్నా బీఎల్ఓల సహాయం పొందవచ్చని స్పష్టం చేశారు. ఓటరు జాభితా పారదర్శకత కోసం మరణించిన వారు, వలస వెళ్లిన వారి పేర్లను నిబంధనల ప్రకారం జాబితా నుండి తొలగించనున్నట్లు తెలిపారు. 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఓటర్ల జాబితా సవరణ అత్యంత బాధ్యతాయుతమైన ప్రక్రియ అని, గడువులోగా వంద శాతం పూర్తి చేయడానికి అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పశు సంవర్ధక శాఖ డిడి డా కుమారస్వామి, వ్యవసాయ అధికారి బాబూరావు, తహసీల్దార్ రాజేశ్వరరావు, ఎంపీడీఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# కేసుల దర్యాప్తు వేగవంతం చేసి నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలి

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , జూలై 14 ప్రతి కేసులో దర్యాప్తును వేగవంతం చేసి, శాస్త్రీయ ఆధారాలతో నాణ్యమైన విచారణ చేపట్టి నిందితులకు శిక్షలు పడేలా ప్రతి అధికారి కృషి చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశించారు.మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సిరిసిల్ల సబ్‌డివిజన్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, నిందితుల అరెస్టులు, నాన్-బెయిలబుల్ వారెంట్ల అమలు, శాంతిభద్రతల నిర్వహణ, పోలీసు సిబ్బంది పనితీరును సమగ్రంగా సమీక్షించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రతి కేసులో శాస్త్రీయ,సాంకేతిక ఆధారాలు ఫోరెన్సిక్ సాక్ష్యాలు, డిజిటల్ ఎవిడెన్స్‌ను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. నాణ్యమైన దర్యాప్తు ద్వారానే కోర్టుల్లో నిందితులకు శిక్షలు పడతాయని,బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం జరుగుతుందని తెలిపారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి, చట్టపరిధిలో బాధితులకు సత్వర న్యాయం అందించాలని అధికారులను ఆదేశించారు. పెట్రోలింగ్ సమయంలో అనుమానితులు, పాత నేరస్తులు, రౌడీషీటర్లను మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ ద్వారా తప్పనిసరిగా తనిఖీ చేసి నేరాల నియంత్రణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు.సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించి సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయాలని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సాంకేతికతను వినియోగిస్తూ నేరాలను వేగంగా ఛేదించి బాధితులకు సత్వర న్యాయం అందించాలన్నారు చట్టవ్యతిరేక కార్యక్రమాలు అయిన గంజాయి, గుడుంబా, పేకాట,పిడిఎస్ రైస్,అక్రమ ఇసుక రవాణా వంటి వాటిపై ప్రత్యేక నిఘా ఉంచి దాడులు నిర్వహించి వాటికి అడ్డుకట్ట వేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎస్పీలు నాగేంద్రచారి, వెంకటేశ్వర్లు, సీఐలు శ్రీనివాస్, నాగేశ్వరరావు, వెంకటేష్, మొగిలి, మధుకర్, ఆర్ఐ సురేష్, ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

**ములుగు జిల్లా అభివృద్ధిని ప్రతిబింబించే పైలాన్ నిర్మాణ పనులను**

# పరిశీలించిన జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు

ములుగు జిల్లా జులై14(మీడియా టుడే) ములుగు జిల్లా అభివృద్ధి పనులను ప్రతిబింబించే పైలాన్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు పరిశీలించారు.మంగళవారం ములుగు గట్టమ్మ వద్ద జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, జిల్లా ప్రగతిని ఒకేచోట ప్రతిబింబించేలా ఏర్పాటు చేస్తున్న పైలాన్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న కలెక్టర్, నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ పైలాన్‌ను ప్రారంభించే అవకాశం ఉన్న నేపథ్యంలో నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. పనుల అమలులో ఎలాంటి రాజీ పడకుండా నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు.అనంతరం నూతన సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయం ఆవరణలో చేపడుతున్న ల్యాండ్‌స్కేపింగ్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పచ్చదనానికి ప్రాధాన్యతనిస్తూ మొక్కలు నాటాలని, లాన్ అభివృద్ధి, అలంకరణ మొక్కల ఏర్పాటు, నడక మార్గాల నిర్మాణం, సుందరీకరణ పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి ఆవరణను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ అజయ్ కుమార్, హార్టికల్చర్ అధికారి సంజీవరావు, మున్సిపల్ కమిషనర్ సంపత్, గుత్తేదారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# లింగంపేట గంగమ్మ బోనాలకు సర్వం సిద్ధం

## ముస్తాబైన చెరువు గట్టు

**జగిత్యాల మీడియా టుడే జూలై 14**



జగిత్యాల మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు లింగంపేటలో బుధవారం రోజున జరగబోయే గంగమ్మ బోనాల ఉత్సవాలకు సర్వం సిద్ధమైంది.చెరువు గట్టుపై వెలసిన గంగమ్మ దేవాలయం భక్తుల సందడి కోసం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది.జాతర మహోత్సవానికి తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ,స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేశారు. తాగునీటి వసతి,క్యూ లైన్లు,ఎండదెబ్బ తగలకుండా చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు.ఈ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో లింగంపేట్ కౌన్సిలర్ సిరికొండ వరలక్ష్మి-శ్రీనివాస్,సంఘం అధ్యక్షులు కిరణ్,శ్రీను,శేఖం ,గంగమల్లు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.నేటి ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున బోనాలతో తరలివచ్చి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకోనున్నారు.భక్తులందరూ ఈ జాతర మహోత్సవంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని,ఉత్సవాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# జుక్కల్ నియోజకవర్గ టాపర్‌కు శ్రీరామ్ ఫైనాన్స్ నుంచి రూ.1 లక్ష నగదు బహుమతి

**మీడియా టుడే కామారెడ్డి జిల్లా**
**పిట్లం జూలై 14**



జుక్కల్ నియోజకవర్గంలోని చిన్న కొడపుగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని బొంతలి రమ్య పదవ తరగతి లో 571 మార్కులు సాధించిన సందర్భంగా, ఆమె తండ్రి బొంతల శ్రీనివాస్ కు శ్రీరామ్ ఫైనాన్స్ అండ్ చిట్స్ ఆధ్వర్యంలో రూ.1 లక్షల నగదు బహుమతి అందజేశారు . గ్రామ పెద్దలు వెంకట్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, షేర్ అలీ, గంగారెడ్డి, వార్డు సభ్యుడు కుమ్మరి కృష్ణ తదితరులు హాజరై విద్యార్థినిని అభినందించి, ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎ. అనురాధ, స్థానిక సర్పంచ్ రెడ్డి కిరణ్ కుమార్, పీఏసీఎస్ చైర్మన్ నాగిరెడ్డి, ఉప సర్పంచ్ సాయినాథ్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా హరితోదయ కార్యక్రమం

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 14):**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట శ్రీ చైతన్య పాఠశాల నందు హరితోదయ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ కుమార్ విద్యార్థులకు మొక్కల పెంపకం యొక్క ప్రాధాన్యత, మరియు ప్రతి విద్యార్థి తన జీవిత కాలంలో ఐదు మొక్కలు నాటి పెంచి పోషించాలని తెలియజేశారు.వృక్షాలను రక్షించాలని అవే మన ప్రాణాలను కాపాడతాయని, పర్యావరణాన్ని కాపాడతాయని, చక్కని ఫలాలను ఇస్తాయని, మానవ జీవనానికి అవసరమైన ఆక్సిజన్ ను విడుదల చేస్తాయని, కావున ప్రతి విద్యార్థి మొక్కలను పెంచి పోషించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు మొక్కలు నాటి, మొక్కల పెంపక ఆవశ్యకతను సమాజానికితెలియజేశారు.అనంతరం పట్టణంలోని ప్రధాన రహదారి వెంబడి మొక్కల పెంపకం తెలియజేసే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఏజీఎం భాస్కర్ రెడ్డి, కో-ఆర్డినేటర్ శివరామ్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎం.రమేష్ కుమార్, అకాడమిక్ డీన్ పుల్జాల రామస్వామి, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అల్కా సింగ్ గుర్జార్

- రామంతాపూర్‌లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం
- ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ శక్తి కేంద్రంలోని పోలింగ్ కేంద్రాల సందర్శన
- ఓటరు జాబితా సవరణ, బీఎల్ఏ--2ల పనితీరుపై సమీక్ష



**ఉప్పల్, జూలై 14 (మీడియా టుడే ప్రతినిధి):** రామంతాపూర్ నెహ్రూ నగర్ కమ్యూనిటీ హాల్‌లో రామంతాపూర్ డివిజన్ అధ్యక్షుడు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ శక్తి కేంద్ర ఇన్‌చార్జిగా ఉన్న పోలింగ్ కేంద్రాలను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యురాలు అల్కా సింగ్ గుర్జార్ పరిశీలించారు.
పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, బీఎల్ఏ--2ల పనితీరు, క్షేత్రస్థాయిలో చేపట్టిన ఏర్పాట్లను ఆమె సమీక్షించి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, వివిధ మోర్చాల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# సీడబ్ల్యూసీ గోదాం నిర్మాణానికి స్థల పరిశీలన

**సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ వద్ద పరిశీలించిన జిల్లా కలెక్టర్, అధికారులు**



**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 14**

సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ (సీడబ్ల్యూసీ) గోదాం నిర్మాణానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్థల పరిశీలన చేశారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ వద్ద జిల్లా ఇందిరా మహిళా శక్తి భవనం సమీపంలో సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ (సీడబ్ల్యూసీ) గోదాం నిర్మాణానికి మంగళవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సీడబ్ల్యూసీ ఆర్ఎం ఎం విష్ణువర్ధన్, రెవెన్యూ అధికారుల తో కలిసి క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. సర్వే నంబర్, ఎన్ని ఎకరాల స్థలం అందుబాటు లో ఉందో ఆరా తీశారు. ఎన్ని ఎకరాల్లో ఎన్ని టన్నుల సామర్థ్యంతో నిర్మిస్తారని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, తహసీల్దార్ మహేష్, సీడబ్ల్యూసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో స్థానం సంపాదిస్తూ సేవతో ముందుకు సాగుతున్న భూక్య జంపన్న

**30వ విడత మెగా ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం 44 మందికి శస్త్రచికిత్సల కోసం ఎంపిక**



**ములుగు జిల్లా వెంకటాపురం మండలం జూలై14(మీడియా టుడే)**

ప్రజాసేవనే పరమావధిగా ముందుకు సాగుతున్న బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో వెంకటాపురం మండల కేంద్రంలో నిర్వహించిన 30వ విడత మెగా ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. శిబిరంలో కంటి సమస్యలతో బాధపడుతున్న పేదలు, వృద్ధులకు నిపుణులైన వైద్యులచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా, శస్త్రచికిత్స అవసరమైన 44 మందిని గుర్తించి, హైదరాబాద్‌లోని శంకర కంటి ఆసుపత్రికి ప్రత్యేక బస్సు ద్వారా తరలించారు.గత రెండున్నర సంవత్సరాలుగా ములుగు జిల్లాలోని గ్రామాల వారీగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తూ వేలాది మంది నిరుపేదలకు చూపును అందించే సేవా కార్యక్రమాలను భూక్య జంపన్న నిరంతరంగా కొనసాగిస్తున్నారు. ఆయన చేపడుతున్న ఈ సేవా కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది .ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ, పేద ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతోనే ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాను. నేను చేస్తున్న సేవను చూసి కొందరు తప్పుడు ప్రచారం చేసినా వాటిని ఏమాత్రం పట్టించుకోను. ప్రజలే నాకు బలం, వారి ఆశీస్సులే నా ఆస్తి. ప్రజల ఆశీర్వాదం ఉన్నంత వరకు సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తాను అని అన్నారు.అలాగే త్వరలో ములుగు జిల్లాలోని ప్రతి గ్రామానికి, ప్రతి గడపకు వెళ్లి ప్రజల ఆశీర్వాదం కోరనున్నట్లు తెలిపారు. మీ ఇంటికి మీ ఆశీర్వాదం కోసం వస్తాను. మీ ప్రేమ, మీ ఆశీస్సులు ఎల్లప్పుడూ నాకు ఉండాలి అని ఆయన పేర్కొన్నారు.శిబిరం ద్వారా లబ్ధి పొందిన వృద్ధులు, పేద కుటుంబాలు మాట్లాడుతూ, కంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న తమకు భూక్య జంపన్న ఇంటి పెద్ద కొడుకులా అండగా నిలిచారని తెలిపారు. తమ జీవితాల్లో మళ్లీ వెలుగులు నింపిన ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో ప్రజాసేవను మరింత విస్తృతంగా కొనసాగించాలని ఆశీర్వదించారు.ప్రజాసేవనే రాజకీయానికి పునాదిగా చేసుకుని ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించుకున్న భూక్య జంపన్న సేవలు ములుగు జిల్లాలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నాయని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పలువురు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ వెంకటాపూర్ మాజీ మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి, మాజీ సర్పంచ్ సాదా యాదగిరి గారు, చంటి భద్రయ్య గారు, బాదావత్ రాజ్ కుమార్ గారు, పోషల్ల వీరమల్లు గారు, నల్ల భద్రయ్య గారు, నరెట్ల విజయేందర్ గారు, నూనె రమేష్ గారు, సోమిడి రవి గారు, చిక్కుల కళ్యాణి గారు, జహీర్ పాషా గారు, చిగురు దేవేందర్ గారు, తోట సంపత్ గారు, తదితరులు పాల్గొన్నారు..

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలి

**నిర్ణీత గడువులోపు ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్ పూర్తి చేయాలి**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు**



**ములుగు జిల్లా జులై14(మీడియా టుడే)**

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రజలందరి సహకారంతో విజయవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.జిల్లాలోని 2,36,970 మంది ఓటర్లలో ఇప్పటివరకు 1,46,583 ఎన్యుమరేషన్ ఫారాలు డిజిటలైజ్ చేయబడి 61.86 శాతం పురోగతి నమోదైందని తెలిపారు. ఇంకా 82,994 ఫారాలు 38.14 శాతం డిజిటలైజేషన్ చేయాల్సి ఉందని పేర్కొన్నారు. నిర్ణీత గడువులోపు వంద శాతం లక్ష్యాన్ని చేరుకోవడానికి ఎన్నికల అధికారులు, బీఎల్ఓలు, బీఎల్ఏలు, రాజకీయ పార్టీలు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలన్నారు.ప్రతి ఇంటిని బీఎల్ఓలు తప్పనిసరిగా సందర్శించి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయడంతో పాటు, పూర్తిగా నింపిన ఫారాలను తిరిగి సేకరించాలని సూచించారు. ఇంటికి తాళం వేసి ఉంటే మరోసారి వెళ్లి ఫారాలు సేకరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సేకరించిన ఎన్యుమరేషన్ ఫారాలను రోజువారీగా బీఎల్ఓ యాప్‌లో డిజిటలైజ్ చేసి, పెండింగ్ లేకుండా నమోదు చేయాలని ఎన్నికల సిబ్బందికి సూచించారు. డేటా నమోదు సమయంలో ప్రతి వివరాన్ని జాగ్రత్తగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలన్నారు.బీఎల్ఓలు ప్రజలతో మర్యాదగా, స్నేహపూర్వకంగా మమేకమై వారి సందేహాలను నివృత్తి చేయాలని, అర్హులైన ప్రతి ఓటరికి అవసరమైన సమాచారం అందించాలని తెలిపారు. బీఎల్ఏలు కూడా ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా పనిచేస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ప్రజలు కూడా ఎన్నికల సిబ్బందికి పూర్తి సహకారం అందించి, తమ వివరాలను సరిచూసుకుని ఎన్యుమరేషన్ ఫారాలను సక్రమంగా నింపి, అవసరమైన పత్రాలతో నిర్ణీత గడువులోపు సంబంధిత బీఎల్ఓలకు అందించాలని కలెక్టర్ కోరారు. తప్పుడు సమాచారం ఇవ్వకుండా, ఓటరు జాబితా ఖచ్చితత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.ముసాయిదా ఓటరు జాబితాలో పేరు నమోదై ఉన్న ఏ ఓటరినీ ముందస్తు నోటీసు ఇవ్వకుండా తొలగించే అవకాశం లేదని,అందువల్ల ప్రజలు ఎలాంటి అపోహలకు గురికాకుండా, ప్రతి ఓటరు తప్పనిసరిగా తన ఎన్యుమరేషన్ ఫారాన్ని పూర్తిగా నింపి, నిర్ణీత గడువులోపు సంబంధిత బీఎల్ఓకు సమర్పించాలని కోరారు. ప్రతి ఓటరు స్వచ్ఛందంగా ఈ ప్రక్రియలో భాగస్వామి కావడం ద్వారా ఓటరు జాబితా మరింత ఖచ్చితత్వంతో రూపొందించేందుకు సహకరించాలన్నారు.ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో ఎలాంటి అపోహలకు తావివ్వకుండా ఎన్నికల సంఘం జారీ చేస్తున్న అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని, అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రజలందరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోరారు.

# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా బిఎల్‌ఓలు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వ్యవసాయ క్షేత్రాల్లో ఆకస్మిక తనిఖీలు**

**జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ**



**కుల్కచర్ల /చౌడాపూర్ (మీడియా టుడే)జూలై 14:** అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా బిఎల్‌ఓలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు.మంగళవారం నాడు చౌడాపూర్ మండలంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు మరియు వ్యవసాయ క్షేత్రాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఆయన మాట్లాడారు..అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా బిఎల్ఓ (దీూా)లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.ఎన్యుమరేషన్ ఫారాలను సేకరించే సమయంలో ఎటువంటి తప్పులు లేకుండా పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు.

**విద్యార్థులతో కలిసి భోజనం :**

కొత్తపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలను కలెక్టర్ పరిశీలించారు. తరగతి గదుల్లో బోధనా పద్ధతులను చూసి, విద్యార్థుల పడక గదులు, మరుగుదొడ్లు, మరియు మధ్యాహ్న భోజన వంటకాలను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సిబ్బందిని ఆదేశించిన ఆయన, స్వయంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసి రుచిని పరిశీలించారు.

**వైద్య సేవల్లో నిర్లక్ష్యం వద్దు:**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారికి సూచించారు. మందులు ఎల్లప్పుడూ నిల్వ ఉంచాలని, ఎటువంటి కొరత లేకుండా చూడాలని ఆదేశించారు.

**ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించండి:**

మరికల్ గ్రామంలో ఆయిల్ ఫామ్ సాగును పరిశీలించిన కలెక్టర్, ఈ పంటతో రైతులకు అధిక లాభాలు వస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగుకు పెద్ద ఎత్తున సబ్సిడీలను అందిస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ పర్యటనలో అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) సచిన్ బస్వరాజ్ గుట్టూరు, జడ్పీ సీఈఓ సుధీర్, డిఎంహెచ్ఓ సుధాకర్ లాల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# మందమర్రి మండలంలోని నిరుద్యోగ యువతకు ఓపెన్ కాస్ట్ (OC) బొగ్గు గనుల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి


**కిషన్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు**

**మందమర్రి, జులై 14,మీడియాటుడే.**

మండలంలోని నిరుద్యోగ యువతకు ఫోన్ కస్టమర్ లో ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కిషన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. మండలంలోని ఓపెన్ కాస్ట్ బొగ్గు గనుల కోసం భూములను, జీవనాధారాలను కోల్పోయి పర్యావరణ ఆరోగ్య సమస్యలను భరిస్తూ అభివృద్ధికి స్థానికులు సహకరిస్తున్నారు. అయినప్పటికీ స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల్లో తగిన ప్రాధాన్యత లభించడం లేదు. కాబట్టి మందమర్రి మండలంలోని అన్ని ఓసీ ప్రాజెక్టుల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ నియామకాలలో స్థానిక యువతకు ప్రాధాన్యత కల్పించడంతో పాటు భూములు కోల్పోయిన కుటుంబాల అర్హులైన యువతకు ప్రత్యేక ఉద్యోగ అవకాశం కల్పించాలని అవసరమైన నైపుణ్య శిక్షణ అందించి స్థానిక ఉపాధికి తగిన చర్యలు తీసుకోవాలని యువతకు న్యాయం జరిగేలా కిషన్ రెడ్డి తక్షణ చర్యలు తీసుకోవాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్) తరపున హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేసినారు.అనంతరం వినతి పత్రం అందజేసిన వారిలో ఎమ్మార్పీఎస్ మందమర్రి మండల ఇన్చార్జి జీడి సారంగం, మందమర్రి మండలం అధ్యక్షుడు అసంపల్లి శివకుమార్, మందమర్రి పట్టణ



అధ్యక్షుడు చిలుముల రాజ్ కుమార్, సీనియర్, నాయకులు సప్పిడి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# ప్రజల సమస్యలు వినేందుకు రేపు భైంసాకు జిల్లా ఎస్పీ

**భైంసా, జూలై 14 మీడియా టుడే జిల్లా ప్రతినిది**

నిర్మల్ జిల్లా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ బుధవారం భైంసా క్యాంప్ కార్యాలయంలో అందుబాటులో ఉండనున్నారు.ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతిపత్రాలను స్వీకరించి సంబంధిత అంశాలపై తగిన చర్యలు తీసుకోవడానికి ఎస్పీ ప్రజావాణి నిర్వహించనున్నట్లు భైంసా ఏఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ సమస్యలు, ఫిర్యాదులను నేరుగా ఎస్పీ దృష్టికి తీసుకురావాలని ఏఎస్పీ అధికారి కోరారు.

## కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు







**భూపాలపల్లి/ రేగొండ మీడియా టుడే జూలై14**
భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ, గోరుకొత్తపల్లి మండలాలకు చెందిన 43 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను రేగొండ రైతు వేదికలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పంపిణీ చేశారు. రేగొండ మండలానికి చెందిన 32 మంది, గోరుకొత్తపల్లి మండలానికి చెందిన 11 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా అమలు చేస్తోందన్నారు. సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. అలాగే గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి సర్వేలు నిర్వహించి, హద్దుల నిర్ధారణతో పాటు అర్హులకు పట్టాలు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్, రేగొండ తహసీల్దార్, గోరి కొత్తపల్లి తహసీల్దార్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసులకు ఆరోగ్య భరోసా

**ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక వైద్య శిబిరం**

**120 మంది అధికారులు, సిబ్బందికి సమగ్ర ఆరోగ్య పరీక్షలు**

**రక్తపోటు, చక్కెర, దంత, ఈసీజీ పరీక్షల నిర్వహణ**





**ఉప్పల్, జూలై 14 (మీడియా టుడే ప్రతినిధి):**
ట్రాఫిక్ పోలీసు సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్-2 డీసీపీ వి. శ్రీనివాసులు, ట్రాఫిక్-1 డీసీపీ రాహుల్ ఆధ్వర్యంలో రెటినోవా ఫౌండేషన్ సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో 120 మంది అధికారులు, ట్రాఫిక్ పోలీసు సిబ్బందికి రక్తపోటు, రక్తంలో చక్కెర, దంత, ఈసీజీ పరీక్షలు నిర్వహించి ఆరోగ్య పరిస్థితిని అంచనా వేశారు. అవసరమైన వారికి వైద్యులు తగిన సూచనలు అందించారు. విధి నిర్వహణలో ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ సంపత్‌కుమార్, స్టేషన్ హౌస్ అధికారి జి. నాగరాజు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ గోవర్ధన్, ఎస్‌ఐలు, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఆరోగ్య శిబిరం సిబ్బందిలో మంచి స్పందన పొందింది.

## సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ నేతలు పోలీసులకు ఫిర్యాదు

**సీఎం వ్యాఖ్యలపై మండిపడ్డ కోదాడ మండలం బీఆర్ఎస్ నేతలు**

**తక్షణమే ముఖ్యమంత్రి రైతులకు క్షమాపణ చెప్పాలి**




**కోదాడ, జూలై 14 (మీడియా టుడే)-:**
రైతులకు సాగునీరు ఇవ్వాలని అడిగితే రక్తం పారిస్తామంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు . ముఖ్యమంత్రి వ్యాఖ్యలను నిరసిస్తూ కోదాడ మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో రేవంత్ రెడ్డిపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా రైతాంగ సమస్యలపై, సాగునీటి సరఫరాపై ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి బాధ్యతారాహిత్యంగా, హింసను ప్రేరేపించేలా మాట్లాడటం దుర్మార్గమన్నారు. అన్నదాతలను ఆదుకోవాల్సింది పోయి, భయభ్రాంతులకు గురిచేసేలా వ్యాఖ్యలు చేయడం వారి అహంకారానికి నిదర్శనమని మండిపడ్డారు. రైతుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రిపై తక్షణమే చట్టరీత్యా కేసు నమోదు చేసి, చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. అలాగే ముఖ్యమంత్రి రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొంతగాని అప్పారావు, మాజీ సర్పంచ్ పొట్ట శ్రీ విజయ కిరణ్, మాజీ సొసైటీ చైర్మన్ ముత్తవరపు రమేష్, బోస్,వీరారెడ్డి, కంబాల జగ్గయ్య, పిచ్చిరెడ్డి,కొండల్, బాడిషా నాగేశ్వరరావు, శ్రీను, రవి,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా కందుల సాగుకు ప్రాధాన్యం

### సబ్సిడీపై విత్తనాల పంపిణీ

**మీడియా టుడే, జూలై14/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ఈ ఖరీఫ్ సీజన్‌లో ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం అస్థిరంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు పంటల ఎంపికలో అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి సూచించారు. తక్కువ నీటితో సాగు చేయగల కందుల పంటను ఎంచుకోవడం ద్వారా వర్షాభావ పరిస్థితులను అధిగమించవచ్చని తెలిపారు. మోటకొండూరు రైతు వేదికలో పి ఆర్ జి -176 రకం కందుల సబ్సిడీ విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. కిలో విత్తనం రూ.100 చొప్పున మొదటి ప్రాధాన్యత క్రమంలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల రైతులు ఆలస్యం చేయకుండా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి సబ్సిడీ విత్తనాలు పొందాలని సూచించారు. అలాగే, ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోని రైతులు వెంటనే నమోదు చేసుకోవాలని, ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు చేపట్టి నష్టాలను తగ్గించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.

## బిఎల్ ఓ లకు ప్రతి ఒక్కరూ సహకరించాలి



**మీడియా టుడే ప్రతినిధి**
**నిజామాబాద్ జిల్లా జూలై 14 :**
ఆర్మూర్ పట్టణం ఎస్.ఐ.ఆర్ సర్ లో ప్రతి ఒక వ్యక్తి వాళ్ళ ఓటు హక్కును కోల్పోకుండా చూసుకోవాలి సర్ లో భాగంగా ఆర్మూర్ లోని రాంనగర్ రామాలయంలో ప్రతి వ్యక్తి సర్ లో పాల్గొని బిఎల్ఓ లు మరియు బిఎల్ఏ లకు సహకరించి ప్రభుత్వాలు ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న ఈ యొక్క కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొని వాళ్ళ ఓటు హక్కును నిర్ధారించుకోవటంతో పాటు ఎటువంటి తప్పులు లేకుండా వాళ్ళ ఓటు హక్కును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. యువకులు మహిళా సంఘాల నాయకులు ఇతర ప్రభుత్వ అధికారులు దీనిలో భాగస్వామ్యమై ప్రజలు ఎటువంటి ఇబ్బంది. పడకుండా ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అక్షయ్, అవినాష్, గణేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'మంజీరనాదం' విస్తృతోపన్యాసాలు

**- రెండో సెమిస్టర్ తెలుగు పాఠ్యాంశాలపై నిపుణుల బోధన**

**- విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా మార్గనిర్దేశం - ఉపన్యాసకులకు కళాశాల అధ్యాపక బృందం సన్మానం**



**ఉప్పల్, జూలై 14 (మీడియా టుడే ప్రతినిధి):**
ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో 'మంజీరనాదం' కార్యక్రమాన్ని నిర్వహించారు. రెండో సెమిస్టర్‌లో ద్వితీయ భాషగా తెలుగు అభ్యసిస్తున్న విద్యార్థులకు పాఠ్యాంశాలపై వివిధ అంశాల్లో నిపుణులతో విస్తృతోపన్యాసాలు ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయ్‌కుమార్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలుగు సహాయ ఆచార్యుడు జల్దా విశ్వనాథ్‌కుమార్ సమన్వయం చేశారు. నారాయణగూడ బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు ఆచార్యుడు డాక్టర్ రాపోలు శ్రీనివాస్ 'ప్రహ్లాద చరిత్ర', నల్గొండ ఎన్‌జీ ప్రభుత్వ కళాశాల తెలుగు సహాయ ఆచార్యుడు డాక్టర్ వెల్దండి శ్రీధర్ 'తెలుగు వీరుడు' నవల, విద్యానగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు సహాయ ఆచార్యుడు డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ 'మహాప్రస్థానం' కావ్యంపై విస్తృతంగా వివరించారు. తెలుగు ఛందోవైవిధ్యాలు, అలంకార శాస్త్రంపై కూడా ప్రత్యేక ప్రసంగం నిర్వహించారు. ఉపన్యాసాలు విద్యార్థులకు రానున్న విశ్వవిద్యాలయ పరీక్షల్లో ఉపయోగపడతాయని అధ్యాపకులు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ సత్యనారాయణ, విద్యా సమన్వయకర్త కె. గీత, డాక్టర్ ఎన్. రాజశ్రీ, డాక్టర్ జి. తిరుపతయ్య, డాక్టర్ ఎస్. యమునారాణి, పి. విజయ్‌కుమార్, డాక్టర్ వి. శ్రీనివాసరావు, డాక్టర్ ఆర్. చంద్రసాగర్ తదితరులు పాల్గొన్నారు. ఉపన్యాసకులను కళాశాల అధ్యాపక బృందం సన్మానించింది. కార్యక్రమం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ ) ప్రక్రియను గడువులోపు పూర్తి చేయాలి

### తాసిల్దార్ కే శ్రీనివాస్

**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ జూలై 14**
చిన్నంబావి మండల కేంద్రంలోని అన్ని 17గ్రామపంచాయతీల ఓటరు సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను విజయవంతం చేసేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని. తహసీల్దార్ కె శ్రీనివాస్ కోరారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో విలేకరుల సమావేశంలో తహసిల్దార్ మాట్లాడారు. మండలంలోని 17 గ్రామపంచాయతీల పరిధిలో హైదరాబాద్‌లో నివసిస్తున్న వలస ఓటర్లు అధికంగా ఉండటంతో బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌ఓలు) ఇంటింటి ఎన్యూమరేషన్ నిర్వహించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వలస ఓటర్ల వివరాలను గుర్తించి నమోదు ప్రక్రియ సజావుగా సాగేలా రాజకీయ పార్టీలుసహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఒక వ్యక్తికి ఒకే ప్రాంతంలో మాత్రమే ఓటు ఉండాలని, రెండు ప్రాంతాల్లో ఓటు ఉంటే ఎన్నికల చట్టాల ప్రకారం చర్యలతో పాటు ఏడాది వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. మరణించిన వారు, నకిలీ ఓటర్లు, అర్హత లేని వారు, ఇతర ప్రాంతాలు లేదా విదేశాలకు శాశ్వతంగా వెళ్లిన వారి పేర్లను నిబంధనల మేరకు తొలగిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు అవసరమైన పత్రాలతో గడువులోపు తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతి వార్డు, ప్రతి పోలింగ్ బూత్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతోందని, కార్యక్రమం విజయవంతానికి వివిధ పార్టీల నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు చురుకుగా సహకరించాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తగరం కాన్షిరాం, బిజెపి మండల అధ్యక్షుడు, బొగ్గు కురుమయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు చిన్నమారు, మద్దిలేటి, తిరుపతయ్య, శ్రీమంతుడు ఆంజనేయులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# తాగునీరు వృధా కాకుండా జాగ్రత్తలు

**నీటిని వృధా చేస్తే జరిమానా విధింపు - కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి**



**నిజామాబాదు జులై 14 (మీడియా టుడే ప్రతినిధి):**
ఎక్కడ కూడా తాగునీరు వృధా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరైనా తాగునీటిని వృధా చేస్తే జరిమానాలు విధించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మున్సిపల్ పట్టణ ప్రాంతాల్లో రూ. 10 వేలు, గ్రామ పంచాయతీల పరిధిలో రూ. 5వేల జరిమానా విధించాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం తాగునీటి సరఫరా, సాగునీటి లభ్యత, భూగర్భ జలాల పెంపుదల తదితర అంశాలపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ప్రధాన జలాశయాలైన నిజాంసాగర్, శ్రీరాంసాగర్ రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, తాగు, సాగునీటి అవసరాలకు అవి ఏమేరకు సరిపోతాయి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావం వల్ల ఈసారి వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్నందున, అందుబాటులో ఉన్న నీటి వనరులను ఎంతో జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేకించి తాగునీటిని ఏమాత్రం వృధా చేయకుండా, భవన నిర్మాణాలు వంటి ఇతర అవసరాలకు మళ్లించకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు. ఎక్కడైనా తాగునీటిని వృధా చేస్తే, బాధ్యులకు జరిమానాలు విధించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అన్ని నివాస ప్రాంతాలకు, ప్రజల అవసరాలకు సరిపడా రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ఇరిగేషన్, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు అన్ని నివాస ప్రాంతాలలో తాగునీటి సరఫరా స్థితిగతులను పరిశీలించి సంయుక్తంగా సమగ్ర నివేదికను సమర్పించాలని ఆదేశించారు. వర్షపు నీటిని ఒడిసిపడుతూ, భూగర్భ జలాలు వృద్ధి చెందేలా అవకాశం ఉన్న చోట ఫాంపాండ్స్, ఇతర వాటర్ షెడ్ నిర్మాణాలు జరిపించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యంగా గ్రౌండ్ వాటర్ లెవెల్స్ పడిపోయిన చోట, నీటి వనరుల లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాలలో ప్రాధాన్యత క్రమంలో వీటి నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. ఎక్కడ కూడా తాగునీటి విషయమై ప్రజలు ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. అదేవిధంగా ఖరీఫ్ పంటల సాగుకు ఆయా ప్రాజెక్టుల కింద ఆయకట్టుకు అవసరమైన మొదటి, రెండు తడులు నీటిని అందించేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి ప్రకాశ్, ఆర్.డబ్ల్యూ.ఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# టి.జి. 20 రన్నర్స్‌ను ఘనంగా సన్మానించిన యస్‌బిఐటి

**ఖమ్మం జూలై 14 (మీడియా టుడే)**
**ఖమ్మం నగరం:**
తెలంగాణా లో యువ క్రికెటర్ల నైపుణ్యా ల ప్రదర్శనకు గొప్ప వేదికగా నిలిచిన టి.జి.20 క్రీడలలో రన్నర్స్ గా నిలిచిన ఖమ్మం ఏసెస్ ను స్థానిక యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల మంగళవారం ఘనంగా సన్మానించింది. కళాశాల విద్యార్థుల కేరింతల మధ్య చైర్మన్ గుండాల కృష్ణ, తెలంగాణా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మరియు అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నందిని విక్రమార్క మల్లు అతిథులుగా పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించి సత్కరించారు. తొలి సీజన్‌లోనే టోర్నీ ఆరంభం నుండే అద్భుత ప్రదర్శనతో ఫైనల్స్‌కు చేరుకున్నారని, రానున్న సీజన్‌లలో తప్పకుండా విజయం సాధించి ఖమ్మం కీర్తిను చాటుతామని గుండాల కృష్ణ ఆశాభావం వ్యక్తం చేసారు. జట్టులోని సభ్యులందరు తమ వంతు పాత్ర పోషించడంతోనే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమైనవని నందిని విక్రమార్క మల్లు అభి ప్రాయపడ్డారు. కళాశాల వైస్ చైర్మన్ కే. శ్రీచైతన్య మాట్లాడుతూ కళలు, క్రీడలను ప్రోత్సహిం చడంలో ఖమ్మం జిల్లా ముందుంటుందని, దానికి నిదర్శనమే నేటి ఈ విజయం అని అభిప్రాయ పడ్డారు. రాష్ట్ర స్థాయిలో ఖమ్మం జట్టు నిలవడంతో ఖమ్మం జిల్లా ప్రజల ఆదరాభిమానాలను జట్టు సభ్యులు పొంద గలిగారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాం డెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. రాజ్ కుమార్ జిల్లా జట్టు కెప్టెన్ ఛామా వజ్రేంద్ర మిలింద్, సహేంద్ర విక్రమాదిత్య మల్లులతో పాటు జట్టు సభ్యులను ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జట్టు హెడ్ కోచ్ అభిజీత్ ఛటర్జి, టీమ్ మెంటర్ హరి మోహన్, జట్టు ఫ్రాంచైజ్ ఓనర్ గోపన్న అచ్యుత రావుతో పాటు, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, వివిధ విభాగ అధిపతులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




# డబ్బుల వివాదంతో స్నేహితుడి హత్య: కేసును ఛేదించిన భైంసా పోలీసులు

**భైంసా జూలై 14 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
భైంసా పట్టణంలోని ఆటోనగర్ చోటా బ్రిడ్జి సమీపంలోని మురికి కాలువలో యువకుడి మృతదేహం లభ్యమైన కేసును పోలీసులు స్వల్ప వ్యవధిలోనే ఛేదించారు. డబ్బుల వివాదం కారణంగా స్నేహితుడే యువకుడిని హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు. పోలీసుల వివరాల ప్రకారం, భైంసా పట్టణం న్యూ ఆబాదికి చెందిన నసీర్ అహ్మద్ (27) ఈ నెల 11న మృతదేహంగా లభించాడు. మృతదేహంపై గాయాలు ఉండటంతో మృతుడి తండ్రి మక్బూల్ అహ్మద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా మృతుడి బంధువులు, స్నేహితులను విచారించడంతో పాటు పరిసర ప్రాంతాల సీసీటీవీ ఫుటేజీలు, సెల్‌ఫోన్ కాల్ డేటా (సీడీఆర్) తదితర సాంకేతిక ఆధారాలను పరిశీలించారు. ఈ క్రమంలో మృతుడు చివరిసారిగా తన స్నేహితుడితో కలిసి ఉన్నట్లు గుర్తించారు. విచారణలో గతంలో జరిగిన డబ్బుల వివాదం కారణంగా గ్యారేజీలో ఇద్దరి మధ్య గొడవ జరిగిందని, ఆ సమయంలో స్నేహితుడు రెండు సుత్తులతో నసీర్ అహ్మద్ తలపై దాడి చేసి హత్య చేసినట్లు తేలిందని పోలీసులు తెలిపారు. అనంతరం నేరాన్ని దాచిపెట్టేందుకు మృతదేహాన్ని ఐరన్/సీఓ2 మెషిన్ బాక్సులో ఉంచి, మృతుడి మోటార్‌సైకిల్‌పై తీసుకెళ్లి ఆటోనగర్ చోటా బ్రిడ్జి సమీపంలోని మురికి కాలువలో పడవేసినట్లు వెల్లడించారు. కేసులో భాగంగా మృతుడి మోటార్‌సైకిల్, మొబైల్ ఫోన్, హత్యకు ఉపయోగించిన రెండు సుత్తులు, మృతదేహాన్ని తరలించేందుకు ఉపయోగించిన ఐరన్/సీఓ2 మెషిన్ బాక్స్‌తో పాటు ఇతర భౌతిక, శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీసీటీవీ ఫుటేజీలు, డిజిటల్, శాస్త్రీయ, సాంకేతిక ఆధారాల సహాయంతో కేసును స్వల్ప వ్యవధిలోనే ఛేదించినట్లు పోలీసులు తెలిపారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను భైంసా ఏఎస్పీ సాయి కుమార్, భైంసా టౌన్ ఇన్‌స్పెక్టర్ మీడియా సమావేశంలో వెల్లడించారు. కేసుపై తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నట్లు తెలిపారు.

# ఓటరు ఫారాల ఆన్లైన్ ప్రక్రియ వేగవంతం చేయాలి'

చిలుకూరు :-జులై 14(మీడియా టుడే )



చిలుకూరు మండలంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఓటర్ల నుంచి స్వీకరించిన ఫారాలను వెంటనే ఆన్లైన్ చేయాలని తహశీల్దార్ ధ్రువకుమార్, ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న ఆన్లైన్ ప్రక్రియను పరిశీలించారు. ఓటర్లు సరైన వివరాలతో ఫారాలు నింపి బీఎల్వోలకు అందించాలని కోరారు. కార్యక్రమంలో బీఎల్వోలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు

# న్యూసెన్స్‌కు పాల్పడితే స్వచ్ఛ భారత్ శిక్షే!

- మల్లాపూర్‌లో గొడవపడిన వ్యక్తిపై కేసు
- ఒక రోజు కమ్యూనిటీ సేవ చేయాలని ఎల్‌బీనగర్ కోర్టు ఆదేశం
- ప్రజా ప్రశాంతతకు భంగం కలిగిస్తే కఠిన చర్యల హెచ్చరిక

ఉప్పల్, జూలై 14 (మీడియా టుడే ప్రతినిధి):



మల్లాపూర్ ఎన్‌టీఆర్ నగర్‌లో న్యూసెన్స్‌కు పాల్పడి గొడవకు దిగిన వ్యక్తికి ఎల్‌బీనగర్ న్యాయస్థానం ఒక రోజు స్వచ్ఛ భారత్ కమ్యూనిటీ సేవ శిక్ష విధించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన వికాస్ కుమార్ తనతో పాటు ఉన్న వ్యక్తులతో కలిసి మల్లాపూర్ ఎన్‌టీఆర్ నగర్‌లో న్యూసెన్స్ సృష్టించి గొడవకు దిగాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని ఎల్‌బీనగర్ న్యాయస్థానంలో హాజరుపరిచారు. విచారణ అనంతరం న్యాయమూర్తి నిందితుడికి ఒక రోజు స్వచ్ఛ భారత్ కమ్యూనిటీ సేవ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ప్రశాంతతకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

# రోడ్డు ప్రమాద బాధితుడికి ఎమ్మెల్యే పరామర్శ

- పాలోమీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న
సుబ్రమణ్యంను కలిసిన బండారి లక్ష్మారెడ్డి
- ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో ఆరా
- మెరుగైన వైద్యం అందించాలని సూచన

ఉప్పల్, జూలై 14 (మీడియా టుడే ప్రతినిధి):



కాప్రా డివిజన్ శంకు కాలనీకి చెందిన సుబ్రమణ్యం రోడ్డు ప్రమాదంలో గాయపడి డాక్టర్ ఏఎస్‌రావు నగర్‌లోని పాలోమీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. సుబ్రమణ్యం ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. బాధితుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అత్యవసర వాహనాల ఆకస్మిక తనిఖీలు

-తనిఖీలు నిర్వహించిన ఫ్లీట్ హెడ్ ఆఫీసర్ సూర్య నారాయణ

మీడియా టుడే ప్రతినిధి
నిజామాబాద్ జిల్లా జూలై 14 :



నిజామాబాద్ నగరంలో మరియు ప్రభుత్వ అత్యవసర సేవల వాహనాల పనితీరును, వాటి నాణ్యతను పరిశీలించడానికి ఉన్నతాధికారులు ఈ అకస్మిక తనిఖీలు చేపట్టారు. తనిఖీ చేసిన ప్రాంతాలు డిచ్‌పల్లి, జక్రాన్‌పల్లి, ఆర్మూర్ మండలాలు. పాల్గొన్న ముఖ్య అధికారులు స్టేట్ ఫ్లీట్ హెడ్ ఆఫీసర్ సూర్య నారాయణ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ పీఎం జనార్ధన్ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఇంజనీర్ ఈ.ఎం.ఈ స్వరాజ్ తనిఖీలోని ముఖ్య అంశాలువాహనాల ఫిట్‌నెస్ 108 అంబులెన్స్ 1962 పశువైద్య సేవలు మరియు 102 తల్లీ పిల్లల ఎక్స్‌ప్రెస్ వాహనాల సాంకేతిక స్థితిని పరిశీలించారు. మందుల లభ్యత వాహనాలలో రోగులకు, పశువులకు అవసరమైన అత్యవసర మందులు, ఆక్సిజన్ సిలిండర్లు మరియు వైద్య పరికరాలు సక్రమంగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. సిబ్బంది అలర్ట్‌నెస్ అత్యవసర సమయాల్లో సిబ్బంది. స్పందించే తీరుపై మరియు రికార్డుల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు.

# ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

- మల్లాపూర్ డివిజన్‌లో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ పరిశీలన
- అర్హులైన ఓటర్లకు ఇబ్బందులు లేకుండా చర్యలకు సూచన
- పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశం

ఉప్పల్, జూలై14 (మీడియా టుడే ప్రతినిధి):



మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్‌లో భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లతో సమావేశమైన ఆయన, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించాలని, ఎస్ఐఆర్ దరఖాస్తు ఫారాలను అందజేసి గడువులోపు సమర్పించేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో నమోదయ్యేలా అధికారులు, పార్టీ ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించాలి

## జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మీడియా టుడే జూలై 14:

నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మంగళవారం దస్తురాబాద్, కడెం మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఆయా మండలం లోని కేజీబీవీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన చేపట్టారు. ముందుగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తూ, ప్రైవేటుకు దీటుగా నాణ్యమైన విద్యను అందించాలని ఎస్ వో ను ఆదేశించారు. విద్యార్థులు, అధికారుల సంఖ్య, ప్రస్తుత హాజరు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాన్ని పరిశీలించారు. అనంతరం దస్తురాబాద్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని వసతులను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడుతూ, రోజువారీగా సరాసరి ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య, అందిస్తున్న వైద్య చికిత్సలు, వైద్యులు, సిబ్బంది సంఖ్య తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తప్పనిసరిగా సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు చికిత్సలు అందించాలన్నారు. ఆసుపత్రిలోని పలు విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రికి సంబంధించి అన్ని రకాల రిజిస్టర్లను తనిఖీ చేసి, ఎప్పటికప్పుడు రికార్డులను పకడ్బందీగా నమోదు చేయాలని తెలిపారు. అనంతరం దస్తురాబాద్ లో జరుగుతున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను పరిశీలించారు. మొత్తం ఓటర్ల సంఖ్య, పంపిణీ పూర్తిచేసిన ఎన్యుమరేషన్ ఫారముల డిజిటలైజేషన్, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆన్ లైన్ ప్రక్రియ వెంటనే ముగించాలని ఆదేశించారు. అనంతరం కడెం మండలంలో కలెక్టర్ పర్యటించారు. ముందుగా మండల కేంద్రంలోని కేజీబీవీని తనిఖీ చేశారు. పదవతరగతి విద్యార్థులతో మాట్లాడుతూ, ప్రతిరోజు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారో లేదో అడిగి తెలుసుకున్నారు. పలు విషయాల్లో విద్యార్థులకు క్విజ్ పోటీ నిర్వహించి, విద్యార్థులకు పెన్నులు బహుమతులుగా ఇచ్చారు. సమాధానాలు చెప్పిన విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు. క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆసుపత్రికి సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు వైద్యులంతా ప్రజలకు అందుబాటులో ఉంటూ చికిత్సలు అందించాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారముల డిజిటలైజేషన్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట డీఈవో భోజన్న, డిఎంహెచ్ఓ రాజేందర్, తహసిల్దార్లు కనక యాదవ రావు, ఖాజా మొయినుద్దీన్, ఎంఈఓ లు గంగాధర్, శ్రీనివాస్ రెడ్డి, దస్తురాబాద్ సర్పంచ్ గోపాల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా

**ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు చలో సచివాలయం**

**విద్యా శాఖకు మంత్రి కరువయ్యారా - ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్**

రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్ మీడియా టుడే , జూలై 14

రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎఐఎస్ఎఫ్ (రాష్ట్ర శాఖ)తో పాటు వివిధ వామపక్ష విద్యార్థి సంఘాలు చేపట్టిన "చలో సచివాలయం" కార్యక్రమశీ ఉద్రిక్తతకు దారితీసింది. భారీ సంఖ్యలో విద్యార్థులు సచివాలయం వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడ్డుకుని నాయకులను అదుపులోకి తీసుకున్నారు. సచివాలయం సమీపంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. విద్యార్థి నాయకులు, పోలీసుల మధ్య తీవ్ర తోపులాట చోటుచేసుకుంది. నిరసనకారులను చెదరగొట్టిన పోలీసులు పలువురు నాయకులను అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల విడుదలపై ఆధారపడి ఉందని, ప్రభుత్వం వెంటనే పెండింగ్ నిధులను విడుదల చేసి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకులను అరెస్ట్ చేసి పంజాగుట్ట పోలీస్ స్టేషన్లకు తరలించరు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థుల డిమాండ్లపై స్పందించి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల



చేయాలని విద్యార్థి సంఘాలు మరోసారి డిమాండ్ చేశాయి. ఈ కార్యక్రమంలో పాల్గొని అరెస్టయిన ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పెండెల అధిత్య నాయకులు అక్షయ్, వినీత్, ప్రశాంత్ లు ఉన్నారు

# ఈ నెల 20న క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఎల్ఐజీ ఇండ్లకు శ్రీకారం

**- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి - దశలవారీగా లక్ష ఇండ్ల నిర్మాణం**

**పైలట్ ప్రాజెక్టుగా నియోజకవర్గానికి వెయ్యి ఇండ్ల వరకు నిర్మాణం**

**గ్రామీణ ప్రాంతాల్లో మొదలైన ఇందిరమ్మ ఇళ్ల విప్లవం... ఇప్పుడు పట్టణ పేదల జీవితాల్లోకి**



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 14:

గ్రామీణ ప్రాంతాలల్లో ఇందిరమ్మ ఇండ్లతో పెద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రజా ప్రభుత్వం ఇప్పుడు అదే సంకల్పంతో క్యూర్ ప్రాధిలోని పేదల సొంతింటి స్వప్నాన్ని నిజం చేసేందుకు మరో చారిత్రాత్మక అడుగు వేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ఓ పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా క్యూర్ పరిధిలో దశల వారీగా లక్ష ఎల్.ఐ.జి. ఇందిరమ్మ ఇండ్లను నిర్మించబోతున్నామని, ఇందుకు సంబంధించి ఇప్పటికే పరిపాలన అనుమతులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయం క్యూర్ పరిధిలో ఎల్ఐజీ ఇందిరమ్మ ఇండ్ల పై హౌసింగ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఎల్ఐజీ ఇండ్ల పథకానికి శ్రీకారం చూడుతున్నామని ప్రకటించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, హైదరాబాద్ జిల్లా మంత్రి మహ్మద్ అజారుద్దీన్‌తో కలిసి పథకానికి సంబంధించిన విదివిధానాలను, దరఖాస్తుల ఆహ్వానం, అర్హతలు, టెండర్ల ప్రక్రియ, అమలు విధానం తదితర పూర్తి మార్గదర్శకాలను ప్రకటిస్తామని వివరించారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో క్యూర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఎల్ఐజీ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, తొలి దశలో పైలట్ ప్రాజెక్టుగా ప్రతి నియోజకవర్గానికి కనీసం 500 చొప్పున ఆయా స్థానిక పరిస్థితులనుబట్టి అవసరమైన చోట వెయ్యి వరకు నిర్మిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం ఎలాంటి ముందుచూపు లేకుండా, హైదరాబాద్ నగరానికి 30 నుంచి 40 కిలోమీటర్ల దూరంలో అరకొరగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించడంవల్ల తమ జీవనోపాధి దెబ్బతింటుందని, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కోల్పోతామనే ఆందోళనతో చాలామంది అక్కడ నివసించలేకపోయారని అన్నారు. తమ ప్రభుత్వం మాత్రం పేదల జీవన వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుని వారు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలోనే, వారి ఉపాధి, పిల్లల విద్య, వైద్య సౌకర్యాలు, రవాణా వంటి అంశాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకొని అత్యంత ముఖ్యమైన ప్రాంతాలల్లో కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లను నిర్మిస్తున్నామని, ఆ స్థలములో వారికి వాటా ఇస్తూ యాజమాన్య హక్కు కల్పిస్తూ వారి కుటుంబాలకు శాశ్వత ఆర్థిక భద్రతను కల్పిస్తున్నామన్నారు. క్యూర్ పరిధిలో హైదరాబాద్, సైబరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నియోజకవర్గాలల్లో స్థలాలను గుర్తించడం జరిగిందని, ఈ స్థలాలను ఇప్పటికే హౌసింగ్ విభాగం పొజిషన్ లోకి తీసుకుందని, ఎక్కడ ఎన్ని ఇండ్లు, ఎన్ని అంతస్తులు నిర్మించాలి, ఒక్కో ప్లాట్ విస్తీర్ణం, బిల్డింగ్ డిజైన్ లను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి రెండు, మూడు రోజులల్లో తుది రూపును ఇస్తామని వెల్లడించారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూలై 14:

జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో మొదటి దశ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతి, రెండో దశ మంజూరుకు లబ్ధి దారుల ఎంపికకు సర్వే నిర్వహణ, వ్యక్తి గత మరుగుదొడ్ల నిర్మాణం, విబిజీ రాంజీ ఉపాధిహామీ పథకం తదితర అంశాలపై గృహ నిర్మాణ, పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ?ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. ? మొదటి దశలో 4437 ఇళ్ళు మంజూరు చేశామని వాటిలో 712 మంది లబ్ధిదారులు ఇంకా పనులు ప్రారంభించలేదని, అట్టి లబ్దిదారులకు అవగాహన కల్పించి ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రెండో దశ ఇళ్ల మంజూరుకు గుర్తించిన 4073 లబ్ధిదారులలో 2760 సర్వే పూర్తి అయిందని మిగిలినవి సర్వే ప్రారంభించాలని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి లబ్ధి చేకూరేలా ఈ సర్వే అత్యంత పారదర్శకంగా చేపట్టాలని తెలిపారు. నిధుల వినియోగం, నిర్మాణ నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, అధికారులు నిరంతరం క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ పనుల ప్రగతిని పర్యవేక్షించాలని తెలిపారు. గృహ నిర్మాణ, పంచాయతీ రాజ్, మున్సిపల్ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో ఎప్పటికపుడు నిర్మాణ దశలను పోర్టల్ లో అప్ లోడ్ చేయాలని సూచించారు. వ్యక్తి గత మరుగుదొడ్ల నిర్మాణాలకు 3740 మందిని గుర్తించామని ఇప్పటి వరకు 591 మంజూరు చేసినట్లు తెలిపారు. మిగిలినవి వెంటనే చేపట్టేలా లబ్ధి దారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి శ్రీకాంత్, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, అన్ని మండలాల ఎంపిడివోలు, గృహ నిర్మాణ శాఖ డీఈలు, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ప్రయోజనాలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించింది: బండారి లక్ష్మారెడ్డి

- తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మీడియా సమావేశం
- మేడిగడ్డ వద్ద నీటి వృథాపై ఆందోళన - ఎన్డీఎస్ఏ పేరుతో పంపులు ప్రారంభించడంలో నిర్లక్ష్యమని విమర్శ



**ఉప్పల్, జూలై 14 (మీడియా టుడే ప్రతినిధి):** తెలంగాణ భవన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మీడియా సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతుల ప్రయోజనాలను పక్కనపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలకే ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు.మేడిగడ్డ వద్ద లక్ష క్యూసెక్కుల నీరు వృథాగా పోతుండగా, రాష్ట్రంలో ప్రజలు సాగు, తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎన్డీఎస్ఏ పేరుతో కన్నెపల్లి పంపులను ప్రారంభించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. మెట్రో అంశంపై కేంద్రానికి లేఖలు రాసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎన్డీఎస్ఏ అంశంపై ఎందుకు లేఖ రాయడం లేదని ప్రశ్నించారు.

# చెరువుల అభివృద్ధికి హైడ్రా కమిషనర్‌కు ఎమ్మెల్యే వినతి

- పటేల్‌కుంట, రామంతాపూర్ చిన్న చెరువుల్లో గుర్రపు డెక్క తొలగించాలని విజ్ఞప్తి
- పూడిక తొలగించి చెరువుల సామర్థ్యం పెంచాలని సూచన
- వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ స్టేజ్‌ల ఏర్పాటుకు ప్రతిపాదన



**ఉప్పల్, జూలై 14(మీడియా టుడే ప్రతినిధి):** ఉప్పల్ నియోజకవర్గంలోని చెరువుల అభివృద్ధి, ప్రజారోగ్య పరిరక్షణకు చర్యలు చేపట్టాలని కోరుతూ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు వినతిపత్రం అందజేశారు.నాచారం పటేల్‌కుంట చెరువు, రామంతాపూర్ చిన్న చెరువులో గుర్రపు డెక్క విస్తరించడంతో దోమల వ్యాప్తి పెరిగి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటూ, వెంటనే వాటిని తొలగించాలని కోరారు. అలాగే నియోజకవర్గంలోని అన్ని చెరువుల్లో పూడిక తొలగించి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు.చెరువుల సుందరీకరణలో భాగంగా వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ స్టేజ్‌లను ఏర్పాటు చేసి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణంతో పాటు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్‌ను కోరారు.

# ఎస్ఐఆర్ సర్వే పురోగతిపై ఎమ్మెల్యే సమీక్ష

- జోనల్ కమిషనర్‌తో సమావేశం
- ప్రజలకు ఇబ్బందులు లేకుండా సర్వే పూర్తి చేయాలని సూచన
- మార్గదర్శకాల మేరకు సకాలంలో పూర్తి చేస్తామని అధికారుల హామీ



**ఉప్పల్, జూలై14 (మీడియా టుడే ప్రతినిధి):** ఉప్పల్ నియోజకవర్గంలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) సర్వే పురోగతిపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జోనల్ కమిషనర్ రాధిక గుప్తతో జోనల్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.సర్వే ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రతి కుటుంబానికి సర్వే పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది మరింత చురుకుగా వ్యవహరించాలని కోరారు.ఎస్ఐఆర్ సర్వే పురోగతిని ఎమ్మెల్యేకు వివరించిన జోనల్ కమిషనర్ రాధిక గుప్త, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు సర్వేను సకాలంలో పూర్తి చేసేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

# SIR కార్యక్రమం అమలు తీరును పరిశీలన



**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 14 న్యూస్,** భారతీయలి జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా జాతీయ కార్యదర్శి , రాజ్యసభ సభ్యురాలు , మన రాష్ట్ర SIR ఇన్‌చార్జ్ శ్రీమతి అల్కా సింగ్ గుజ్జర్ గారు ఈరోజు తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లాలో పర్యటించారు.ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ బూత్‌లను సందర్శించి, SIR కార్యక్రమం అమలు తీరును పరిశీలించి, సంబంధిత అధికారులకు మరియు పార్టీ నాయకులకు అవసరమైన సూచనలు చేశారు.సదా మీ సేవలో మీ విజయలక్ష్మి రాజు ముదిరాజ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి

# ఇంచెంచేరువుపల్లిలో ఘనంగా 'శీతల భవాని' పండుగ: పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని మొక్కులు



**ములుగు రూరల్ జులై 14,(మీడియా టుడే )** ఇంచెంచేరువుపల్లి గ్రామంలో లంబాడీ సమాజం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే సాంప్రదాయ 'శీతల భవాని' పండుగ వేడుకలు గ్రామ సర్పంచ్ సవవత్ ఇస్రా మరియు ఉపసర్పంచ్ సరిత రాజు గారి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా, ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామంలోని పాడి పంటలు, అష్టైశ్వర్యాలు, సిరి సంపదలు ఎల్లప్పుడూ సమృద్ధిగా చేకూరాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ శీతల భవాని మాతకు గ్రామస్తులందరూ భక్తిశ్రద్ధలతో మనస్ఫూర్తిగా మొక్కులు సమర్పించుకున్నారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడంతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.

# గ్రామ కుల పెద్ద మనుషులకు ఎస్ఐ బెదిరింపులు

## -ఎస్సై పై చర్యలు తీసుకోవాలని వీడిసి సభ్యుల డిమాండ్



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 14 :** నందిపేట గ్రామ కుల పెద్ద మనుషులకు ఎస్ఐ ఎండిఓ ఆఫీస్ కు రావాలని చెప్పి పిలిచి బెదిరించడం జరిగిందని నందిపేట గ్రామానికి సంబంధించిన గ్రామాభివృద్ధి కమిటీ స్థలంలో గత 15 సంవత్సరాల క్రితం గ్రామ ప్రజల సొంత నిధులతో భవనం నిర్మించుకోవడం జరిగింది. గత నాలుగు సంవత్సరాల క్రితం ప్రభుత్వం సిడిపి నిధుల ద్వారా 10 లక్షల రూపాయలతో మిగిలిన అభివృద్ధి కార్యక్రమాల కొరకు నిధులు అందించి కలెక్టర్ ప్రొసీడింగ్ కాపీ ఇవ్వడం జరిగింది. దానికి సంబంధించిన అటెండర్ అగ్రిమెంట్లు కూడా గతంలోనే జరిగే పనులు పెండింగ్లో నడుస్తున్నాయి అంతలో గ్రామ నూతన సర్పంచ్ అదే స్థలంలో మహిళా భవనం నిర్మిస్తాను అంటూ అదే స్థలంలో తీర్మానం చేసి వివాదానికి దారి తీశాడు మా స్థలంలో మీరు ఏ విధంగా నిబంధనల విరుద్ధంగా తీర్మానం చేస్తారు. మాకు కలెక్టర్ ప్రొసీడింగ్ ఆర్డర్ కాపీలు ఉండగా ఏ విధంగా తీర్మానం చేస్తారని ఇది నిబంధనలకు విరుద్ధమని గ్రామ పెద్ద మనుషులు సర్పంచుకు చెప్పిన వినిపించుకోకుండా గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులపై గత 15 రోజుల క్రితం ఎఫ్ఐఆర్ చేయించడం జరిగింది. ఎస్సై రాత్రి 9:30 వరకు కంప్లైంట్ రాలేదని చెప్పి ఉదయం ఏడు గంటలకే ఎఫ్ఐఆర్ చేసి సంబంధిత వ్యక్తులను పిలిపించి బెదిరించడం జరిగిందని, ఎండిఓ ఆఫీస్ కు రావాలని పిలిచి కేసులు చేస్తాను మీరు వెయ్యి మంది వస్తే పదివేల మంది పోలీసులతో ఏం చేయాలో మాకు తెలుసు ఎంతమంది వచ్చినా మీ ఇద్దరి మీదనే కేసులు చేస్తానని నందిపేట గ్రామ మున్నూరు కాపు పెద్దమనిషి మంతెన శీనును బెదిరించడం జరిగింది. ఇది మీరు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం సరికాదని చెప్పిన వారిని కూడా మీరు ఎవరితో మాట్లాడడం నాకు సంబంధం లేదు మీరు ఏం చేస్తారో చేసుకోండి నేనేం చేయాలో చేస్తాను అని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతూ ఒక ఎస్సై ఎండిఓ ఆఫీస్ సాక్షిగా బెదిరించడం సిగ్గుచేటని చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని నియంతల వ్యవహరిస్తున్న ఎస్సై పైన చర్యలు తీసుకోవాలని వీడిసి సభ్యులు కోరుతున్నారు.

# స్మశాన వాటిక పరిశుభ్రత పనులను పరిశీలించిన మున్సిపల్ ఛైర్మన్ శ్రీ చింతల చంద్రారెడ్డి

**హాలియా టౌన్ నల్లగొండ జిల్లా మీడియా టుడే రిపోర్టర్** హాలియా మున్సిపాలిటీ స్మశాన వాటిక పరిశుభ్రత పనులను పరిశీలించిన ఛైర్మన్ చింతల చంద్రారెడ్డి గారు. హాలియాలోని ఇబ్రహీంపేట పాత బ్రిడ్జి సమీపంలోని స్మశాన వాటికను సందర్శించి పరిశుభ్రత పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా స్మశాన వాటికలో పెరిగిన కంపచెట్లను జేసీబీ సహాయంతో తొలగించి, అక్కడ పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని మున్సిపల్ శానిటేషన్ సిబ్బందితో పూర్తిగా తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా చేయించారు. స్మశాన వాటికను ప్రజలందరికీ సౌకర్యవంతంగా, పరిశుభ్రమైన వాతావరణంలో ఉపయోగపడేలా అభివృద్ధి చేసి వినియోగంలోకి తీసుకురావడానికి మున్సిపాలిటీ చర్యలు చేపడుతోందని తెలిపారు. అదేవిధంగా హాలియా పట్టణంలోని వ్యాపారస్తులు మరియు ప్రజలను ఉద్దేశించి, రోడ్లపై చెత్త వేయవద్దని సూచించారు.ప్రతిరోజూ సాయంత్రం మున్సిపల్ ట్రాక్టర్ ఇంటింటికీ,వ్యాపార ప్రాంతాలకు వచ్చి చెత్తను సేకరిస్తుందని,చెత్తను తప్పనిసరిగా మున్సిపల్ వాహనానికే అందించాలని కోరారు.రోడ్లపై లేదా బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే సంబంధిత వ్యక్తులపై మున్సిపల్ నిబంధనల ప్రకారం జరిమానాలు విధించబడతాయని హెచ్చరించారు .మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం మన ఆరోగ్యాన్ని కాపాడుకుందాం" అనే సందేశంతో ప్రజలందరూ పరిశుభ్రత పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



# స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యుల సమగ్ర ఆరోగ్య స్క్రీనింగ్


## -జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



**మహబూబ్‌నగర్. మీడియా టుడే ప్రతినిధి జూలై 14:-** మహబూబ్‌నగర్ జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్న ఐదు మండలాల స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యుల సమగ్ర ఆరోగ్య స్క్రీనింగ్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా అధికారులతో పాటు మండల సమాఖ్య అధ్యక్షులు, సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె ఈ మేరకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆరోగ్య స్క్రీనింగ్ కార్యక్రమం ఆశించిన స్థాయిలో పురోగతి సాధించకపోవడంపై ఆరా తీశారు. మహిళలకు ఆరోగ్య పరీక్షల వల్ల కలిగే ప్రయోజనాలపై విస్తృతంగా అవగాహన కల్పించి, వారిని స్వచ్ఛందంగా పరీక్షలకు హాజరయ్యేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే గ్రామీణాభివృద్ధి శాఖ, వైద్య ఆరోగ్య శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని పేర్కొన్నారు మహబూబ్‌నగర్ రూరల్, భూత్‌పూర్, సి.సి.కుంట, దేవరకద్ర, హన్వాడ మండలాల్లో ప్రతిరోజూ ఎంతమంది మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారో మండలాల వారీగా నివేదికలను తప్పనిసరిగా సమర్పించాలని ఆదేశించారు. ప్రతి మండలంలో కార్యక్రమ పురోగతిని రోజువారీగా పర్యవేక్షిస్తూ నివేదికలను తన కార్యాలయానికి పంపాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఆరోగ్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా, పరీక్షల అనంతరం తీసుకోవాల్సిన చర్యలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షల ఫలితాలు మహిళలకు సకాలంలో అందేలా చూడడంతో పాటు, అవసరమైన వైద్య సలహాలు, చికిత్స, మందుల వినియోగం, తదుపరి ఫాలోఅప్ తప్పనిసరిగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షల నివేదికలు మహిళల మొబైల్ ఫోన్లకు చేరని సందర్భాల్లో ప్రత్యామ్నాయంగా ముద్రిత ప్రతులను అందించే విధానాన్ని అమలు చేయాలని సూచించారు.ఆరోగ్య పరీక్షల్లో రక్తపోటు, మధుమేహం, రక్తహీనత వంటి సమస్యలు గుర్తించిన మహిళలకు సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు వెంటనే కౌన్సెలింగ్ నిర్వహించి, అవసరమైన చికిత్స అందించాలని తెలిపారు. అలాగే, మహిళలు సూచించిన మందులను క్రమం తప్పకుండా వినియోగిస్తున్నారా లేదా అనే అంశాన్ని కూడా పర్యవేక్షించాలని ఆదేశించారు.స్వయం సహాయక సంఘాల మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించడంతో పాటు, ఇతర మహిళలకు కూడా ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పిస్తూ, ఉదయపు నడక, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం వంటి మంచి అలవాట్లను ప్రోత్సహించాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని అదనపు పనిగా కాకుండా ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచే బాధ్యతగా అధికారులు, సిబ్బంది భావించి సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ ఖుష్బూ గుప్తా స్పష్టం చేశారు. అమలులో ఎక్కడైనా సమన్వయ సమస్యలు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, గ్రామీణాభివృద్ధి శాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పరస్పర సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, డి.ఆర్.డి.ఓ నరసింహులు, డి.ఎం.హెచ్.ఓ డా. ఎ. శ్రీనివాసులు, ఎ.పి.ఎం.లు, డి.పి.ఎం.లు, మండల సమాఖ్య అధ్యక్షులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల నమోదు డిజిటలైజేషన్‌పై జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆకస్మిక తనిఖీ.

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూలై 14):** నాగర్ కర్నూలు జిల్లాలో ఓటర్ నమోదు డిజిటలైజేషన్ పై జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ పాటిల్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 24లోపు పట్టణంలోని 31 పోలింగ్ కేంద్రాల్లో 100% డిజిటలైజేషన్ పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.ప్రతి అర్హ ఓటరిని ఇంటింటికీ వెళ్లి వివరాలు నమోదు చేయాలని బీఎల్ఓలకు సూచించారు. ఓటర్ల వివరాలు ఎలాంటి పొరపాట్లు లేకుండా డిజిటల్ విధానంలో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 112వ పోలింగ్ కేంద్రంలో 1,199 ఓటర్లలో ఇప్పటివరకు 32% మాత్రమే డిజిటలైజేషన్ పూర్తి అయిందని,113వ పోలింగ్ కేంద్రంలో 1,540 ఓటర్లలో 33% మాత్రమే నమోదు పూర్తి అయ్యిందని,ప్రతి రోజు కనీసం 60 మంది ఓటర్ల వివరాలు నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు.మిగిలిన ఓటర్ల వివరాలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. నాగర్‌కర్నూల్ పట్టణంలో మొత్తం 31 పోలింగ్ కేంద్రాలు, 35,536 మంది నమోదిత ఓటర్లు ఉన్నారని, మంగళవారం ఉదయం 8 గంటల వరకు 14,867 మంది ఓటర్ల వివరాలే డిజిటలైజేషన్‌లో నిర్లక్ష్యానికి తావులేదని అధికారులకు కలెక్టర్ హెచ్చరించారు. రోజువారీ పురోగతిని సమీక్షిస్తూ లక్ష్య సాధన దిశగా పనిచేయాలని అవసరమైతే అదనపు సిబ్బందిని వినియోగించాలని,ఇంట్లో లేని ఓటర్లను మళ్లీ సంప్రదించి వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు.రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, బీఎల్ఓలు, బీఎల్ఏలు



సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రజల్లో అవగాహన కల్పించి ప్రతి ఓటరు భాగస్వామి అయ్యేలా చర్యలు చేపట్టాలని,ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నాణ్యతతో డిజిటలైజేషన్ పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

# నూతనంగా నియామకమైన మండల కాంగ్రెసు పార్టీ కమిటీకి,పిఏసీఎస్ పాలకమండలికి సన్మానం



**మీడియా టుడే, జూలై14/ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మంగళవారం రోజు కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో నూతనంగా నియామకమైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కందడి అనంతరెడ్డికి, కార్యనిర్వాహక అధ్యక్షుడు ముద్దసాని సిద్దయ్య గౌడ్ కి, మండల ప్రధాన కార్యదర్శి జన్నాయికోడే నగేష్ కి, పిఏసీఎస్ చైర్మన్ గా నియామకమైన యాస లక్ష్మారెడ్డికి,పిఏసీఎస్ డైరెక్టర్లు పోతగానీ మల్లేశం గౌడ్ కి, ఋషి ధనుంజయ్య కి, శ్రీరాములు కి, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు బత్తినీ ఉప్పలయ్య గౌడ్ కి,పిఏసీఎస్ మాజీ డైరెక్టర్ ఎగ్గిరి యాదగిరి ఘనంగా శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమై బాధ్యతలు స్వీకరించిన నాయకులు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, కాంగ్రెసు పార్టీని మండలంలో మరింత బలోపేతం చేసేందుకు అందరూ సమిష్టిగా కలిసి పనిచేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతనంగా నియామకమైన కాంగ్రెస్ మండల కమిటీ సభ్యులకు,పిఏసీఎస్ పాలకమండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్ఐఆర్ సర్వేపై విస్తృత ప్రచారానికి ఎమ్మెల్యే ఆదేశం

- ప్రతి డివిజన్‌లో ఆటో మైక్‌ల ద్వారా అవగాహన
- ప్రతి అర్హ ఓటరు సర్వేలో పాల్గొనేలా ప్రచారం
- సర్వేను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు

**ఉప్పల్, జూలై14 (మీడియా టుడే ప్రతినిధి):**
ఉప్పల్ నియోజకవర్గంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) సర్వేపై విస్తృత ప్రచారం నిర్వహించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ప్రతి డివిజన్‌లో ఆటో మైక్‌ల ద్వారా కాలనీలు, బస్తీలు, వీధుల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఎస్ఐఆర్ సర్వే ప్రాముఖ్యతను వివరించి, అర్హులైన ప్రతి ఓటరు తప్పనిసరిగా సర్వేలో పాల్గొనేలా చర్యలు చేపట్టాలని కోరారు. "ప్రతి ఓటు విలువైనదే.. ప్రతి ఓటరు ఎస్ఐఆర్ సర్వేలో తప్పనిసరిగా పాల్గొనాలి" అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.00

# పిట్లం గ్రామ పంచాయతీని తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్

**మీడియా టుడే, కామారెడ్డి జిల్లా పిట్లం, జూలై 14:**



పిట్లం గ్రామ పంచాయతీని జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారుఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న ప్రత్యేక ఎన్యుమరేషన్ (ూ×=) ఫారాల నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఫారాల నమోదు, ధృవీకరణ పనులు వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.అలాగే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఫారాల నమోదును పూర్తి చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు నమోదు అయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు.ఈ తనిఖీలో సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్ పంచాయతీ కార్యదర్శి బలరాం అధికారులు, సిబ్బంది, బీఎల్ఓలు పాల్గొన్నారు.

# శ్రీ సువర్చలాదేవి సమేత అభయశ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా జలాభిషేకం సమృద్ధిగా వర్షాలు, పాడి పంటల కోసం ప్రత్యేక ప్రార్థనలు

## భక్తిశ్రద్ధలతో పాల్గొన్న కోటయ్య క్యాంపు గ్రామ ప్రజలు

**మీడియా టుడే: నిజామాబాద్ జిల్లా (జూలై 14): వర్ని మండలం:**




నిజామాబాద్ జిల్లా వర్ని మండలం కోటయ్య క్యాంపు గ్రామంలో వెలసిన శ్రీ సువర్చలాదేవి సమేత అభయశ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక జలాభిషేకాలు, పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.గ్రామంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, రైతుల పాడి పంటలు బాగా పండాలని భక్తులు ఆకాంక్షించారు. గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, ఐశ్వర్యాలతో జీవించాలని స్వామివారికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఉదయం నుంచే గ్రామ ప్రజలు, హనుమాన్ భక్తులు కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకుని పవిత్ర జలాలతో స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణం "జై శ్రీరామ్", "జై హనుమాన్" నామస్మరణలతో భక్తిమయ వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ పుణ్య కార్యక్రమంలో పంతం శంకర్, బుర్ర స్వామి గౌడ్, శీలమంతుల నందేశ్, వంజరి రజినీకాంత్, నీలం నాగరాజు, వరికుప్పల మైసయ్య, పెనుబర్తి శ్రీనివాసరావు మరియు గ్రామానికి చెందిన భక్తులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వాహనాల తనిఖీల్లో మైనర్ల డ్రైవింగ్ పై ప్రత్యేక దృష్టి

## -మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాహుల్ కుమార్

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 14 :**



ఆర్మూర్ నియోజకవర్గ పరిధిలో మైనర్లు వాహనాలు నడపకుండా నిరోధించేందుకు రవాణా శాఖ ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు మోటార్ వాహనాల ఇన్‌స్పెక్టర్ రాహుల్ కుమార్ తెలిపారు. తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు ద్విచక్ర లేదా నాలుగు చక్రాల వాహనాలు నడిపేందుకు అనుమతించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. మైనర్లు వాహనం నడుపుతూ పట్టుబడితే మోటార్ వాహనాల చట్టం, 1988 లోని సెక్షన్ 199ూ ప్రకారం వాహన యజమాని లేదా సంరక్షకుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఇందులో రూ.25,000 వరకు జరిమానా, జైలు శిక్ష, వాహనం రిజిస్ట్రేషన్‌ను ఒక సంవత్సరం పాటు రద్దు చేయడం వంటి చర్యలు ఉండవచ్చని పేర్కొన్నారు. అదనంగా, నేరానికి పాల్పడిన మైనర్‌కు 25 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు డ్రైవింగ్ లైసెన్స్ మంజూరు చేయరాదనే నిబంధన కూడా వర్తిస్తుందని వివరించారు. ఇటీవల నిర్వహించిన తనిఖీల్లో మైనర్లు నడిపిన వాహనాలపై కేసులు నమోదు చేసి, సంబంధిత వాహన యజమానులు మరియు తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రాహుల్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతోనే సురక్షితమైన సమాజాన్ని నిర్మించవచ్చని అన్నారు.

# జాన్సన్ గ్రామర్ స్కూల్ వద్ద ముంపు నివారణకు చర్యలు

- ఓపెన్ నాలాలో పూడికే సమస్యకు ప్రధాన కారణం

రూ.35 లక్షల ప్రతిపాదనలకు నిధుల విడుదల కోరిన ఎమ్మెల్యే

- స్లాబ్ తొలగించి పూడిక తీసి కొత్త స్లాబ్‌ల ఏర్పాటు సూచన



**ఉప్పల్, జూలై 14 (మీడియా టుడే ప్రతినిధి):**
హెచ్ఎంటీ నగర్ డివిజన్‌లోని జాన్సన్ గ్రామర్ స్కూల్ ఎదుట నెలకొన్న ముంపు సమస్యను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. శాంతి గార్డెన్స్ వెనుక ఉన్న ఓపెన్ నాలాలో పూడిక పేరుకుపోవడంతో వర్షపు నీరు సక్రమంగా వెళ్లక స్కూల్ ముందు నిల్వ ఉంటోందని గుర్తించారు.సమస్యకు శాశ్వత పరిష్కారంగా ఓపెన్ నాలాపై ఉన్న స్లాబ్‌ను తొలగించి పూడికను పూర్తిగా తొలగించిన అనంతరం ప్రీకాస్ట్ స్లాబ్‌లు ఏర్పాటు చేయాలని జోనల్ కమిషనర్‌ను ఆదేశించారు.ఈ పనుల కోసం రూ.35 లక్షల ప్రతిపాదనలు ఇప్పటికే పంపినట్లు పేర్కొంటూ, నిధులను తక్షణమే మంజూరు చేసి పనులు ప్రారంభించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సాయిజెన్ శేఖర్ పాల్గొన్నారు.

# గణపురం మండల కేంద్రంలోని పిఏసిఎస్ ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

జిల్లాలో రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి"

నిబంధనలు ఉల్లంఘించి అధిక ధరలకు విక్రయిస్తే దుకాణాలను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటాం"

టాక్ బోర్డును పరిశీలించి రైతులతో ముఖాముఖి మాట్లాడిన జిల్లా కలెక్టర్"



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే జూలై 14**

:జిల్లాలో రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని,నిబంధనలు ఉల్లంఘించి అధిక ధరలకు విక్రయిస్తే దుకాణాలను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు.మంగళవారం గణపురం మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.?ఈ సందర్భంగా ఎరువుల కేంద్రంలోని స్టాక్ బోర్డును పరిశీలించిన కలెక్టర్ ,అనంతరం రైతులతో ముఖాముఖి సరఫరాలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా,యూరియా యాప్ ద్వారా బుక్ చేసుకోవడంపై అవగాహన ఉందా అని అడిగి తెలుసుకున్నారు.యూరియాకుప్రత్యాన్మయంగానానోయూరియాను వినియోగించాలని రైతులకు సూచించారు.గత ఏడాది జూలై 14వ తేదీ నాటికి ఎంత యూరియా కేటాయించారు, వినియోగంఎంత జరిగిందో నివేదికలు సమర్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి,వ్యవసాయ అధికారి బాబూరావు,పశు సంవర్ధక శాఖడిడి డా కుమారస్వామి,తహసీల్దార్ రాజేశ్వరరావు,ఎంపిడిఓ భాస్కర్, మండల వ్యవసాయ అధికారి ఐలయ్య, పిఏసిఎస్ సెక్రటరీ పుట్ట సురేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలకు టీకా వ్యాక్సిన్ వేసిన సర్పంచ్ భవాని బాలకిషన్

**మర్కుక్ జూలై14 మీడియా టుడే**



మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో మంగళవారం మండల పశువైద్యులు శిరీష,అరుణ్ కుమార్ లతో కలిసి సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్ గొర్రెలకు టీకా వ్యాక్సిన్ వేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్ మాట్లాడుతూ గొర్రెలు,మేకలు వర్షాకాలంలో రోగాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని,జీవాలు సుస్తుగా ఉంటే పశు వైద్యులను సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ కొండనోళ్ళ నరేష్,బీరయ్య,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే మా లక్ష్యం ప్రజాసేవే మా ధ్యేయం

**మీడియా టుడే, జూలై14/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలోని 5వ వార్డు స్థానిక కౌన్సిలర్ పసికంటి సంపత్,క్రాంతి నగర్ వాసులు మరియు స్థానిక ప్రజలతో కలిసి ఆలేరు రైల్వే గేట్ వద్ద నిర్మించిన అండర్‌పాస్ బ్రిడ్జి పనులు పూర్తయిన సందర్భంగా సందర్శించడం జరిగింది. ఈ అండర్‌పాస్ నిర్మాణం వల్ల ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న రాకపోకల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభించింది. విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, అత్యవసర సేవల వాహనాలు ఇకపై ఎలాంటి అంతరాయం లేకుండా సురక్షితంగా ప్రయాణించే అవకాశం కలిగింది. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు. ఇదే స్ఫూర్తితో ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం మరిన్ని కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తూ ఆలేరును ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుదాం.ప్రజల ఆశయమే మా దిశ అభివృద్ధే మా రాజకీయ నినాదం అంటున్న ప్రజాప్రతినిధులు.

# ఈనెల 20వ తేదీలోగా ఓటర్ల సమగ్ర సవరణ ప్రక్రియ పూర్తి చేయాలి

## జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి మీడియా టుడే జూలై 14 :**
ఈ నెల 20వ తేదీలోగా ఓటర్ల సమగ్ర సవరణ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతెలిపారు.మంగళవారం గణపురం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఓటర్ల నమోదు ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా 306 పోలింగ్ కేంద్రంలో పరిధిలో బీఎల్ఓ గీత నిర్వహిస్తున్న నమోదు కార్యక్రమాన్ని పరిశీలిస్తూ, రోజువారీ నమోదు వివరాలు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను అడిగి తెలుసుకున్నారు.మిగిలిన నమోదు ప్రక్రియను రానున్న ఐదు రోజుల్లోగాపూర్తి చేయాలని స్పష్టం చేశారు.సర్ ప్రక్రియను ఎన్నికల సంఘం యాప్ ద్వారా సులభంగా ఓటరు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఓటరు ఎన్యూమరేషన్ నమోదు ఫారాలను పూర్తి చేయడంలో ఎలాంటి సందేహాలు ఉన్నా బీఎల్ఓల సహాయం పొందవచ్చని స్పష్టం చేశారు. ఓటరు జాభితా పారదర్శకత కోసం మరణించినవారు,వలస వెళ్లిన వారి పేర్లను నిబంధనల ప్రకారంజాబితానుండి తొలగించనున్నట్లు తెలిపారు.18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఓటర్ల జాబితా సవరణ అత్యంత బాధ్యతాయుతమైన ప్రక్రియ అని,గడువులోగా వంద శాతం పూర్తి చేయడానికి అధికారులు, సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పశు సంవర్ధక శాఖ డిడి డా కుమారస్వామి,వ్యవసాయ అధికారి బాబూరావు, తహసీల్దార్ రాజేశ్వరరావు, ఎంపీడీఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అడెల్లి పోచమ్మ ఆలయ సీసీ రోడ్డు పనుల్లో నాసిరకం ఇసుక వినియోగం

## - భక్తులు స్థానికుల ఆగ్రహం

**మీడియా టుడే జూలై 14 సారంగాపూర్ :**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన అడెల్లి పోచమ్మ ఆలయ ప్రాంగణంలో చేపట్టిన సీసీ రోడ్డు పనుల్లో తీవ్ర అవినీతి, నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని స్థానికులు, భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణానికి వాడుతున్న ఇసుక అత్యంత నాసిరకంగా ఉండటంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ?ఇలాంటి నాసిరకం మెటీరియల్ తో వేసే రోడ్డు అస్సలు మన్నిక రాదని, కేవలం కొద్దిరోజులకే శిధిలావస్థకు చేరుతుందని స్థానికులు వాపోతున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా పనులు చేస్తూ ప్రజా ధనాన్ని పూర్తిగా వృధా చేస్తున్నారని భక్తులు మండిపడుతున్నారు.?స్థానికుల డిమాండ్? అధికారులు స్పందించి నాణ్యమైన మెటీరియల్ వాడి, ఎక్కువ రోజులు మన్నిక వచ్చే విధంగా రోడ్డు నిర్మించి ప్రజా ధనం వృధా కాకుండా చూడాలి."?ఆలయ అభివృద్ధిని కాంక్షిస్తూ అధికారులు తక్షణమే స్పందించి, నాణ్యమైన లోపుంచకుండా పనులు జరిగేలా చూడాలని భక్తులు, స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పీఆర్సీ ప్రకటించి డీఏలు, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి: టీపీయూఎస్

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట ఉపాధ్యాయుల ధర్నా

సమస్యలు పరిష్కరించకుంటే ఆగస్టు 1న రాష్ట్రవ్యాప్త మహాధర్నాకు హెచ్చరిక



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (జూలై 14):**
ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, కొత్త పీఆర్సీని ప్రకటించి ఆరు డీఏలను విడుదల చేయడంతో పాటు పెండింగ్ బిల్లులన్నింటినీ చెల్లించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) డిమాండ్ చేసింది. ప్రభుత్వం స్పందించకపోతే ఆగస్టు 1న రాష్ట్రవ్యాప్తంగా మహాధర్నా చేపడతామని సంఘం నాయకులు హెచ్చరించారు. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట మంగళవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మోడిగారి శ్రీధర్ మాట్లాడుతూ,... ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**పీఆర్సీ, డీఏలపై ప్రధాన డిమాండ్లు:**
ప్రభుత్వం వెంటనే పీఆర్సీ నివేదికను స్వీకరించి 51 శాతం ఫిట్‌మెంట్‌తో కొత్త పీఆర్సీని ప్రకటించాలని, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు రావాల్సిన ఆరు డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. కుబేర్ పోర్టల్‌లో పేరుకుపోయిన పెండింగ్ బిల్లులన్నింటినీ పూర్తిగా చెల్లించి, భవిష్యత్తులో ఎలాంటి బిల్లులు పెండింగ్‌లో లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెన్షనర్లకు రావాల్సిన అన్ని ఆర్థిక ప్రయోజనాలను జాప్యం లేకుండా అందించాలని, కేజీబీవీ, ఎస్ఎస్ఏ మహిళా ఉపాధ్యాయులు, సిబ్బందికి సమ్మె కాలపు వేతనాలు చెల్లించి ఎంటీఎస్ అమలు చేయాలని కోరారు. విద్యాశాఖలో పెండింగ్‌లో ఉన్న జీవో--190ను అమలు చేసి అప్పీల్ చేసుకున్న వారందరికీ ఉత్తర్వులు జారీ చేయాలని, మోడల్ స్కూల్ 010 పద్దుపై వెంటనే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**పాత పెన్షన్ అమలు.. విద్యారంగ సమస్యలకు పరిష్కారం:**
ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు ఓపీఎస్ (పాత పెన్షన్ విధానం) అమలు చేయాలని, సుప్రీంకోర్టులో ప్రభుత్వం దాఖలు చేసిన ఎస్ఎల్‌పీని ఉపసంహరించుకోవాలని కోరారు. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లుగా సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురుకుల, ఆశ్రమ, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని, టెట్‌లో ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు 40 శాతం మార్కులను అర్హతగా గుర్తించాలని, 2008 డీఎస్సీ కాంట్రాక్టు ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని కోరారు. హెల్త్ కార్డుల అమలుపై పూర్తి మార్గదర్శకాలు విడుదల చేయకుండానే ఉద్యోగుల వేతనాల్లో కోత విధించడం సరికాదని, జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లోని అన్ని సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతుల కోసం సకాలంలో నిధులు విడుదల చేయడంతో పాటు ఉపాధ్యాయుల వార్షిక పదోన్నతులు, బదిలీల క్యాలెండర్‌ను ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి వెంటనే చొరవ చూపాలని, లేనిపక్షంలో ఆగస్టు 1న రాష్ట్రవ్యాప్తంగా మహాధర్నా నిర్వహించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని టీపీయూఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. రాజకుమార్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి గడప నవీన్, రాష్ట్ర బాధ్యులు గోపాల్, మేడ్చల్ మండల అధ్యక్షుడు మహేందర్, జిల్లా కోశాధికారి వెంకటరమణ, నాయకులు రామారావు, రమేష్, లక్ష్మణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.రు.

# వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం 25 వేల ఆర్థిక సహాయం



**మహబూబ్‌నగర్. జూలై14(మీడియా టుడే):-**
మహబూబ్‌నగర్ జిల్లా దివిటీ పల్లి శ్రీ శ్రీ పోచమ్మ దేవాలయ నిర్మాణంలో భాగంగా వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం 25 వేల ఆర్థిక సాయం అందజేసి సేవా దృక్పథాన్ని చాటుకున్న చిట్లపల్లి దుర్గేష్ ను సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. దివిట్టిపల్లి డబుల్ బెడ్ రూమ్ ప్రాంతంలో శ్రీ శ్రీ పోచమ్మ దేవాలయం ప్రాంగణంలో భక్తులకు వాటర్ ట్యాంక్ నిర్మాణం అందించేందుకు తన సహాయం చేయడంతో పలువురు ఆయన ను అభినందించారు. అన్నిత్యం రద్దీగా ఉండే ప్రజలకు దేవాలయ ప్రాంగణంలో వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తి చేసి త్రాగునీటి అందించడంలో ప్రజలకు ఎంతో సేవ అందించినట్లు అవుతుందని మానవసేవయే మాధవ సేవ అంటూ ప్రజలకు సేవ అందించడం నాకు ఎంతో సంతోషంగా ఉందని దుర్గేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనిధి రుణాల రికవరీని వేగవంతం చేసి పెండింగ్ కేసులను పూర్తిచేయాలి

## -జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా.



మహబూబ్‌నగర్. మీడియా టుడే ప్రతినిధి జూలై 14:- శ్రీనిధి ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాలకు అందించిన రుణాల రికవరీని వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న డిఫాల్ట్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీనిధి జిల్లా జనరల్ బాడీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శ్రీనిధి వార్షిక క్రెడిట్ ప్లాన్ అమలు, రుణాల పంపిణీ, రికవరీ, డిఫాల్ట్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు అర్హత ఆధారంగా జీవనోపాధి కార్యక్రమాల కోసం రుణాలు అందిస్తున్నందున, వాటిని సకాలంలో రికవరీ జరిగేలా క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని చెప్పారు.రికవరీ శాతం తక్కువగా ఉన్న మండలాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఆయా మండలాల్లో సమస్యలేమిటో గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా మిడ్జిల్, దేవరకద్ర తదితర మండలాల్లో రికవరీ ఎందుకు తక్కువగా ఉందో సమీక్షించి, కార్యాచరణ రూపొందించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.డిఫాల్ట్ అయిన రుణగ్రహీతలకు మూడు దశల్లో నోటీసులు జారీ చేయాలని, నోటీసుల అనంతరం కూడా స్పందించని కేసుల్లో రెవెన్యూ రికవరీ చట్టం కింద చర్యలు చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు.గ్రామాలలో స్వయం సహాయక సంఘాల సమావేశాల్లో రుణాల సకాల చెల్లింపు ప్రాధాన్యతను సభ్యులకు వివరించాలని, రుణాలు తిరిగి చెల్లిస్తేనే మరిన్ని సంఘాలకు కొత్త రుణాలు, ప్రభుత్వ ప్రత్యేక పథకాల ప్రయోజనాలు అందుతాయని అవగాహన కల్పించాలని సూచించారు.ప్రస్తుతం ఫార్మ్, నాన్‌ఫార్మ్ కార్యకలాపాలు, ప్రధానమంత్రి ముద్ర పథకం, రూఫ్‌టాప్ సోలార్ యూనిట్ల వంటి ప్రత్యేక పథకాల అమలుకు అవకాశాలు ఉన్నాయని, అర్హులైన లబ్ధిదారులను గుర్తించి త్వరితగతిన రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రతి నెల మండలాల వారీగా రుణాల పంపిణీ, రికవరీ, పురోగతిపై సమీక్ష నిర్వహించాలని, మెరుగైన పనితీరు కనబరిచిన ఏ పి ఎం లు, మండల మహిళా సమాఖ్యలను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సత్కరిస్తామని కలెక్టర్ ప్రకటించారు.శ్రీనిధి అధికారులు సమావేశంలో జిల్లాలో వార్షిక క్రెడిట్ ప్లాన్ లక్ష్యం రూ.84 కోట్లుగా ఉండగా, ఇప్పటివరకు సుమారు రూ.9.34 కోట్ల రుణాలు మంజూరి 11.13 శాతం లక్ష్యం సాధించినట్లు వివరించారు. మూసాపేట, రాజాపూర్, జడ్చర్ల, బాలానగర్ మండలాలు క్రెడిట్ పంపిణీలో ముందంజలో ఉండగా, రికవరీ శాతం తక్కువగా ఉన్న మండలాల్లో ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నట్లు తెలిపారు.సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, డి.ఆర్.డి.ఓ నరసింహులు, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద నాయక్, డి.సి.ఓ కృష్ణ, శ్రీనిధి రీజినల్ మేనేజర్ వేణుగోపాల్, డి.పి.ఎం లు, ఎ.పి.ఎం లు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాల వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి

## డీఎంహెచ్‌వో డా. కె. ఆనంద్ - జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష

### సీజనల్ వ్యాధుల నివారణ, టిబి, మాతా-శిశు ఆరోగ్యం, హెచ్‌పీవీ టీకాలు, ఎన్‌సీడీ కార్యక్రమాలపై అధికారులకు దిశానిర్దేశం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (జూలై 14): వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధుల నియంత్రణకు అన్ని స్థాయిల్లో అప్రమత్తంగా పనిచేయాలని, జిల్లాలో అమలవుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను నిర్దేశిత లక్ష్యాల మేరకు పూర్తి చేసి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా నిలపాలని జిల్లా వైద్య ః ఆరోగ్యశాఖ అధికారి డా. కె. ఆనంద్ అధికారులకు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా వైద్య ః ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో డీఎంహెచ్‌వో డా. కె. ఆనంద్ అధ్యక్షతన వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న అన్ని ఆరోగ్య కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.

**సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు:**

ప్రస్తుతం వర్షాకాలం కొనసాగుతున్న నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు, నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. ఫీవర్ సర్వేలు నిర్వహించడం, అనుమానిత కేసులను వెంటనే గుర్తించి చికిత్స అందించడం, దోమల నివారణ చర్యలు చేపట్టడం, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం, అవసరమైన మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**టిబి, మాతా--శిశు ఆరోగ్యంపై దృష్టి:**

క్షయవ్యాధి నియంత్రణ కార్యక్రమంలో టిబి నోటిఫికేషన్, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) అమలు, రోగుల గుర్తింపు, ఫాలోఅప్‌ను మరింత మెరుగుపరచాలని తెలిపారు. మాతా--శిశు ఆరోగ్య కార్యక్రమం కింద ఎంసీహెచ్ కిట్ పోర్టల్‌లో సమాచార నమోదును సకాలంలో పూర్తి చేయడంతో పాటు గర్భిణీల నమోదును పెంచాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్యను మరింత పెంచేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**హెచ్‌పీవీ టీకాపై అవగాహన పెంచాలి:**

వ్యాక్సిన్ ద్వారా నివారించగల వ్యాధుల (వీపీడీ) పర్యవేక్షణను బలోపేతం చేయాలని, ఏఎఫ్‌పీ, మీజిల్స్--రుబెల్లా కేసులను తప్పనిసరిగా నోటిఫై చేయాలని సూచించారు. హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని పాఠశాలలను సందర్శించి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని, పేరెంట్స్--టీచర్స్ సమావేశాలకు వైద్యాధికారులు తప్పనిసరిగా హాజరై టీకాపై ఉన్న అపోహలను నివృత్తి చేయాలని ఆదేశించారు. అలాగే జిల్లాలోని అర్హులైన పిల్లల వివరాలను యూ-విన్ పోర్టల్‌లో సకాలంలో నమోదు చేయాలని సూచించారు.




**అసంక్రమ వ్యాధుల గుర్తింపు పెంచాలి:**

అసంక్రమ వ్యాధుల (ఎన్‌సీడీ) నియంత్రణ కార్యక్రమంలో భాగంగా రక్తపోటు, మధుమేహం కేసుల గుర్తింపును పెంచడంతో పాటు సంబంధిత పోర్టల్లో నమోదును పూర్తిస్థాయిలో నిర్వహించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి రాష్ట్ర స్థాయిలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాను ఆదర్శ జిల్లాగా నిలపాలని డా. కె. ఆనంద్ అధికారులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కీసర, మల్కాజిగిరి ఉప జిల్లా వైద్య ః ఆరోగ్య అధికారులు డా. గీత, డా. లావణ్య రెడ్డి, జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డా. నాగరాజ్, డా. గీత, డా. చంద్రకళ, డా. పవన్ కుమార్ రెడ్డి, డా. కౌశిక్, జిల్లాలోని అన్ని ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సంబంధిత రిపోర్టింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ శిక్షణ విద్య బోధనకు అవకాశం ఏర్పడుతుంది

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి మీడియా టుడే జూలై 14 ఉత్తమ శిక్షణ విద్యాబోధనకు అవకాశం ఏర్పడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.మంగళవారం గణపురం మండలంలోని తెలంగాణ మోడల్ పాఠశాల జూనియర్ కళాశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో కాటారం, మొగుళ్లపల్లి,మహాముత్తారం, భూపాలపల్లి మండలాల జడ్పీ, కెజిబివి,మోడల్ పాఠశాలలు, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్స్ ఇస్తున్నఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ ఫర్ క్వాలిటీ లెర్నింగ్ టు ట్రాన్స్ నేటివ్ క్లాస్ రూమ్స్ ?(Integrated training for quality learning to transformative class rooms) శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతను అనుగుణంగా ఉపాధ్యాయులు విద్యార్థులలో సామర్థ్యాలను పెంపొందించే దిశగా బోధన అందించాల్సిన అవసరంఉందన్నారు .విద్యార్థులను సరైన దిశలో నడిపిస్తూ,భావి భారతానికి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల ముఖ్య బాధ్యత అని తెలిపారు.విద్యాబోధనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం కీలకమైందని,దీని ద్వారా బోధనలో నాణ్యత పెరిగి విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు పెరిగి మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు.జిల్లాలో ఇప్పటికే 6 పాఠశాలల్లోవిద్యార్థులకు ఏఐ శిక్షణ అందించామని, త్వరలో మరిన్ని పాఠశాలలకు విస్తరించనున్నట్లు వెల్లడించారు. గుణాత్మకవిద్యసామర్థ్యంంతోవైన ఉపాధ్యాయుల ద్వారానే సాధ్యం అనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్నినిర్వహిస్తున్నామని తెలిపారు.ఉపాధ్యాయులు బోధనా సామర్థ్యాలను పెంపొందించుకునేందుకు ఆధునిక బోధనా పద్ధతులు, సరికొత్త అధ్యాపన విధానాలు, తరగతి నిర్వహణపై శిక్షణ అవసరమని తెలిపారు.శిక్షణ సృజనాత్మక మరియు నాణ్యమైన బోధనకు మార్గదర్శనమని తెలిపారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ఉపాధ్యాయులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని,విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్,మైనారిటీ సంక్షేమ అధికారి డా కుమారస్వామి, వ్యవసాయ అధికారి బాబురావు, తహసీల్దార్ రాజేశ్వరరావు, ఎంపిడిఓ భాస్కర్,ఎంఈఓ విజయ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాటుసారా అమ్మితే కఠిన చర్యలు



రాయికల్-మీడియా టుడే-జూలై 14: నాటుసారా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సిఐ సర్వేశ్వర్ హెచ్చరించారు. రాయికల్ మండలం అల్లీపూర్ లో నాటుసారా అమ్ముతూ పట్టుబడిన దూలూరి నర్సుపై కేసు నమోదు చేసి తహసీల్దార్ నాగార్జున ముందు సంవత్సర కాలానికి బైండోవర్ చేయగా...ఆమె బైండోవర్ నిబంధనలు అతిక్రమిస్తు మరల గుడుంబా అమ్మడంతో ఆమెపై కేసు నమోదు చేసి మళ్ళీ తహసీల్దార్ ముందర హాజరు పరచడంతో ముప్పై వేల రూపాయల జరిమానా విధించారు. మంగళవారం జరిమానా చెల్లించి రశీదును ఎక్సైజ్ సిఐ సర్వేశ్వర్ కు అందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నాటుసారా తయారు చేసినా, అమ్మినా, రవాణా చేసినా, నాటుసారా తయారీ ముడిసరుకు బెల్లం పట్టిక కలిగి ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై స్వప్న, హెడ్ కానిస్టేబుల్ బండి నారాయణ, కానిస్టేబుల్స్ మహేందర్, సంయుక్త తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల స్వయంభు శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో అమావాస్య ప్రత్యేక పూజలు

### అన్నదాన కార్యక్రమంలో

### డాక్టర్ వినయ్ న్యూరో కేర్ హాస్పిటల్ కుటుంబ సభ్యులు



గద్వాల జిల్లా మీడియా, టుడే ప్రతినిధి జీ నాగరాజు (జూలై 14) గద్వాల పట్టణంలోని నది అగ్రహారం రోడ్డు లో గల స్వయంభు శ్రీశ్రీశ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో అమావాస్య సందర్భంగా డాక్టర్ వినయ్ కుమార్ దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు డాక్టర్ వినయ్ న్యూరో కేర్ హాస్పిటల్ వారికి , ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా పూజా కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అల్వాల హరిప్రసాద్ రెడ్డి,ఎర్రమట్టి వీధి బోయపాలెం నర్సింలు, మిమిక్రీ ఆర్టిస్ట్ రాజు, కేకే అగ్రహారం,మునేప్ప స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల దరఖాస్తు గడువు పొడిగింపు: డీఈఓ జి. రేణుక దేవి

### మరో 7 రోజుల పాటు నామినేషన్లకు అవకాశం

### జూలై 17 వరకు కొత్త రిజిస్ట్రేషన్లు.. జూలై 20 వరకు తుది దరఖాస్తుల సమర్పణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మీడియా టుడే (జూలై 14): జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు--2026కు దరఖాస్తు చేసుకునే ఉపాధ్యాయులకు మరో అవకాశం లభించింది. నామినేషన్ల సమర్పణ గడువును ఏడు రోజుల పాటు పొడిగించినట్లు మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) జి. రేణుక దేవి ప్రకటించారు. అర్హత, ఆసక్తి కలిగిన ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిర్ణీత గడువులోగా తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. మంగళవారం డీఈఓ జి. రేణుక దేవి విడుదల చేసిన ప్రకటనలో, విద్యా సంవత్సరం--2026కు సంబంధించిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల కోసం స్వయంగా నామినేషన్లు సమర్పించే గడువును మరో ఏడు రోజుల పాటు పొడిగించినట్లు తెలిపారు. సవరించిన షెడ్యూల్ ప్రకారం కొత్త రిజిస్ట్రేషన్లకు జూలై 17, 2026 చివరి తేదీగా నిర్ణయించారు. ఈ తేదీ తర్వాత ఎలాంటి కొత్త రిజిస్ట్రేషన్లకు అవకాశం ఉండదని స్పష్టం చేశారు. అలాగే ఇప్పటికే నమోదు చేసుకున్న అభ్యర్థులు తమ తుది దరఖాస్తులను జూలై 20, 2026లోగా సమర్పించాలని పేర్కొన్నారు. జిల్లాలోని అర్హత, ఆసక్తి గల ఉపాధ్యాయులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ పూర్తి చేసి దరఖాస్తులను సమర్పించాలని డీఈఓ జి. రేణుక దేవి సూచించారు.

# ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన మహిళలు - సహచరి కార్యక్రమంలో భాగంగా పర్యటన

### - పోలీస్‌స్టేషన్ పనితీరుపై అవగాహన - మహిళల భద్రత చర్యల వివరణ





ఉప్పల్, జూలై14 (మీడియా టుడే ప్రతినిధి): సహచరి కార్యక్రమంలో భాగంగా స్థానిక మహిళలు ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ హౌస్ అధికారి పోలీస్‌స్టేషన్ పనితీరు, ఫిర్యాదుల స్వీకరణ విధానం, ప్రజలకు అందిస్తున్న సేవలపై వివరించారు. మహిళల భద్రత కోసం అమలు చేస్తున్న చర్యలు, అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను ఎలా సంప్రదించాలో అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు పోలీస్‌స్టేషన్ కార్యకలాపాలను పరిశీలించి పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పై పిర్యాదు



కోస్గి, మీడియా టుడే, జూలై 14: సీఎం రేవంత్ రెడ్డి పై కోస్గి పోలీస్ స్టేషన్ లో బిఆర్ఎస్ నేతలు పిర్యాదు చేశారు. మంగళవారం నాయకులు పోలీస్ స్టేషన్ కు చేరుకుని సీఎం తన స్థాయి మరిచి దిగజారుడు మాటలు మాట్లాడటం దేనికి సంకేతమని కోస్గి బిఆర్ఎస్ ఇంచార్జ్ వెంకట్ నర్సిములు ప్రశ్నించారు.ఒక మీడియా సమావేశంలో సీఎం విలేకరి ప్రశ్నకు బదులిస్తూ కెసిఆర్ కుటుంబాన్ని కోసి రక్తాన్ని పంటలకు పోస్తే చాలు అని హింసను ప్రోత్సహించేలా మాట్లాడటం హేయమైన చర్య అని అన్నారు.ఇలాంటి వ్యాఖ్యలు యువతను హింస వైపు ప్రోత్సహించేలా ఉన్నాయని , ఇలాంటి వ్యాఖ్యలు సీఎం స్థాయిని దిగజార్చేలా ఉన్నాయని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పాలన చేతకాక కెసిఆర్ కుటుంబం పై ఆరోపణలు చేస్తూ తెలంగాణ ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. కెసిఆర్ ఉద్యమ నేత అని మర్చిపోయి సోయి మర్చి మాట్లాడటంపై తెలంగాణ ప్రజలు తమదైన శైలిలో సమాధానం చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ క్రిష్ణ,సింగిల్ విండో సభ్యుడు క్రిష్ణ, నరేందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ జనార్దన్ రెడ్డి,ఓసేనప్ప గౌడ్, మాధవ రెడ్డి బెజ్జు నీలప్ప, మాజీ ఎంపిటిసి పోషప్ప, వెంకటేష్, మన్నె నరేష్ యాదవ్,రాజశేఖర్ రెడ్డి, బుగ్గయ్య, గోపాల్, హన్మంతు, బుగ్గప్ప తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు

## -అవగాహన కల్పించిన ట్రాఫిక్ ఏ.సి.పి మస్తాన్ అలీ



మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 14 : వేల్పూర్ మండలం పడగల్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిజామాబాద్ ట్రాఫిక్ ఏ.సి.పి మస్తాన్ అలీ హెల్మెట్, రోడ్డు భద్రత, గంజాయి, మత్తు పదార్థాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏ.సి.పి మాట్లాడుతూ విద్యార్థులు మీరు చెడు అలవాట్లకు వెళ్లకుండా మంచి మార్గంలో నడిచి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ ఎస్సై సంజీవ్, ఆర్మూర్ ట్రాఫిక్ ఎస్.ఐ రఘు, ప్రధానోపాధ్యాయులు రామచందర్, కానిస్టేబుల్ సందీప్, గణపతి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ మాకు ఎన్నో తెలియని విషయాలు అవగాహన కల్పించి తెలియజేసినందుకు పోలీసులకు ధన్యవాదాలు తెలియజేశారు.

??

# జిల్లా గ్రంథాలయ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వలిగొండ గ్రంథాలయ అధ్యక్షుడు ఆదిమూలం సోమేశ్ మేరు

**మీడియా టుడే వలిగొండ జూలై : 14**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల శాఖ గ్రంథాలయ నూతన అధ్యక్షులుగా నియమితులైన వలిగొండ పట్టణానికి చెందిన ఆదిమూలం సోమేశ్ మేరు. గ్రంథాలయ అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. శాఖ గ్రంథాలయ అధ్యక్షునిగా పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం మంగళవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేష్ చిస్తి ని మర్యాదపూర్వకముగా కలిసి శాలువాతో సన్మానించారు.

# ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి. కల్లూరు ధర్మేంద్ర

- ఏఐవైఎఫ్ నాయకుల అరెస్టులను ఖండన
- విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం
- పెండింగ్ బకాయిల చెల్లింపునకు డిమాండ్



**ఉప్పల్, జూలై 14(మీడియా టుడే ప్రతినిధి):**

ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర డిమాండ్ చేశారు. మల్లాపూర్‌లో ఆయనను నాచారం పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడాన్ని ఖండించారు.ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రైవేట్ కళాశాలలు సర్టిఫికెట్లు నిలిపివేస్తున్నాయని అన్నారు. ప్రజాస్వామ్య ఉద్యమాలను అణచివేసేలా ఏఐవైఎఫ్ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని పేర్కొన్నారు. పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేసి, అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తనిఖీలు

**మీడియా టుడే ప్రతినిధి**



**నిజామాబాద్ జిల్లా జూలై 14 :** ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ సర్వ శిక్షా అభియాన్ అధికారిణి హరిణి గురువారం ఉదయం పాఠశాలకు చేరుకుని ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పాఠశాలలో విద్యా, పరిపాలనా వ్యవస్థపై సమగ్ర తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రిజిస్టర్లు, మధ్యాహ్న భోజన ఎండీఎం రికార్డులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, పేరెంట్స్, టీచర్స్ మీటింగ్, స్టాఫ్ మీటింగ్ రిజిస్టర్లను పరిశీలించారు. అలాగే సైన్స్ ల్యాబ్, మ్యాథ్స్ ల్యాబ్, లైబ్రరీ, తరగతి గదులను, తాగునీటి సౌకర్యం, వంటగది, విద్యార్థుల మరుగుదొడ్ల పరిశుభ్రతను తనిఖీ చేయడం జరిగింది.

# కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి మృతి

నాలుగేళ్లుగా చికిత్స పొందుతున్న బాధితుడు

- గాంధీ ఆస్పత్రిలో వైద్యులు మృతిగా నిర్ధారణ
- సహజ మరణంగా కేసు నమోదుఉప్పల్,



**జూలై14 (మీడియా టుడే ప్రతినిధి):**

మల్లాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి మృతి చెందాడు. పఠాన్‌బస్తీకి చెందిన మహ్మద్ షఫీ (36) గత నాలుగేళ్లుగా తీవ్ర కిడ్నీ వ్యాధితో చికిత్స పొందుతూ ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో మంచానికే పరిమితమయ్యాడు.జూలై 13 మధ్యాహ్నం ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు గాంధీ ఆస్పత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి మృతిగా నిర్ధారించారు.మృతుడి భార్య ఫైమీదా బేగం ఫిర్యాదు మేరకు, దీర్ఘకాలిక అనారోగ్యం కారణంగానే సహజ మరణం సంభవించినట్లు పేర్కొంటూ ఎలాంటి అనుమానాలు లేవని తెలిపింది. ఈ మేరకు మల్లాపూర్ పోలీసులు బీఎన్‌ఎస్‌ఎస్ సెక్షన్ 194 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఉద్యమానికి సంఘీభావం



**రాయికల్-మీడియా టుడే-జూలై 14:**

రాయికల్ పట్టణంలోని విద్యుత్ ఏఈ కార్యాలయంలో టిజిపిఈజేఏసి పిలుపు మేరకు వైటిపిఎస్ లో ఏఎచ్పి మరియు సిఎచ్పి విభాగాలను సమగ్ర అవుట్‌సోర్సింగ్‌కు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం వైటిపిఎస్ ఉద్యోగుల ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. భోజన విరామ సమయంలో ప్రభుత్వం సమగ్ర అవుట్‌సోర్సింగ్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తడి సిందూర్ శర్మ, ఏఈ నవీన్, రాయికల్.. వడ్డెలింగాపూర్ సెక్షన్ల విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిధులు మంజూరు చేయాలని వినతి



**రాయికల్-మీడియా టుడే-జూలై 14:**

రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన గౌడ సంఘం సభ్యులు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయామని మంగళవారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. సంఘం అభివృద్ధితో పాటు ఈత వనాల అభివృద్ధికి బోరు ఏర్పాటు కోసం నిధులు మంజూరు చేయాలని కోరగా.... ఎమ్మెల్యే సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు నర్సాగౌడ్, ఉపాధ్యక్షులు సత్యయ్య గౌడ్, కోశాధికారి నేరెళ్ల గంగాధర్, నాయకులు మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్, లింబాద్రి, శ్రీనివాస్, మంత్రి అరవింద్, లక్ష్మణ్ గౌడ్, లింబాద్రిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి

## అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి: ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**ఉమ్మడి మెదక్**

సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో, ప్రజాప్రతినిధులతో దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గారు, వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచ్‌లు పాల్గొన్నారు.ఒక్కో శాఖకు సంబంధించిన అధికారుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. మండలంలోని ప్రజా సమస్యలు, అభివృద్ధి పనుల పురోగతి, పెండింగ్ సమస్యలపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు.ముఖ్యంగా వ్యవసాయ శాఖ, ఇరిగేషన్ శాఖ అధికారులతో రైతుల సమస్యలు, సాగునీటి పరిస్థితులు, వర్షాకాల పంటలపై చర్చించారు. వర్షాకాలంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇరిగేషన్ మరియు వ్యవసాయ శాఖ అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని సూచించారు. రైతులకు అవసరమైన యూరియా, ఎరువులు మరియు ఇతర వ్యవసాయ సంబంధిత అవసరాల్లో ఎలాంటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రైతులకు అందించే ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. రైతులకు అందుబాటులో ఉన్న సబ్సిడీ పథకాలు, పౌల్ట్రీ ఫార్మ్స్, ఫిష్ పాండ్స్, హార్టికల్చర్ తదితర రంగాల్లో లభించే ప్రోత్సాహకాలు, రాయితీల గురించి క్షుణ్ణంగా వివరించాలని కోరారు.విద్యుత్ శాఖకు సంబంధించి గ్రామాల్లో విద్యుత్ సమస్యలు, విద్యుత్ స్తంభాల అవసరాలు, సరఫరా పరిస్థితిపై సమీక్షించారు. రైతులకు, ప్రజలకు విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ అధికారులు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండి నాణ్యమైన విద్యుత్ అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అలాగే మండలంలోని ప్రభుత్వ వైద్య సేవలు, హెల్త్ సెంటర్ల పనితీరు, ప్రజలకు అందుతున్న వైద్య సౌకర్యాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇరిగేషన్‌కు సంబంధించి కాలువల పరిస్థితి, మల్లన్న సాగర్ నీటి సరఫరా, రైతులకు సాగునీరు అందించే అంశాలపై అధికారులతో చర్చించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు, గృహ నిర్మాణాలపై కూడా సమీక్ష నిర్వహించారు. ప్రజలకు అవసరమైన సేవలు త్వరగా అందేలా అధికారులు పనిచేయాలని సూచించారు.గ్రామాల్లో అధికారులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు, అవసరమైన పనులు సకాలంలో చేసి పెట్టాలని అన్నారు. చిన్నా చితకా నాయకులు చెప్పారంటూ నిబంధనలకు విరుద్ధంగా పనులు చేస్తే అలాంటి విషయాలు తమ దృష్టికి వస్తాయని, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామపంచాయతీ కార్యదర్శులు, మండల అధికారులు, అన్ని శాఖల అధికారులు ప్రజలతో సమన్వయంతో పనిచేసి గ్రామాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా విధులు నిర్వహించాలని కోరారు. ప్రతి శాఖ అధికారి గ్రామ సర్పంచ్‌లతో సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.దౌల్తాబాద్ ప్రాంతంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి రోడ్లు, కాలువల సమస్యలను పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా సరైన స్పందన రావడం లేదని అన్నారు.మల్లన్న సాగర్ ప్రాజెక్టు ఈ ప్రాంత రైతులకు గుండెకాయ లాంటిదని, అలాంటి ప్రాజెక్టు నుంచి కాలువల ద్వారా రైతులకు పూర్తిస్థాయిలో నీరు అందకపోవడం బాధాకరమని అన్నారు. రైతులు వర్షాకాలంలో వరి నాట్లు వేసుకుని సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు.దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ప్రభుత్వం,జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. దుబ్బాకపై జిల్లా యంత్రాంగం చిన్నచూపు చూస్తుందనే భావన కలుగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.నూతన సర్పంచ్‌లు గ్రామ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆయన సూచించారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు, మండల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు..

# మహమ్మద్ సుల్తాన ఉమర్‌కు నేషనల్ సేవ రత్న అవార్డు

**ఉమ్మడి మెదక్ జిల్లా**

– రాయపోల్ సామాజిక సేవా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ కు జన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మక 'నేషనల్ సేవా రత్న' అవార్డు ప్రధానం చేశారు.ఈ అవార్డును మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జేబీ రాజు, జన సాహిత్య అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు డా. పాముల రమణ సంయుక్తంగా ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మహమ్మద్ సుల్తాన ఉమర్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.సమాజంలో నిరుపేదలు, మహిళలు, అనాథలు, సంచార జాతుల సంక్షేమం కోసం సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ ద్వారా ఆమె ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, సామాజిక బాధ్యతతో ప్రజలకు అండగా నిలుస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని ప్రధానం చేసినట్లు వారు తెలిపారు. అనంతరం నేషనల్ సేవ రత్న అవార్డు గ్రహీత మహమ్మద్ సుల్తాన ఉమర్ మాట్లాడుతూ, తన సేవలను గుర్తించి ప్రతిష్ఠాత్మక అవార్డుతో సత్కరించిన జన సాహిత్య అకాడమీ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ గుర్తింపు తనపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా సమాజ సేవను మరింత



విస్తృతంగా కొనసాగిస్తానని ఆమె పేర్కొన్నారు.అలాగే సామాజిక, సాహిత్య, ప్రజా సంఘాల ప్రతినిధులు, పలువురు ప్రముఖులు పాల్గొని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ టీవీ ఫౌండర్ బరిగల శివ, ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు ఉపేందర్, రజక సంఘం రాష్ట్ర నాయకులు ముత్యాల నర్సింలు, జన సాహిత్య అకాడమీ సభ్యులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలు ఆసక్తితో బడికి వచ్చేలా బోధించాలి

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల : జూలై 14**

తరగతి గదిలోని ప్రతి విద్యార్థికి సులభంగా అర్థం అయ్యేలా ఉపాధ్యాయులు భాషను బోధించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ఇన్ సర్వీస్ టీచర్ ట్రైనింగ్ లో భాగంగా ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని వెంకంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ శిక్షణ ఇస్తుండగా, మంగళవారం ఉపాధ్యాయులతో కలిసి కూర్చుని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ విన్నారు. ప్రతి సారి బోధించే ఉపాధ్యాయులు విద్యార్థుల స్థానంలో కూర్చుని పాఠాలు వినడం, వారి అనుభవాలను, శిక్షణ ప్రక్రియపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అలాగే ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గీతా నగర్ సిరిసిల్ల, ఇంగ్లీష్ ఉపాధ్యాయులకు శిక్షణ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేములవాడ, ప్రాథమిక స్థాయి ఎంఆర్ పీలకు తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్ అంశాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లారెడ్డిపేటలో శిక్షణ కొనసాగుతున్నది. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉపాధ్యాయులకు అందించే ఇన్ సర్వీస్ టీచర్ ట్రైనింగ్ ఎంతో మేలు చేకూరుస్తుందని తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశం రోజు వారి బోధనలో ఉపయోగించాలని సూచించారు. విద్యార్థి కేంద్రీకృత, వివిధ రంగులు ఉపయోగిస్తూ.. కృత్యదార బోధన చేయాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తెలుగు, ఇంగ్లీష్, హిందీ పదాలు సులభంగా నేర్చుకునేలా బోధించాలని ఆదేశించారు. రోజు వారి జీవితంలో భాగంగా వినియోగించే పదాలు, అంకెలు, పండ్లు, ఇతర విషయాలు సులభంగా నేర్చుకునేలా బోధించాలని తెలిపారు. బోధనలో టీఎల్‌ఎంలు వినియోగించి.. విద్యార్థులు ఆసక్తితో బడికి వచ్చేలా వివరించాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఇంగ్లీష్, మ్యాథ్స్ ఇతర అంశాల్లో కనీస అభ్యాసన సామర్థ్యాలు మెరుగు అయ్యేలా తీర్చిదిద్దాలని పిలుపు నిచ్చారు. ఉపాధ్యాయులందరూ శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని తరగతి గదిలో అమలు చేయాలని, మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, తహసీల్దార్ మహేష్, విద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103